1

# సిలువ వేయబడిన క్రీస్తు?!

డా॥ బి. జాన్

ఇనిస్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి
హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, ఇండియా
www.bibletechnology.net

*SILUVA VEYABADINA KREESTU?!*

*No part of our publications may be re printed*
*without our written permission*

*మొదటి ముద్రణ : ఏప్రిల్ 2008*
*రెండవ ముద్రణ : ఆగష్టు 2011*
*ప్రతులు : 2000*

**వెల : 60.00**

*రచయిత :* ***డా॥ బొంకూరి జాన్,*** Director & Evangelist
**INSTITUTE OF BIBLE TECHNOLOGY HYD**
**TEMPLES OF GOD MEET HERE CHURCH**
#06-264/13/1/5H, Aeronautics Enclave,
HAL / Raghavendra Colony, Suchitra Bus Stop to Quthbullapur Road,
Quthbullapur GHMC, Hyd - 500 067, India,
Ph : 040-20000700 Cell : 9440142887
e-mail : bibletechnology@gmail.com visit us : www.bibletechnology.net

*© సర్వహక్కులు రచయితవి*

*డిజైన్డ్ & ప్రింటెడ్*
*'థీమ్స్' విజయవాడ, 9666000772*

***For Copies :***
***Institute of Bible Technology - Hyderabad***
**Bro. J. RAVI,** Admn. Officer - IBT,
H.No. 7-1-38/1/33, BJR Nagar, Ameerpet, Hyd-16
Cell : 9440792192, 9704692533, 9676744233
**RK. Evangelical Marketing**

# అంకితం

దేవుని పిల్లలైన మానవులంతా తిరిగి దేవుని యొద్దకు చేరడానికి దేవుని ప్రియ కుమారుడైన క్రీస్తు చూపిన మార్గమైన క్రైస్తవ్యాన్ని మతంగా మార్చి, ఆచార వ్యవహారాలు, సిద్ధాంతాలు అనే చట్రంలో బంధించిన మూర్ఖ క్రైస్తవుల నోరు మరియు క్రీస్తును గూర్చిన పూర్తి అవగాహన లేక బైబిల్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్న మూర్ఖుల నోరు మూయించుటకు సకల విధములైన అనుభవజ్ఞానంతో స్వహస్తములతో కష్టపడి, దివారాత్రులు కేవలము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించే క్రైస్తవులందరికి ఈ పుస్తకాన్ని అంకితమిస్తున్నాను.

మీ

**డా॥ బొంకూరి జాన్**

డా॥ బి. జాన్ గారి కలం నుండి వెలువడి అనేకులను వాక్యపు వెలుగులో నడిపిస్తూ దేవుని యొద్దకు చేర్చిన ఆత్మజ్ఞాన గ్రంథములు.

1. ఏది నిజమైన దైవారాధన?
2. మనిషి జన్మ ఎందుకు?
3. పరిశుద్ధుని ముసుగులో భ్రష్ఠుడు
4. దేవుడెవరు?
5. జన్మపాపమా? కర్మపాపమా?
6. వివాహము ఎందుకు ఘనమైనది?
7. వెయ్యేండ్ల పరిపాలన
8. సాతాను ముద్ర, దేవుని ముద్ర
9. యెహోవా ఏర్పాటు చేసిన దినము?!
10. సమాజంలో స్త్రీ పాత్ర?!

# విషయ సూచిక


| | |
|---|---|
| 1. సిలువవేయబడిన క్రీస్తు?! | 13 |
| 2. యేసుక్రీస్తు ఎవరు? | 16 |
| 3. యేసుక్రీస్తు దేవుడా? దేవుని కుమారుడా? | 17 |
| 4. "యేసే దేవుడా?" | 22 |
| 5. యేసుక్రీస్తు మనుష్య కుమారుడు - మనిషి! | 30 |
| 6. హనోకు, ఏలియాలు మరణించలేదా? | 35 |
| 7. యేసుక్రీస్తు ప్రవక్తా? ఆ ప్రవక్త ఎవరు? | 38 |
| 8. క్రీస్తు ఇండియాకు రాలేదు | 48 |
| 9. అపొ.తోమా ఇండియా వచ్చాడా? | 58 |
| 10. క్రీస్తు సిలువ వేయబడలేదా? | 69 |
| 11. క్రీస్తు సిలువలో చనిపోలేదా? | 76 |
| 12. సిలువ వేయబడిన క్రీస్తు బోధ? | 83 |
| MP3, DVD | 97 |

**డా॥ బి. జాన్ గారి కలం నుండి అతి త్వరలో మీ ముందుకు రాబోతున్న దేవుని మహాజ్ఞాన గ్రంథాలు :**

1. క్రైస్తవ్యం కులమా? మతమా?
2. ఆధునిక మానవ మేథస్సుకందని ప్రేమ
3. క్రీస్తు సమాధిలో మూడు రాత్రింబగళ్ళు
4. క్రిస్మస్, వాచ్‌నైట్, న్యూ ఇయర్
5. యెహోవా కట్టిన ఇల్లు
6. వివాహము బంధమా? బంధకమా?
7. ఆత్మ హత్య హత్యా?
8. మంత్రాలు, దయ్యాలు, క్షుద్రశక్తులు - దైవికశక్తులున్నాయా?
9. విగ్రహారాధన - విగ్రహాలకు అర్పించినది తినవచ్చా?



# ముందుమాట

క్రీస్తునందు ప్రియమైన క్రైస్తవ సమాజానికి మరియు క్రైస్తవేతరులకు ప్రత్యేకంగా క్రీస్తు సిలువ వేయబడలేదనే వారికి సిలువ వేయబడిన క్రీస్తు నామములోనే వందనములు తెలుపుచూ శుభమని వ్రాయునది.

నేటి క్రైస్తవులు ముందుగా గమనించవలసినది ఏమనగా, ఆనాటి ప్రవక్తలు ఇశ్రాయేలీయులకు వారి రక్షకుడైన క్రీస్తును గురించి చేసిన బోధ అనగా క్రీస్తు వాక్యమై ఉన్నప్పటి బోధ, ఈ వాక్యమైన క్రీస్తు శరీరధారియైవచ్చి ఇశ్రాయేలీయులకు చేసిన బోధ, ఆ తర్వాత అపోస్తలులు, ఇశ్రాయేలీయులకు, ప్రపంచంలోని అన్యనులందరికి చేసిన బోధలోని తేడాను గూర్చి తెలియజెప్పేదే ఈ సిలువ వేయబడిన క్రీస్తు యొక్క బోధ.

“సిలువ వేయబడక ముందు ఉన్న యేసు బోధ, సిలువ వేయబడిన క్రీస్తు బోధ ఎవరికి అనే విషయాన్ని మాత్రమే మీరు జాగ్రత్తగా గమనించాలని మాకోరిక.” ఈ పుస్తకంలోని ప్రతి పేజిని బైబిలులో ఉన్న రెఫరెన్సులతో జాగ్రత్తగా సరిచూసుకొని ఇందులో చెప్పబడిన మాటలు అలాగున్నవో లేవోనని పరిశీలించి, పరిశోధించి చదువుకొని, మీ ఆత్మలను రక్షించుకొని అనేకమంది ఆత్మలను, రక్షించగలరని కోరుచూ ఈ చిన్న పుస్తకం అందుకై అన్ని విధాలుగా ఉపయోగపడి తీరుతుందని మేము గ్రహించి, మీరు చదివి గ్రహించగలరని నమ్ముతూ ఈ మాటలు వ్రాయుచున్నాము.

ఇంతవరకు ఎవరు చేయలేని సాహసాన్ని ఈ పుస్తకం ద్వారా డా॥ బి. జాన్ అన్న గారు చేశారు. క్రైస్తవ బోధకులు, చరిత్రకారులు, హిందూ సోదరులు, ముస్లిం సోదరులు అందరూ త్వరపడి కోపపడక పుస్తకం మొత్తం చదివిన తర్వాత మీ అభిప్రాయాన్ని మాకు తెలియజేయగలరని మా మనవి.

క్రీస్తు సిలువ వేయబడలేదని ఎవరైనా అన్నట్లయితే, క్రీస్తు సిలువ వేయబడ్డాడు, క్రీస్తు మరియు తోమా ఇండియాకు రాలేదు, హానోకు, ఏలియాలు మరణించి పాతాళ లోకంలోని పరదైసున ఉన్నారని కూడా బైబిల్ ద్వారా నిరూపించి సకల విధమైన అనుభవ జ్ఞానంతో, సాత్వీకంతో సమాధానం చెప్పడానికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి వారు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారని ప్రేమపూర్వకంగా మీకు తెలియజేయుచున్నాము.

ప్రభువైన క్రీస్తు పరిచర్యలో మీ సోదరులు
**బ్రదర్ జొన్నాడ రామకృష్ణ (ఎబినేజర్)**
గణపవరం, పశ్చిమ గోదావరిజిల్లా

**బ్రదర్ శలవల సన్యాసిరావు (సొలోమోను రాజు)**
సరిపల్లె, గణపవరం మం॥ ప.గో. జిల్లా.



# నా మాట

క్రీస్తు యేసునందు నాకు అతిప్రియమైన దేవుని సేవకులకు, దేవుని ప్రజలందరికి ప్రభువైన క్రీస్తునామంలో, శుభములు పలికి వ్రాయునది. నేటి అధునాతన ప్రపంచంలో బైబిల్ ఒక మత పుస్తకంగా మిగిలిపోకుండా, క్రైస్తవుడు మతం మత్తులో మునిగి పోకుండా, మతతత్వచాంధసవాదులను, మానవత్వం ముసుగు లోనే ఈ జీవితాన్ని కాదని, దానవత్వంలోనికి ప్రయాణిస్తున్న క్రైస్తవ, క్రైస్తవేతర ప్రపంచాన్ని అగ్నిలోంచి లాగాలనే ప్రయత్నమే నా ఈ పుస్తకం. ఎవరిని తప్పుపట్టాలని కాకుండా, బైబిల్‌ను తప్పుపట్టాలని, తప్పుగా ఆలోచిస్తూ ప్రకటిస్తున్న వారి మనో నేత్రాలకు క్రీస్తు వెలుగును ప్రసరింపజేయాలనే ఆలోచన తప్ప మరేం కాదు, ఇందులో వ్రాయబడిన తోమా ఇండియాకు రాలేదు. అనే అంశాన్ని చాలా జాగ్రత్తగా చదివి, అవసరమైతే నాతో చర్చించి ఆ తర్వాత మీకిష్టమైతేనే ప్రకటించమని మరోసారి మనవి చేస్తున్నాను. క్రీస్తును మహిమపరచి, ఆయన ద్వారా తండ్రియైన దేవున్ని స్తుతించాలన్న ప్రయత్నం చేశాను. మీ నిర్ణయం ఎలా ఉన్నా, అంతిమ న్యాయనిర్ణేత దేవుడేనని నా నమ్మకం. ఈ పుస్తకాన్ని పూర్తిగా చదివిన తర్వాత ఇందులోని సత్యాన్ని గ్రహించి ఇకముందు క్రైస్తవుల విశ్వాసం మీద, క్రైస్తవులపైన బైబిల్‌పైన, భౌతికమైన దాడులను ఆపి, తమ గ్రంథమైన ఖురాన్‌లోని సంగతులను పరిశీలించి, చదివి తమ విశ్వాసాన్ని పరీక్షించుకోవాలని ముస్లిం సోదరులకు మనవి చేస్తున్నాను.

ఇలాంటి సంచలనాత్మక సందేశానికి ఆర్థికంగా సహాయం చేశారు సోదరులు జొన్నాడ రామకృష్ణ (ఎబినేజర్) మరియు శలవల సన్యాసిరావు (సొలోమోనురాజు) గార్లు. వారు నిరుపేదలైనను వారి దాతృత్వం బహుగొప్పది. వారి కుటుంబ సభ్యులందరికి నా హృదయపూర్వక వందనాలు. ఈ పుస్తకం ఇంత అందంగా కవర్‌పేజితోపాటు ముద్రించిన బ్రదర్ బి. పూర్ణ చంద్రరావు (థీమ్స్, విజయవాడ)కు, మార్కెటింగ్ చేస్తున్న బ్రదర్ జంగిటి రాజుకు, నా సువార్త దండయాత్రలో సహకారులైన బ్రదర్ జె. రవి గారికి, బ్రదర్ దాసి ప్రసాదరావు గారికి ఇంకా మా ఐ.బి.టి. ప్రిన్సిపాల్స్, సువార్తికులందరికి పేరుపేరున

వందనాలు. మొదటి ముద్రణలో సహకరించిన SNLP గ్రాఫిక్స్, మూసాపేట, హైదరాబాద్ వారికి, ముఖచిత్రం వేసిన బ్రదర్ రాయల్ గారికి, ఆర్థిక సహాయాన్ని అందించిన అజ్ఞాత సోదరునికి అందరికి నా వందనాలు.

ఇందులో అచ్చుతప్పులుంటే అర్థంచేసుకుని సరిదిద్దుకొని చదువుకోగలరు. వాక్యానుసారమైన తప్పుడు బోధ ఉన్నట్లయితే తప్పనిసరిగా నన్ను ఎల్లవేళల్లో, ఏవిధము చేతనైననూ సరిదిద్దగలరని హృదయపూర్వకముగా కోరుచున్నాము. మీ సద్విమర్శలన్నిటిని సాత్వికంతో అంగీకరించి, అణుకువతోను, సమాధానం చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధమేనని క్రీస్తునందు సవినయంగా మనవిచేస్తున్నాను. తండ్రియైన దేవుని నుండియు, ఆయన ప్రియకుమారుడైన సిలువ వేయబడిన క్రీస్తు నుండియు, పరిశుద్ధాత్మ నుండియు ప్రేమ, కృపయు, సమాధానములు ఎల్లప్పుడు మనకు తోడై యుండును గాక, ఆమెన్.

మృత్యుంజయుడైన క్రీస్తు పరిచర్యలో మీ సహోదరుడు

డా॥ బొంకూరి జాన్



7

# 1. సిలువవేయబడిన క్రీస్తు?!

ప్రారంభ శతాబ్ధములోని యూదులు మొదలుకొని నేటి 21వ శతాబ్ధములోని చాలామంది క్రైస్తవులకే అర్థంకాని మహోన్నతుడైన వ్యక్తి, అద్భుతమైన దేవుని శక్తి, దేవుని జ్ఞానము, దేవుని వాక్యము, దేవుని స్వరూపము, దేవుని కుమారుడు, మనుష్య కుమారుడు, దేవుడిగా పేరుపెట్టి పిలువబడిన కరుణామయుడు, త్యాగశీలియే క్రీస్తుయేసు. క్రైస్తవేతరులు, శాస్త్రజ్ఞులు, మేధావులుగా పిలువబడుతున్న వారుకూడా నేటికీ క్రీస్తును సరిగ్గా అర్థం చేసుకోలేక పోవుచున్నారు. నాటినుండి నేటి క్రైస్తవులలో కొందరి బోధనలు లేదా విశ్వాసాన్ని బట్టే క్రైస్తవేతరులైన వారు ఇలా తయారయ్యారని అర్థమగుచున్నది. బైబిల్‌కు నేటికీ ఈ ప్రకృతిలో ఎన్నో శాస్త్రీయ, చారిత్రిక ఆధారాలు కనబడుతున్నా కూడా ప్రతివాడి అసత్యవాదన యేసువైపే ఉంటుంది. ముఖ్యంగా క్రీస్తు సిలువవేయబడలేదని, అతడు సిలువలోంచి పారిపోయాడని, భారత దేశం వచ్చి బౌద్ధ సన్యాసుల వద్ద జ్ఞానం నేర్చుకొన్నాడని చరిత్రకారులు చరిత్రను సృష్టిస్తే, ఒకడు దాన్ని వ్రాస్తే మరొకడు కాదు జపాన్ దేశం వెళ్ళి పెళ్ళి చేసుకొని పిల్లలను కన్నాడని ప్రకటిస్తే, దానిని కొందరు సినిమాలుగా తీస్తే, ఇంకొకడు అసలు యేసు జెస్సికా అనే స్త్రీ అని పురుషుడే కాదు అని అన్నాడు. క్రీస్తు సమాధి ఇప్పటికీ యెరూషలేములో ఉన్నా, కాదు మన ఇండియాలోని కాశ్మీర్‌లోనే ఉన్నది అని గ్రంథాలు వ్రాసి డాక్టరేట్‌లు పుచుకొన్నవారు కూడా నేడు మన మధ్య ఊరేగుచున్నారు.

ఇలా రాబోయే తరాలలో ఇంకా ఎన్ని రకాల తప్పుడు చరిత్రలు, వ్యాఖ్యానాలు, అభూతకల్పనలు క్రీస్తు ప్రభువుపై రాబోతున్నాయో కూడా చెప్పలేము. తల్లి కడుపులో పడ్డప్పటి నుండి తల్లికి కష్టాలు వచ్చాయి. తల్లి గర్భం నుండి బయటికొచ్చి పెరుగుతున్నప్పుడు నిందలు, అవమానాలు భరించి చివరకు చనిపోయేటప్పుడు కూడా అవమానాలు, అష్టకష్టాలను అనుభవించి తిరిగి సమాదిని గెల్చి లేచి పరలోకంలో దేవుని కుడి పార్శ్వమున కూర్చొని ప్రపంచాన్ని పరిపాలిస్తున్నా ఇప్పటికి అనుమానితుడు, అవమానభరితుడు గానే

మిగిలినట్లు కనబడుతున్నాడు యేసుక్రీస్తు. ఇలా ఇప్పుడు - అప్పుడు ఎప్పుడు వివాదాస్పదుడుగానే కనబడుతున్న క్రీస్తును గూర్చి అర్థం చేసుకోవాలంటే పూర్తిగా బైబిల్‌ను పరిశోధించాలే తప్ప మరో మార్గం లేదు. దేవుని సంగతులను పైపైననే చూస్తున్న వారికి, మిడి మిడి జ్ఞానంతో, మనుష్యుల అనుభవాలు, అనుభూతులు లేదా మనుష్యుల సాక్ష్యాలు, పొంతనలేని వ్యాఖ్యానాలు నమ్మేవారికి మాత్రం క్రీస్తు ప్రభువు ఎప్పటికి అర్థంకాడేమో? క్రైస్తవులైనా గ్రహించి తీరాలంటే ఒకప్పుడు క్రీస్తు వ్యతిరేకియై ఆయనను, ఆనాటి క్రైస్తవులను హింసించిన నిష్టా గరిష్టుడైన యూదా మతస్థుడు, దాని రక్షణకై నడుం బిగించి, తర్వాత క్రీస్తు యేసు చేతపట్టబడి, అన్యజనులందరికి అపోస్తలుడుగా ప్రభువు చేత నియమింపబడిన పౌలు అనబడిన సౌలు బోధనలోనికి వెళుదాం.

"నేను యేసుక్రీస్తును అనగా సిలువ వేయబడిన క్రీస్తును తప్ప, మరి మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని" (1కొరింథి 2:2). "అయితే మేము సిలువవేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము." (1కొరింథీ 1:23). పైరెండు వచనాలలో సిలువవేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాను అని పౌలు గారు అంటున్నాడంటే, సిలువవేయబడని క్రీస్తు కూడా ఉన్నాడా? అనే అనుమానం వస్తుంది కదూ. అది సహజం కూడా. ఉదాహరణకు ఒక గదిలో ఒక తలుపు మూసి ఉంది అంటే ఇంకొక తలుపు లేదా ఎన్నో తలుపులు ఉండి ఉండవచ్చు. అలాగే రాజుగారి ప్రథమ పుత్రుడు అని అన్నామనుకోండి రెండవవాడు, మూడవవాడు ఇంకా ఎందరో ఉండి ఉండవచ్చుగదా! కాబట్టే సిలువవేయబడని క్రీస్తు కూడా ఉండాలి అనే అనుమానం వచ్చి తీరాలి గదా! నేటి క్రైస్తవ్యం ముఖ్యంగా సిలువవేయబడని క్రీస్తునే ప్రకటిస్తుందనే విషయం విని ఆలోచిస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఈ లోకంలోనికి రాకముందున్న దేవునియొద్ద వాక్యమైన దేవుడుగా ఉన్న క్రీస్తు - లోకంలోనికి ప్రవేశించిన మనుష్య కుమారుడైన క్రీస్తు, లోకంలోనుండి పైలోకానికి వెళ్ళిన దేవుని కుమారుడైన క్రీస్తుగా కూడా ఉన్నాడు. ఇది అర్థం కావాలంటే మనకు ముందు అసలు క్రీస్తు ఎవరో అర్థం కావాలి. అప్పటికి గాని ఈ చిక్కుముడి విడిపోదు. లోకంలోనికి రాకముందు,





లోకంలోనికి వచ్చాక, చనిపోయి తిరిగి లేచిన క్రీస్తుకు బైబిల్లో ఎన్నో పేర్లు, బిరుదులు ఆయా సందర్భాన్ని బట్టి ఉన్నాయి. బైబిల్‌లో క్రీస్తుకు దాదాపు 250 రకాల పేర్లున్నాయని ఒక రచయిత ఓ పుస్తకాన్ని వ్రాశాడు, మరికొందరు సహస్రనామాల వేటలో కూడా ఉన్నారు.

అయితే ఎన్ని పేర్లున్నా, ఎన్నిరకాల బిరుదులున్నా సమయం, సందర్భమును బట్టి ఎన్నో రకాలుగా మాట్లాడిన సత్యాన్ని గూర్చి సాక్ష్యమివ్వడానికొచ్చాన సత్యము, జీవమై ఉన్న యేసు మనకు మార్గమై మనలను రక్షించే విషయంలో మాత్రమే నిన్న - నేడు - నిరంతరము ఏకమై ఉన్నాడనే విషయాన్ని మాత్రం మరువకూడదు. ఈ విషయం జ్ఞాపకముంటేనే ఈ పుస్తకంలోని ప్రతిపేజి యొక్క భావాన్ని గ్రహించగలము. ఒకే విశ్వాసములో కొనసాగగలము. ఎన్నటికైన వాక్యములో ఐక్యమై (యోహాను 17:21) పరలోకాన్ని తిరిగి స్వతంత్రించు కోగలము.

# ౨. యేసుక్రీస్తు ఎవరు?

ఈ ప్రశ్న వేయగానే క్రైస్తవులలో అనేకులు అనగా 95% మంది యేసే నిజమైన దేవుడని, కొందరు మాత్రమే నిజమైన దేవుని కుమారుడని గట్టిగా చెబుతారు. మరికొందరు మనలాంటి మామూలు మనిషి అనికూడా చెబుతున్నారు. క్రైస్తవేతరులనడిగితే అతడొక ప్రవక్త, దేవుని దూతనియూ మాకు ఎందరో దేవుళ్ళు ఉన్నట్లే క్రైస్తవులకు కూడా క్రీస్తు దేవుడు అని చెబుతున్నారు. నాస్తిక - హేతువాదులైతే ఇదంతా అభూతకల్పన, ఎవడో తెలివిగలవాడు సృష్టించిన పుస్తకమే ఈ బైబిల్, దేవుడు లేడు, దేవుని కుమారుడు లేడు అంటారు. ఇంత వరకు ఎవరు చెబుతున్నది సరియైనది? అయితే క్రీస్తును గూర్చి దేవుడు బైబిల్లో తన పిల్లలైన వారితో చెప్పినదే మనకు నిజమైన రుజువులతో కూడిన సాక్ష్యము. ఎందుకంటే బైబిల్‌లోని ప్రతిమాటకు, రెఫరెన్స్‌కి బైబిల్‌లోనే సాక్ష్యం ఉంది.

"ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనములోని ఏ ప్రవచనము పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్చను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడిన వారై దేవుని మూలముగా పలికిరి" (2పేతురు 1:20, 21). అనగా దేవుడు తన ఆత్మ ద్వారా మనుషులను ప్రేరేపించి, తన మాటలను పలికించి, వాటిని లిఖించి గ్రంథస్తం చేయించాడు. పలికించిన వాడు దేవుడు, పలకడానికి సహకరించినవాడు పరిశుద్ధాత్మ, పలికినవారు మనుషులు, పలుకబడినది వాక్యము అనగా క్రీస్తు. ఇందులో మనుషులు కేవలం బూర లేదా పెన్నులాంటి వారే అనిగ్రహించాలి. ఇవి దేవుని మాటలు కనుక తప్పులుండవు అయితే అచ్చుతప్పులు, తర్జుమా తప్పులు మాత్రము ఉండిఉండవచ్చును కాదనలేను. యేసు (Jesus) అనగా రక్షకుడు (Saviour) క్రీస్తు (Christ) అనగా అభిషిక్తుడు (Messaiah) అని అర్థం. పేరులోని అర్థం భావమును బట్టి భాషాంతరములో పేరు మారింది. భావాన్ని బట్టి పెట్టబడిన పేరు గాబట్టి భాషను బట్టి, పలికే విధానం కూడా మారితీరుతుంది అని మాత్రం విజ్ఞులు గ్రహించగలరు.



# ౩. యేసుక్రీస్తు దేవుడా? దేవుని కుమారుడా?

యేసుక్రీస్తు ఎవరు అని అడిగితే వెంటనే ఒక మాటలో సరియైన సమాధానం చెప్పేవారెందరో ఆలోచిస్తే మతిపోతుంది. చాలామంది సరిగ్గా అనగా ఒక్కమాటలో చెప్పలేరు. దేవుడు అవునంటే అవును కాదంటే కాదు అనేవాడు. అలాగే ఆయన పిల్లలు కూడా ఎస్ ఆర్ నో అని ఒకే జవాబు చెప్పాలి గాని, ఆయనా, ఆయన దేవుడు కూడా నండి మరియు దేవుని కుమారుడు గూడా నండి అని రెండు విధాలుగా మాట్లాడకూడదు గదా! ఈలాంటి పరిస్థితిని ముందే ఊహించిన ప్రభువుకు తను బ్రదికి ఉన్నప్పుడే ఈ విషయంపై అనుమానం వచ్చినట్లుగా కనబడుతున్నది. అప్పటికీ ఎన్నోసార్లు తనెవరో ఆయనే వివరంగా చెప్పుతున్నా, సూచక క్రియలు, లేఖనాల నెరవేర్పును గూర్చి ప్రకటిస్తున్నా ఆయన శిష్యులకే ఆయనెవరో అర్థంకాలేదు. "యేసు ఫిలిప్పుదైన కైసరయ ప్రాంతములకు వచ్చి - "మనుష్యకుమారుడెవడని" జనులు చెప్పుకొనుచున్నారని తన శిష్యులనడుగగా వారు కొందరు బాప్తిస్మమిచ్చు యోహానినియు, కొందరు ఏలియా అనియు, కొందరు యిర్మియా అనియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచున్నారనిరి. అందుకాయన మీరైతే నేను ఎవడనని చెప్పుకొనుచున్నారు అని వారినడిగెను." (మత్తయి 16:12-15).

ఇది ఎందుకడిగాడా అని ఆలోచిస్తే "యేసుప్రభువు చిన్నదోనెలో పడుకొని నిద్రపోవుచున్నప్పుడు సముద్రంలో తుఫాన్ వచ్చింది. ఆయన లేచి గాలిని గద్దించి, నిశ్శబ్దముగా ఉండమని సముద్రముతో చెప్పగా, గాలి అణిగి మిక్కిలి నిమ్మళమాయెను. వారు అది చూచి మిక్కిలి భయపడి "ఈయన ఎవరో, గాలియూ సముద్రమును ఈయనకు లోబడుచున్నవని ఒకనితో ఒకడు చెప్పుకొనిరి" (మార్కు 4:35-41). అందుకే ఆయన వారినడిగాడు గనుక వెంటనే ఒక్క పేతురు నుండి మాత్రమే సమాధానం చెప్పింది. అందుకు సీమోను పేతురు - "నీవు సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తువని చెప్పెను." (మత్తయి 16:16). అయితే ఇది కూడా పేతురు తన అనుభవ జ్ఞానముతో చెప్పలేదని,

తండ్రియైన దేవుడు బయలు పరిస్తేనే గాని ఎవడు ఈ విషయం చెప్పలేడు అని యేసు అప్పుడే చెప్పాడు.

ప్రభువు తను ప్రేమించిన లాజరు చనిపోయినప్పుడు అతనిని బ్రదికించడానికి వచ్చి అతని సహోదరియైన మార్తను అడిగాడు. నామాట నమ్ముచున్నావా? అని "ఆమె-అవును ప్రభువా, నీవు లోకమునకు రావలసిన దేవుని కుమారుడవైన క్రీస్తువని నమ్ముచున్నానని ఆయనతో చెప్పెను." (యోహాను 11:26,27). దీనిని బట్టి యేసు వారితో తను దేవుని కుమారుడనని మాత్రమే చెప్పాడని అర్థం అవుతుంది. నేటి క్రైస్తవులలాగే ఆనాటి యూదులు ఆయనను దేవుడని అపార్థము చేసుకొని దేవదూషణ చేయుచున్నాడనుకొని ఆయనను కొట్టడానికి రాళ్ళు ఎత్తినప్పుడు కూడా నేను దేవుని కుమారుడను, తండ్రి ప్రతిష్ఠ చేసి ఈ లోకానికి నన్ను పంపాడు అని చెప్పాడు (యోహాను 10:34-36), యేసుక్రీస్తు ప్రభువు సిలువలో మరణించిన వెంటనే జరిగిన అద్భుతములను చూశాక అక్కడున్న సైనికులు, శతాధిపతి అందరు "నిజముగా ఈయన దేవుని కుమారుడని చెప్పుకొనిరి" (మత్తయి 27:54). ఇలా క్రీస్తు శరీరధారియై ఈలోకంలో ఉన్నప్పుడు ఆయన మరియు ఆయన సమకాలికులు ఇచ్చిన సాక్షాన్ని కూడా చూశాంకదా.

ఇప్పుడు క్రీస్తుకు, మనకు కూడా తండ్రియైన దేవుడిచ్చిన సాక్ష్యం చూద్దాం. యేసుక్రీస్తును గూర్చి, ఆయన బాప్తిస్మం తీసుకొని ఒడ్డునకు రాగానే ఆకాశంలో నుండి ఒక శబ్దం "ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు ఈయన యందు నేనానందించుచున్నానని ఒక శబ్దము ఆకాశము నుండి వచ్చెను." (మత్తయి 3:17), మరియు యేసుక్రీస్తు కొండమీద రూపాంతరము చెందినప్పుడు సహితం ఆకాశంలో నుండి దేవుడి మాటలు వినిపించాయి. అతడు ఇంకను మాటలాడుచుండగా ఇదిగో ప్రకాశమానమైన మేఘములు వారిని కమ్మెను. ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు ఈయన యందు నేనానందించుచున్నాను. ఈయన మాటవినుడి. అను ఒక శబ్దము ఆ మేఘముల నుండి పుట్టెను. (మత్తయి 17:5, మార్కు 9:7) క్రీస్తు ఈ లోకములోనికి మనిషిగా రాకమునుపే





ఆయనతో దేవుడు మాట్లాడిన విధానమును కూడా గమనిస్తే "నీవు నా కుమారుడవు నేడు నేను నిన్ను కనియున్నాను." (కీర్తన 2:7, హెబ్రీ 1:5) ఇలా ఎక్కడ కూడా క్రీస్తును గూర్చి దేవుని కుమారుడని మాత్రమే దేవుడిచ్చిన సాక్ష్యం వ్రాయబడి ఉన్నది. మరియు ఇంకా పరిశుద్ధాత్ముని సాక్ష్యాన్ని కూడా చూద్దాం. బాగా ఆలోచించి (2తిమోతి 2:7) గ్రహిద్దాం.

పరిశుద్ధాత్ముడు పెంతుకోస్తు పండుగ దినమున వారిలో, వారితోపాటు ఎల్లప్పుడు ఉండుటకు భూమి మీదకు దిగివచ్చి అపోస్తులుల ద్వారా సర్వసత్యాన్ని లోకానికి ప్రకటిస్తూ యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని సాక్ష్యమిచ్చి అందరిని ఒప్పించాడు. "దేవుడు తన కుమారుడును, మన ప్రభువైన యేసుక్రీస్తు విషయమైన ఆ సువార్తను పరిశుద్ధ లేఖనముల యందు తన ప్రవక్తల ద్వారా ముందుగా వాగ్దానము చేసెను. యేసుక్రీస్తు శరీరమును బట్టి దావీదు సంతానముగాను, మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మను బట్టి దేవుని కుమారుడుగాను, ప్రభావముతో నిరూపింపబడెను..." (రోమా 1:7-10).

"శరీరము ననుసరింపక ఆత్మననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్ర సంబంధమైన నీతి విధి నెరవేర్చబడవలెనని పాపపరిహారార్థ నిమిత్తము దేవుడు తన సొంత కుమారున్ని పాపశరీరాకారముతో పంపి ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధించెను" (రోమా 8:3,4,29) మన ప్రభువైన యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మతగినవాడు (1కొరింథీ 1:9) మన ప్రభువైన క్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడునుగాక అని పత్రికల ప్రారంభంలో చెప్పుచున్నాడు పౌలు, పేతురు, యోహాను మొదలుగువారు.

"మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక" (1పేతురు 1:3). "అప్పుడు ఆయన (దేవుడు) కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును" (1యోహాను 1:7) "యేసు దేవుని కుమారుడని యెవడు ఒప్పుకొనునో వానిలో దేవుడు నిలిచియున్నాడు,

వాడు దేవునియందున్నాడు'' (1యోహాను 4:15) ''యేసు దేవుని కుమారుడని నమ్మువాడు తప్ప లోకమును జయించువాడెవడు? (1యోహాను 5:5-21)

మరియు అనేకమైన ఇతర సూచకక్రియలు యేసు తన శిష్యుల యెదుట చేసెను. అవి ఈ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని, ''యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లు ఇవి వ్రాయబడెను.'' (యోహాను 20:30,31) యేసు దేవుని కుమారుడని నమ్మనివాడే క్రీస్తు విరోధి అని అపోస్తలుడైన యోహాను తన పత్రికలో వ్రాశాడు'' (1యోహాను 2:18-25) ఈ యోహానే క్రీస్తు రొమ్మున ఆనుకొనియున్న ప్రియశిష్యుడు అని మాత్రం మరువకండి.

ఇంకను నేటి క్రైస్తవ - క్రైస్తవేతరులకు బుద్ధిరాకపోతే దేవుడు మన విరోధియైన సాతాను, అపవాది దెయ్యం చేత కూడా క్రీస్తును గూర్చిన సాక్ష్యం ఇప్పించి వ్రాయించాడు. ఇది అద్భుతం. దేవుని వాక్యమెంత న్యాయమైనదో ఆలోచించండి. దేవుడు ఎక్కడ తప్పు చెప్పడు, తప్పు చేయడు కేవలం మనం తప్పుగా అర్థం చేసుకొంటున్నాము, మరియు అతి తెలివి లేదా అతిభక్తి (మూర్ఖత్వము)తో పొరపాటు చేయుచున్నాము. శరీరధారియైన క్రీస్తు గెరాసేనుల దేశము వచ్చినప్పుడు సేన అనే దయ్యములు పట్టినవాడు ''దూరము నుండి చూసి పరుగెత్తుకొని వచ్చి నమస్కారము చేసి - **యేసూ సర్వోన్నతుడైన దేవుని కుమారుడా,** నాతో నీకేమి? నన్ను బాధపరచకుమని దేవుని పేరిట నీకు ఆనబెట్టుచున్నానని బిగ్గరగా కేకలు వేసెను. (మార్కు 5:6,7, లూకా 8:28, మత్తయి 8:29) పౌలు, సీలలు సువార్త ప్రకటిస్తున్నప్పుడు పుతోను అను దయ్యం పట్టిన చిన్నది ఆ ఊరి ప్రజలకు వీరిని గూర్చి కేకలు వేసి చెప్పింది. ''ఈ మనుష్యులు సర్వోన్నతుడైన దేవుని దాసులు, వీరు మీకు రక్షణ మార్గము ప్రచురించువారైయున్నారని కేకలు వేసి చెప్పెను. (అ.పొ.కా. 16:16,17). ''దేవుడొక్కడే అని నీవు నమ్ముచున్నావు. అలాగు నమ్ముట మంచిదే దయ్యములును నమ్మి వణుకుచున్నవి'' (యాకోబు 2:19) ఇలా దయ్యాలు





యేసు దేవుని కుమారుడని నమ్ముతున్నా, దేవుని ప్రజలమని చెప్పుకుంటున్న వారికి మాత్రం యేసు క్రీస్తు ఎవరో ఇంకా అర్థం కాకపోవడం అన్యాయం, అక్రమం.

యేసు దేవుని కుమారుడని, యేసే క్రీస్తని, యేసుక్రీస్తు మాత్రమే శరీరధారియై ఈ లోకానికి వచ్చాడని కొన్ని రెఫరెన్సులు మాత్రమే మీకు చూపించాను. మొత్తము బైబిల్ అంతా ఈ విషయమే చెబుతుందని మరచిపోవద్దు. మనకోసం సిలువలో రక్తం కార్చి మనల్ని పాపవిముక్తిల్ని చేసింది తండ్రియైన దేవుడు కాదు అనగా నాడు ఇశ్రాయేలీయులకు మాత్రమే యెహోవా అను పేరుతో ప్రత్యక్షపరచుకొన్నవాడు మాత్రం కాదని గుర్తుంచుకొని తీరాలి. ఆ దేవుని ప్రియ కుమారుడైన క్రీస్తు మాత్రమే అని ఆలోచించి గ్రహించిన వారే ధన్యులనేదే క్రీస్తు బోధ, అపోస్తలుల బోధ, సిలువ వేయబడిన క్రీస్తుబోధ అదే దేవుని బోధ.

# 4. "యేసే దేవుడా?"

బైబిల్ ఎంతచెప్పినా, ఎన్ని రెఫరెన్సులు చూపించినా మరేదో చూపించి చిక్కులబెట్టాలని ప్రయత్నిస్తారు కొందరు. ఎన్నో సాక్ష్యాలు చూపినా మరి దీని సంగతేమిటని మరో రెఫరెన్సు చూపిస్తారు. పైన ప్రశ్న చూడగానే అనేకులు నన్ను కూడా యెహోవా సాక్షి అని అనుమానించవచ్చు. అసలు యెహోవా సాక్షి అనేవాడు ప్రస్తుతం భూమిమీద ఒక్కడు కూడా లేడు, ఉండకూడదు. ఎందుకంటే సాక్షి అనగా కళ్ళతో చూసింది, చెవులతో వినినది చెప్పేవాడు. మనుషులలో అప్పుడు - ఇప్పుడు యెహోవా (దేవుడు)ను చూసినవాడు (నిర్గమ. 33:20-23), ఆయన స్వరాన్ని సరాసరి చెవులతో విన్నవాడు ఒక్కడు కూడా లేడని క్రీస్తు యేసే చెప్పాడు. (యోహాను 5:37) యేసు దేవుని కుమారుడని స్పష్టంగా, సువార్తలలోను, తన పత్రికలలోను అద్భుతంగా వివరించిన యోహాను గారే తన సువార్త ప్రారంభంలో మరి ఇలా వ్రాసాడేంటి (యేసు దేవుడని అర్థమిచ్చినట్లు) అని అనేకులు అనుమాని స్తున్నారు, ప్రశ్నిస్తున్నారు, చాలామంది ఆశ్చర్య పోతున్నారు. యెహోవా సాక్షులైతే మరీ బరితెగించి ఇది తర్జుమాతప్పు ప్రాచీన ప్రతులలో ఇలా లేదు అని వాదిస్తున్నారు.

ఇప్పుడున్న బైబిల్ మార్చబడింది అని గుడ్డిగా వాదిస్తారు. వీరి (యెహోవా సాక్షులు) తప్పుడు వ్రాతలను బట్టే నేడు అనేకమంది ముస్లింలు మన చేతుల్లో ఇప్పుడున్న బైబిల్‌లో తప్పులున్నాయి గనుక అంతిమ దైవగ్రంథంగా మా 'ఖురాను' వచ్చింది అని బలంగా వాదించి అనేకులను అయోమయం పాలు చేస్తున్నారు. కాని ఆ వాక్యాన్ని జాగ్రత్తగా చదివి ఆలోచిస్తే అందులోని భావం అర్థమైపోతుంది. "ఆదియందు" వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడైయుండెను. ఆయన "ఆదియందు" దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు. ఆయనలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను. (యోహాను 1:1-3).



12

ఇక్కడ వ్రాయబడిన వాక్యాన్ని జాగ్రత్తగా ధ్యానించి ఆలోచిస్తే "ఆదియందు" అనగా ఈ సృష్టి పుట్టకముందు, అనగా ఏమియు కలుగకముందు లేదా ప్రారంభంలో అని అర్థం. దేవుని వాక్యం (మాట)గా ఉన్నప్పుడు మాత్రమే ఆయన (క్రీస్తు) దేవుడైయుండెను. సృష్టి అందులో మనము లేకమునుపు దేవునియొద్ద ఉన్న వాక్యము దేవుడై ఉన్నాడు అని సరిగానే వ్రాయబడి ఉన్నది. అయితే శరీరధారియై వచ్చినప్పుడు మాత్రం మనలాంటి రక్తమాంసములు కలిగిన మనిషి మాత్రమే అని మరువకూడదు. సృష్టికి పూర్వం దేవుని వాక్యమై, దేవుడుగా పిలువబడి, దేవుని యొద్ద కుమారుడైన దేవునిగా ఉన్నాడు. సృష్టికి పూర్వము యేసుక్రీస్తు అనే పేరు లేదు అప్పుడు ఆయన నరుడు కాదు. కేవలం దేవుని శక్తి, దేవుని వాక్యం మాత్రమే. శరీరంలోకి వచ్చాక దేవదూతలకన్నా తక్కువవాడుగా, (కీర్తన 8) నరపుత్రుడుగా, పిలువబడి నరులందరికోసం మరణించినవాడు సమాధి చేయబడి మూడవ దినమున దేవునిచేత లేపబడి, పరలోకానికి వెళ్ళేటప్పుడు తను చెప్పిన సువార్తను మాత్రమే అందరికి ప్రకటించమన్నవాడు ఈ యేసుక్రీస్తు. నాటినుండి ఆయన రెండవ రాకడ వరకు ప్రపంచములో ప్రతి మనిషికి వాక్యాను సారంగా ఆత్మ సహాయంతో మనము ప్రకటించవలసింది ఎవరినో ఇప్పుడు చెప్పండి.

అయితే మరికొందరు యెషయా గ్రంథం 9:6లో చెప్పిన దాని సంగతేమిటి? ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి అని పేరు పెట్టబడును" అని ఉంది గదా అని అడిగి గొప్ప సంగతి తెలుసు కొన్నామని ఒక నవ్వు నవ్వి మనల్ని ఏడ్పిస్తున్నామను కొంటున్నారు. ఇక్కడ కూడా క్రీస్తు లోకంలో పుట్టకముందు అనగా లోకం లోనికి మనిషి (శరీరధారిగా) గా రాకముందు ఇశ్రాయేలీయులతో యెషయా ప్రవచించాడు. దేవుడు ఇతడు మీకు ఇశ్రాయేలీయులకు తండ్రి అని చెప్పుట లేదు. మీరే అతనికి బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి అని పేరు పెడతారు అని చెప్పాడే గాని, దేవుడే పెట్టినట్లుగా గాని, చెప్పినట్లుగా లేదు. ఇక్కడ మా ప్రాంతంలో నేటికీ తండ్రి చనిపోతే ఆ ఇంటిలో పెద్దకుమారున్ని

తండ్రి వెనుకాల తండ్రి లేక తండ్రి అంతటివాడు అని పిలుస్తారు. అలా ఆనాటి మనుష్యులు తన మొదటి కుమారుడు / జ్యేష్ఠ కుమారుడైన యేసుక్రీస్తుకు ఆ పేరు పెడతారు లేక అలా ఆయనను పిలుస్తారు అని దేవుడు వ్రాయించాడు తప్ప దేవుడు ఆయనే మీ తండ్రి అని చెప్పలేదు.

ఇంకా ఇప్పుడు మనం వాక్యానుసారంగా కూడా ఆలోచిస్తే ఆనాటి ఇశ్రాయేలీయులకు అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, దావీదు ఇలా ఎందరో పితరులుగా తండ్రులుగా పిలువబడ్డారు. తరానికొకరు తండ్రిగా పిలువబడి ఉన్నారు. అనగా శరీర ప్రకారంగా తండ్రులు మారుతూ వచ్చారు. దీనికి దేవుడు కూడా ఆమోద ముద్ర వేసి, అలాగే తన్ను తాను పిలుచుకొన్నాడు. అయితే యేసుక్రీస్తును తరతరాలకు అనగా వారికి నిత్యము ఒక్కడే తండ్రిగా ఉండటానికి ఆయనకు నిత్యుడగు తండ్రి అని పేరు పెడుతారు లేదా పిలుస్తారు అని యెషయా ద్వారా ప్రవచించాడు. నిత్యుడగు తండ్రి అని పేరు పెట్టుట అనే విషయం ఇశ్రాయేలీయులకు సంబంధించినదే గాని మనకు అనగా సర్వలోకంలోని క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు కాదని గ్రహించండి. (యెషయా 8:18, హెబ్రీ 2:13-18) ఎందుకంటే ఇప్పుడు మనం ఆత్మయైన దేవున్ని తప్ప ఎవ్వరిని తండ్రి అని పిలువకూడదు (మత్తయి 23:9).

ఆయన (క్రీస్తు) తన బోధల ద్వారా ఆనాటి ఇశ్రాయేలీయులను, శాస్త్రులను, పరిసయ్యులను ఆలోచింపచేసిన ఆలోచనకర్త, సూచకక్రియల ద్వారా ఆశ్చర్యపరచిన ఆశ్చర్యకరుడు (మత్తయి 7:28,29) సమాధానం లేని వారికి సమాధానపర్చిన సమాధానాధిపతి (మత్తయి 5:9, ఎఫెసి 2:16-18). బలవంతుడగు దేవుడుగా వారి చేత పేరుపెట్టబడి, దేవ దూషణ చేయుచున్నాడని అపార్థము చేయబడినవాడు. అలా ఆయనను గూర్చి ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను ఆయనను గూర్చి వ్రాయబడినవన్ని నెరవేర్చబడిన తర్వాతనే ఆయనను వారు సిలువ వేయించారు అని సిలువ వేయబడి తిరిగి లేచిన ఆ క్రీస్తే సాక్ష్యమిచ్చాడు (లూకా 24:44-48) అని మనం గ్రహించి తీరాలి. ఆ తర్వాత పరిశుద్ధాత్మ ద్వారా అనగా అపోస్తలులు చేసిన సిలువ వేయబడిన క్రీస్తు



బోధను మనము ఖచ్చితంగా అంగీకరించి తీరాలి. (అపో.కా. 10:34-43, 13:26-41). అలా ఇశ్రాయేలీయులు అర్థం చేసుకొని పెట్టుకొన్న పేరునే (పేర్లు కాదు) మనం పిలుస్తున్నాం కాని ఆయనకు, దేవుడు, పరిశుద్ధాత్మ చెప్పిన పేరు "దేవుని కుమారుడు" అని మాత్రం నమ్మలేకపోతున్నాం (ప్రకటన 19:11-16).

ఏ తండ్రి తన కుమారున్ని, నాకుమారుడా అని పిలుస్తాడు, అందరికి పరిచయం చేస్తాడు. అలాగే తండ్రిని గూర్చి కుమారుడు కూడా బయలుపరుస్తారు. ప్రత్యేకంగా అడిగితేనే పేరు చెప్పం లేదా అవసరమయితే తప్ప పేరు పెట్టి పిలువము మరియు ఇతరులకు చెప్పము గదా. అందుకే మన రక్షణకు ప్రాముఖ్యమైన బాప్తీస్మం కార్యక్రమంలో మాత్రము, రక్షణ ఇచ్చే తండ్రి అను నామము, రక్షించిన కుమారుడు అనే నామము, రక్షణలో నిలిచి ఉంచే పరిశుద్ధాత్మ అనే నామమును, ఒకే నామముగానే ఉచ్చరించమని చెప్పాడు గదా (మత్తయి 28:18-20).

యెషయా గ్రంథమంతా నేను (యెహోవాను) మీ తండ్రిని, నానామము ఎవరికి ఇవ్వను, నేను తప్ప మీకు వేరొక దేవుడు ఉండకూడదు అని ఖచ్చితంగా చెప్పాడు. ఇది ఆనాటి ప్రవక్తలబోధ. అది ఇశ్రాయేలీయులదే కాని మనకు చేసిన బోధకాదు. (రోమా 3:1-2, 9:1-4; కీర్తన 78:8, 1తిమోతి 1:8-11) మనం పాటించవలసినది కూడా కాదు. ధర్మశాస్త్రాన్ని ప్రవక్తల మాటలను ఆనాటి ఇశ్రాయేలీయులే వినలేదు కనుక పాతదాన్ని తీసి మనకు నూతన ధర్మశాస్త్రాన్ని ఇచ్చాడు (హెబ్రీ 7,8,9,10 అధ్యాయాలు).

మనం (క్రైస్తవులం) వినాల్సింది, నడువాల్సింది క్రీస్తుబోధలో, అపోస్తలులబోధలో. కాబట్టి అపోస్తలుల బోధలో ఎక్కడైనా యేసు దేవుడని ఉందా? అంటే ఈ మాట ఎక్కడా లేదు. కాని కొన్ని తర్జుమా తప్పులవల్ల, బైబిల్‌ను ఆత్మతో పరిశీలించి చదువలేక పోతున్న వారు, వరపుత్రులమని, ఆత్మజ్ఞానులమని, దైవజ్ఞానులమని ఈతరం ప్రవక్తలమని, అపోస్తలులమని స్వంత డబ్బా కొట్టుకొంటున్నారు, అనేకులైన రెవరెండులు, బిషప్‌లు, పాస్టర్లు దైవజనులమని తాము మోసపోతూ అనేకులను మోసపుచ్చుచున్నారు. ఆ

వచనాలు ఏమిటంటే **రోమా పత్రికలోని 9:5 వచనం మరియు తీతు పత్రికలోని 2:13** వచనాలు. ఈ రెండింటిని గూర్చి చాలా జాగ్రత్తగా ఆలోచిద్దాం.

(1) "పితరులు వీరివారు, శరీరమును బట్టి క్రీస్తు వీరిలో పుట్టెను ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడై ఉన్నాడు. (రోమా 9:5).

ఈ వాక్యాన్ని జాగ్రత్తగా చదివి, ఆలోచించి, ధ్యానించి, పరిశీలించి, పరిశోధించినట్లయితే క్రీస్తును దేవుడిగా ప్రవక్తలు గాని, దేవుడు గాని, క్రీస్తు గాని అపోస్తలుడైన పౌలు గాని, మిగతా అపోస్తలుల గాని ఎప్పుడు ఎక్కడ చెప్పలేదు. అయితే యేసు చనిపోయి లేచిన తర్వాత మాత్రమే "నాకు సర్వాధికారమియ్యబడి యున్నదని" క్రీస్తుగా చెప్పాడు (మత్తయి 28:18) "యేసుక్రీస్తు అందరికి ప్రభువు" (అపొ.కా. 10:36) అని అపొస్తులులు చెప్పారు. ప్రభువు (లార్డ్) అనే పదం కొన్నిచోట్ల దేవుడుగా కూడా తర్జుమా అయింది. అని పుట్‌నోట్లలో కూడా చెప్పబడింది. అపొ.కా. 20:28లో దేవుడు తన స్వరక్తమిచ్చి అని ఉంది అయితే దేవునికి రక్తమాంసములు లేవు కదా, ఆయన ఆత్మ ఆయన మనిషి కాడు గనుక మనకోసం రక్తమిచ్చినది క్రీస్తు యేసు కాబట్టి అక్కడ ప్రభువు తన స్వరక్తమిచ్చి అని ఉండాలి. ఇక అసలు విషయంలోనికి వస్తే ఇప్పుడు మన చేతిలో ఉన్న తెలుగు బైబిల్లో భయంకరమైన తప్పుడు తర్జుమా జరిగింది. ఎలాగంటే ఇంగ్లీషు కింగ్ జేమ్స్ వర్షన్‌లో "Christ Came, who is over All, God Blessed Forever" అని ఉంది. అలాగే కేథలిక్ బైబిల్ తెలుగు అనువాదంలో ఎలా ఉందంటే "వారు మన పితరుల వంశీయులే, క్రీస్తు మానవరీత్యా వారి జాతివాడే. సమస్తమునకు ఏలికయగు దేవుడు సదా స్తుతింపబడును గాక" అని మాత్రమే ఉంది. ఇంకా ఎవడైనా హెబ్రూ భాషకెళుదాం అని మూర్ఖంగా వాదిస్తే ఇప్పుడున్న హెబ్రూ బైబిల్ కూడా ఎన్నో సవరణలు లేదా ప్రింట్లు మారిందేకదా. ఆనాటి ఒరిజినల్ ప్రతులు ఎక్కడున్నాయి. ఇప్పుడు హెబ్రూలో కూడా చాలా వర్షన్స్ ఉన్నాయి అనే సంగతిని మరువకూడదు. మనది కాని భాషలోనిది మన భాషలోనికి అనువదించే వాడిని





కూడా పూర్తిగా నమ్మలేము కదా. కనుక నేనైతే ఈనాటి హెబ్రూ బైబిల్‌లో యేసే దేవుడు, ఆయనను కూడా స్తుతించండి అని ఉందని చెబితే నమ్మనే నమ్మను ఎందుకంటే నేటి తెలుగు, ఇంగ్లీషు ఇంకా అనేక భాషలలో తర్జుమా, అచ్చుతప్పులున్నట్లే అందులో కూడా ఉండవనే గ్యారంటీ ఏమిటి?

కాబట్టి ఇక మనం ఇప్పుడు ఇంగ్లీషు గాని గ్రీకు గాని, హెబ్రూ గాని మరే భాషలోనికి వెళ్ళకుండానే మన చేతిలో ఉన్న బైబిల్ ప్రకారం గానే రోమా పత్రిక 9:5లో ఎలా ఉండాలంటే "పితరులు వీరివారు శరీరమును బట్టి క్రీస్తు వీరిలో పుట్టెను. ఈయన సర్వాధికారి, (కామా ఎగిరిపోయింది ఈ విషయాన్ని దేవుడు ఎవరు? అనే పుస్తకంలో స్తోత్రార్హుడెవరు అని వివరంగా వ్రాశాను చదవండి) దేవుడు నిరంతరం స్తోత్రార్హుడై ఉన్నాడు" అని ఉండాలి. ఈ తర్జుమా తప్పును సవరించాల్సిన అవసరం ఉంది. అయితే ఈ సవరణ బైబిల్ సొసైటీ వారు చేయాలి. వారు చేయనంతవరకు మనమే సరిచేసుకొని చదవాలి, బోధించాలి. బైబిల్‌కు ఒకటి కలుపకూడదు, తీయకూడదు అని మూర్ఖంగా వాదించకూడదు. ఆత్మతో నడిపింపబడే ప్రతి దైవజనుడికి సిలువ వేయబడిన క్రీస్తు ఇచ్చిన అధికారం చూడండి "దైవజనుడు సన్నద్ధుడై... దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనమును ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై ఉన్నది." (2తిమోతి 3:16,17). భాషాంతరములో, తర్జుమాలో, అచ్చుతప్పులు జరుగుతాయని ముందే తెలిసిన దేవుడు బైబిల్‌ను చదివి, బోధించేవారికి ఈ అధికారమిచ్చాడని మరువకండి. అయితే బైబిల్ పై సంపూర్ణ అవగాహన ఉండాలి. భావం మారనంతవరకు అక్షరాలు మారినా తప్పులేదు.

ఉదా. ఇప్పుడున్న రెఫరెన్సు బైబిలు - మామూలు బైబిలు చూడండి అక్షరాలు తేడా ఉన్నా భావం మారలేదు క్రీస్తు మన పాప విముక్తి కొరకు తన ప్రాణాన్ని సిలువలో బలిగా ఇచ్చాడు గదా. మరి ఆయన కూడా దేవుడు కాదంటే ఊరుకోకూడదు కదా. ఇలా మనుష్యులను రక్షించటానికి తన ప్రాణాన్ని పెట్టినవాడు ప్రపంచంలో మరెవ్వరూ లేరు అందుకే ఆయన దేవుని ప్రియ

కుమారుడు కాగలిగాడు తప్ప దేవుడు కాలేదు. అయితే దేవుడు మానవులందరిని కూడా దేవుళ్ళుగానే చూస్తున్నాడు. యోబుతో నీవు దేవుడవు అని చెప్పాడు. “ఇవన్నియు నీకు తెలిసియున్నవి గదా! నీవు బహువృద్ధుడవు, అప్పటికీ నీవు పుట్టియుంటివి”, (యోబు 38:21) అంటే సృష్టి పుట్టకముందే నేనే నువ్వు, నువ్వే నేను అని దేవుడే ప్రతి మానవునితో కూడా చెబుతున్నాడని మరువకూడదు.

దేవుని సమాజంలో దేవుడు నిలిచియున్నాడు. దైవముల మధ్య ఆయన తీర్పు తీర్చుచున్నాడు..... మీరు దైవములనియు మీరందరు సర్వోన్నతుని కుమారులనియు నేనే సెలవిచ్చియున్నాను. (కీర్తన 82:1-6).

అందుకే యేసు మీరు దైవములని నేనంటినని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడి ఉండలేదా? లేఖనము నిరర్థకము కానేరదు కదా! దేవుని వాక్యమెవరికి వచ్చెనో వారేదైవములని చెప్పిన యెడల నేను దేవుని కుమారుడను అని చెప్పినందుకు... దేవదూషణ చేయుదురని చెప్పుదురా? (యోహాను10:34, 35) అని అన్నారు ఒకప్పుడు శరీరంలో ఉన్న ఇశ్రాయేలీయులందరిని దేవుడు దేవుళ్ళుగానే గుర్తించాడు, పిలిచాడు. అయితే నేడు దేవుని కుమారుడు వాక్యమైన దేవుడుగా ఎవరివద్దకు వస్తాడో, ఎవరు ఆ వాక్యాన్ని స్వీకరిస్తారో అనగా వాక్యాన్ని ధరించుకొని, వాక్య ప్రకారంగా ప్రవర్తిస్తారో వారు మాత్రమే దేవుళ్ళుగా మార్పు చెందుతారు అని చెప్పాడు. ఇది ఎంత గొప్పమాటో ఆలోచించండి.

ఇలా దేవుడు ఆత్మగనుక, ఆయన ఆత్మలో భాగము, ఆయన స్వరూపమైన మనం (ఆత్మలం) దేవుళ్ళమైనప్పుడు యేసుక్రీస్తు కూడా ఎందుకు దేవుడు కాకూడదు. అని వాదించేవారున్నారు. ఆయన కూడా దేవుడే కాని ఆయనే (క్రీస్తే) దేవుడుకాడు అనగా తండ్రియైన దేవుడు కాదు అని అర్థం. క్రీస్తును కుమారుడైన దేవుడు అనవచ్చు. మనమంతా కుమారులైన దేవుళ్ళమే. కాని యేసు దేవునికి ప్రియుడు, అందుకే ఆయనకు సర్వాధికారమిచ్చాడు. అయితే శరీరంలో ఉన్నంతకాలం మాత్రం మనం మనుషులమేనని మరువవద్దు. యేసే దేవుడు అన్నామనుకోండి, యేసుని మించిన దేవుడు లేడని అర్థం కదా అప్పుడు యేసుకు మనకు దేవుడైన దేవాధి దేవుడు (తండ్రి) ఊరుకుంటాడా చెప్పండి. అందరు చనిపోయినట్లే మనం చనిపోతాం, యేసు కూడా చనిపోయాడు, పుట్టినవారు, మరణించేవారు లేక కొంతసేపు శరీరంలో కనపడేవారు దేవుడు





కాడు కదా! ఉదా॥ కుక్కపిల్ల కుక్క అయితే, కోడిపిల్ల కోడి అయితే, రాజు కొడుకు రాజు అయితే దేవుని కుమారుడు దేవుడవుతాడు కదా! అలా వాదనలో, తర్కంలో మనకు సహాయం చేయుటలో యేసుక్రీస్తు దేవుడంతటివాడైనా తండ్రియైన దేవుడు కాదుగదా. చాలామంది అంటారు. ఐ.ఏ.యస్. చదివితే కలెక్టరు అయినట్లే అని? కాని నిజానికి అలా కారుకదా. కలెక్టరు కావాల్సినవాడు, అన్ని అర్హతలున్నవాడైనా, ఒక జిల్లాకు కలెక్టరుగా ఎన్నికైనప్పుడు మాత్రమే కలెక్టరు అంటాం కదా! అలాగే యేసుకు దేవునికి ఉండవలసిన అర్హతలన్ని ఉన్నా, సృష్టికి పూర్వం దేవుడని చెప్పబడ్డా ఇప్పుడు మాత్రము దేవుని కుమారుడైన క్రీస్తు మాత్రమే అని లేఖనము ఘోషిస్తుంది. అదే మనం నమ్మాలి, అదే మనం ప్రకటించాలి. సిలువ వేయబడిన క్రీస్తు బోధలో దీనికే అధిక ప్రాధాన్యత ఉన్నది అని ఆత్మతో ఆలోచించినపుడు మాత్రమే పరిశుద్ధాత్మ ప్రేరణతో దేవుడు చేసిన ఈ బోధలోని పరమార్థం అర్థం అవుతుంది.

“ఏలయనగా దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత శరీరంగా క్రీస్తునందు నివసించుచున్నది. (కొలస్సి 2:9) క్రీస్తు దేవుని సంకల్పం మేరకు ఆనాటి ఇశ్రాయేలీయులుకున్నటువంటి పాప శరీర ఆకారంతో నరుడిగా ఈలోకానికి వచ్చి తన శరీరంలో ఉన్నంతకాలం ఆ శరీరంతోనే బ్రతికి మనిషిగా పాపం చేయక సర్వమానవాళి పాప పరిహారార్థం సిలువలో మరణించి, అక్షయమైన (నాశనములేని) శరీరంతో లేచి దేవుని కుడి పార్శ్వమున కూర్చున్నాడు కనుక ఈ పత్రిక రాసేటప్పటికే ఆయన శరీరంలో దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత నిండియున్నదని భక్తుడు రాశాడు. దేవత్వముతో దేవుని వద్ద వున్న క్రీస్తును గూర్చి పరిశుద్ధాత్మ (అపోస్తలులు) ఆనాడే దేవుని కుమారుడు, దేవునికి - నరునికి మధ్యవర్తియైన నరుడు (1తిమోతి 2:5)గానే సంబోధించాడు అంటే అందులోని పరమార్థం ఏమిటో ఆలోచించి గ్రహించాలి. దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత తన శరీరంలో సంపాదించుకొని, దేవునియొద్ద ఆదిలో ఉన్న మహిమను పొంది, మహిమ శరీరంతో దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్యములో కూర్చున్నా, పరిశుద్ధాత్ముడు పౌలు ద్వారా నరుడు అన్నాడే గాని దేవుడు అని సంబోధించలేదు అని ఆలోచించినవారు ధన్యులు (2తిమోతి 2:7). ఇది ఆనాటి ప్రవక్తల బోధలో ఉన్న వారికి చచ్చేదాకా అర్థంకాదు. ఇంకా మరికొన్ని విషయాలు చదివి అర్థం చేసుకోడానికి కొంచెం ముందుకెళ్దాం.

# 5. యేసుక్రీస్తు మనుష్య కుమారుడు - మనిషి!

ఈరోజుల్లో మన యొద్ద ఉన్న మానవులందరి జీవగ్రంథమైన బైబిల్‌లో క్రీస్తు యేసును గూర్చిన అతి ప్రాముఖ్యమైన విషయం ఏంటంటే సృష్టికి పూర్వం దేవునియొద్ద వాక్యమైన దేవుడిగా ఉన్నా, సృష్టిని కలిగించిన తర్వాత వాక్యముగానే మనుష్యులకు దర్శనమిచ్చినా, ఇశ్రాయేలీయుల అంత్య దినములలో, శరీరధారియై వచ్చిన సిలువ వేయబడని క్రీస్తు గానూ, మనందరి పాప విముక్తి కోసం సిలువ వేయబడిన క్రీస్తుగానూ దేవుని కుమారుడిగానూ చెప్పబడినా కూడా, ఆయన మనుష్య కుమారుడని లేదా మనిషి అని కూడా ప్రత్యేకంగా ఉంది. ఈ విషయాన్నే అందరూ విస్మరించుచున్నారు. ఆనాటి ఆయన సమకాలికులు, రోమా ప్రభుత్వ అధికారులు ఆయనను మనిషిగానే సంబోధించారు. (యోహాను 19:5) క్రీస్తు కూడా నేను మనుష్య కుమారుడనని ఎన్నోసార్లు చెప్పాడు. ముఖ్యంగా సిలువ మరణం గూర్చి చెప్పే ముందు ప్రత్యేకంగా ఈ విషయాన్ని మరీ నొక్కి చెప్పాడు. వారు గలిలయలో సంచరించుచుండగా యేసు మనుష్య కుమారుడు మనుష్యుల చేతికి అప్పగింపబడబోవుచున్నాడు. వారాయనను చంపుదురు. మూడవ దినమున ఆయన లేచునని వారితో చెప్పగా...." (మత్తయి 17:22) - "యోనా మూడు రాత్రింబగళ్ళు తిమింగలము కడుపులో ఎలాగుండెనో అలాగుననే మనుష్య కుమారుడు మూడు రాత్రింబగళ్ళు భూగర్భములో ఉండును." (మత్తయి 12:40,32) "నశించిన దానిని వెదికి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను." (లూకా 19:10)

దేవదూత క్రీస్తు సమాధిని గెల్చి సజీవుడై లేచిన తర్వాత కూడా శిష్యులతో చెప్పిన మాటలు చూడండి. మనుష్యకుమారుడు పాపిష్టులైన మనుష్యుల చేతికి అప్పగింపబడి, సిలువ వేయబడి మూడవ దినమందు తను లేవవలసియున్నదని ఆయన మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసుకొనుడని వారితో చెప్పెను. (లూకా 24:7).





మరియు పరలోకము నుండి దిగివచ్చినవాడే, అనగా పరలోకంలో ఉండు మనుష్యకుమారుడే తప్ప పరలోకమునకు ఎక్కిపోయిన వాడెవడును లేడు. (యోహాను 3:13).

ఆయన తర్వాత వచ్చిన పరిశుద్ధాత్మకూడా ఇదే విషయాన్ని బోధించి మనుష్యులను సర్వసత్యములోనికి నడిపించాడు. ఈ పుస్తకానికి, సిలువవేయబడిన క్రీస్తుకు, అపోస్తలుల బోధకు, ఈ ప్రపంచానికి కూడా నేడు ఇదే అత్యవసరమైన విషయం. ఇదే మన విశ్వాసానికి, రక్షణకు అత్యంత ప్రాధాన్యమైన సంగతి సుమా! (రోమా 10:4-7).

మనుష్య కుమారుడు అనగా మనిషి గర్భంలో నుండి వచ్చిన వాడు లేదా అందరిలాగే తల్లి గర్భంలో నవమాసాలు రక్తమాంసములను శరీరముగా ధరించుకొని ప్రపంచానికి కనిపించినవాడు. మనుష్యుల మధ్య సంచరించాడు. మనుష్యులొక్కసారి మృతి పొందాలని నియమింపబడెను (హెబ్రీ 9:27) గనుక మనిషిగా మరణించాడు. మన్నైనది మునుపటివలె మంటికి చేరును. ఆత్మ దానిని దయచేసిన దేవుని యొద్దకు మరలా వెళ్ళును (ప్రసంగి 12:7). మరణము చూడకుండ బ్రతుకు నరుడెవరు? అని వ్రాయబడియున్నది గనుక మనిషిగా మరణించాడు. అందుకే ఆయనను గూర్చి ఆనాటి వారు ఆయనను మనిషి అని పిలిచారు. అందుకు యూదులు - నీవు మనుష్యుడైయుండి దేవుడనని చెప్పుకొనుచున్నావు గనుక దేవదూషణ చేసినందుకే నిన్ను రాళ్ళతో కొట్టుదుము కాని మంచి క్రియచేసినందుకు కాదని ఆయనతో చెప్పిరి (యోహాను 10:33) - ఆ ముండ్ల కిరీటమును, ఊదారంగు వస్త్రమును ధరించినవాడై, యేసు వెలుపలికి రాగా, పిలాతు - "ఇదిగో ఈ మనుష్యుడు" అని వారితో చెప్పెను. (యోహాను 19:5). "పిలాతు ప్రధాన యాజకులతోను, జనసమూహములతోనూ - ఈ మనుష్యుని యందు నాకు ఏనేరము కనబడలేదు అనెను" (లూకా 23:4,6,13).

ఇలా సిలువ వేయబడని క్రీస్తు యేసు శరీరధారిగా ఉన్నప్పుడు పరిపూర్ణుడైన మానవునిగా జీవించాడు అని అదేవాక్యము సాక్షమిచ్చుచున్నది. ఇకపోతే ఆయన

మరణించి తిరిగి లేచాక కూడా పరిశుద్ధాత్ముడు పౌలుగారి ద్వారా మరో అద్భుతమైన సువార్తను అనగా సంపూర్ణ లేక సర్వసత్యాన్ని బోధించాడు. అందుకే మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటిస్తున్నామని చెప్పి, సిలువవేయబడిన క్రీస్తు మనిషా? దేవుడా? అని ఆలోచింపజేసి పరిపూర్ణమానవుడైన క్రీస్తు మాత్రమే సిలువలో మరణించాడు అని గట్టిగా చెబుతున్నాడు.

"దేవుడొక్కడే, దేవునికి నరులకును మధ్యవర్తియు ఒక్కడే, ఆయన క్రీస్తు యేసను నరుడు. (1తిమోతి 2:5)."

అయితే అపరాధము కలిగినట్లు కృపావరము కలుగలేదు. ఎట్లనగా ఒకని అపరాధము వలన అనేకులు చనిపోయిన యెడల మరి యెక్కువగా దేవుని కృపయు, యేసుక్రీస్తను ఒక మనుష్యుని కృపచేతనైన దానమును, అనేకులను విస్తరించెను (రోమా 5:12-19) "కయప - ఒక మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట ప్రయోజనకరమని యూదులకు ఆలోచన చెప్పినవాడు (యోహాను 18:14).

పైన వ్రాయబడిన సంగతులలో ఒక మనుష్యుడు అని చెప్పుచున్నాడు. ఎందుకనగా "నీతిమంతుని కొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు మంచివాని కొరకు ఎవరైనా ఒకవేళ చనిపోవ తెగింపవచ్చును. (రోమా 5:7) కాని పాపుల కోసము ఒక నీతిమంతుడైన మనుష్యుడు చనిపోవడమే ఇక్కడ జరిగిన అద్భుతం. అంతెందుకు తాముకన్న పిల్లలే మంటల్లోనో, సుడి గుండంలోనో చిక్కుకొనిపోతే అనేకులైన స్వంత తల్లిదండ్రులు కూడా రక్షించండి అని అరుస్తారే తప్ప ధైర్యం చేసుకొని ఎంతమంది అందులోనికి దుముకుతారో ఒకసారి ఆలోచించండి. చెప్పడం సుళువేకాని చేసి చూపించడం ఎంతకష్టమో అది అనుభవిస్తేనే అర్థం అవుతుంది. నీలాంటి ఒక మనిషి నీపాపములను, శాపములను అతని మీద వేసుకొని నీ మరణశిక్షను అతడు అనుభవిస్తే నీవారందరికి ఎంత సంతోషమో లోకంలో ఎంత అద్భుతమో ఎంత ఆశ్చర్యమో ఆలోచించండి. అది ఎంతటి త్యాగమో చెప్పనశక్యము కానిది. ఇప్పుడు చెప్పండి సిలువ వేయబడిన క్రీస్తు నరుడా? దేవుడా! ఎందుకు ఆయనకు





సర్వాధికారం ఇయ్యబడినదో, ఎందుకు సిలువ వేయబడినాకనే క్రీస్తు అందరికి ప్రభువు కాగలిగాడో ఆలోచించండి. సిలువ వేయబడని క్రీస్తు కేవలం యూదులకు మాత్రమే రాజు. (మత్తయి2:1,2, యోహాను18:33-38,19:17-22) సిలువ వేయబడిన క్రీస్తు అందరికి ప్రభువు. రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు.

ఒక మనిషిని కాపాడడానికి దేవుడు అవతారమెత్తి చనిపోవడం గొప్పా? కేవలం ఒక మనిషి చనిపోవడం గొప్పా? యేసు దేవుడే అయితే ఆయన మరణించడంలో గొప్ప ఏముంది? ఈరోజుల్లో అనేకులు క్రీస్తులా ఉండండి. ఆయనను చూసి అయినా మనస్సు మార్చుకోండి అని చెబుతుంటే అనేకులు ఏమంటున్నారంటే ఆయన దేవుడు సార్, నేను మనిషిని ఆయనకు నాకు చాలా తేడా ఉంది ఆయనలా నేనెలా ఉండగలను బ్రదర్. ఆయనకేం తెలుసు మన కష్టాలు అనే వారే ఎక్కువ మంది ఉన్నారు. అందుకే యేసుక్రీస్తుకు కలిగిన మనస్సును మనం కలిగి ఉండలేకపోతున్నాం (ఫిలిప్పీ 2:5-11) యేసును ధరించలేక పోతున్నారు. ఇలా మనం అంటామని ముందే ఎరిగి దేవుడు సిలువ వేయబడిన క్రీస్తు కూడా మనలాంటి సామాన్యమైన నరుడే అని ఖచ్చితంగా చెబుతున్నాడు. ఆయనను, ఆయన సువార్తను మాత్రమే ప్రకటించమన్నాడు.

"ఏలయనగా ఆయన ఎంత మాత్రము దేవదూతల స్వభావమును ధరించుకొనక, అబ్రహాము సంతాన స్వభావమును ధరించుకొనియున్నాడు. కావున ప్రజల పాపమునకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరము, నమ్మకముగల ప్రధాన యాజకుడగు నిమిత్తము అన్ని విషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు కావలసి వచ్చెను. తాను శోధింపబడి శ్రమ పొందెను గనుక శోధింపబడు వారికి సహాయము చేయగలవాడైయున్నాడు. (హెబ్రీ 2:14-18).

"శరీరధారియై ఉన్న దినములలో మహారోధనముతోను, కన్నీళ్ళ తోనూ తన్ను మరణము నుండి రక్షింపగల వానికి ప్రార్థనలను, యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగియున్నందున ఆయన అంగీకరింపబడెను. ఆయన

కుమారుడైయుండియు తాను పొందిన శ్రమల వలన విధేయత నేర్చుకొనెను. తనకు విధేయులైన వారందరికి నిత్యరక్షణకు కారకుడాయెను (హెబ్రీ5:7-10)

ఇంత చక్కగా వివరణ ఇచ్చినా నేడు ముస్లిం సోదరులు క్రీస్తు సిలువ వేయబడలేదు. ఆయన జన్మ అద్భుతం, ఆయనొక గొప్ప ప్రవక్త అందుకే దేవుడాయనను అలాగే పరలోకం తీసుకెళ్ళిపోయాడు, సిలువలో మరణింపనివ్వలేదు. మళ్ళీ విశ్వవినాశనం రోజున వచ్చి జడ్జిమెంట్ చేస్తాడు అని చెబుతున్నారు. నేను చాలా మంది ముస్లిం సోదరులతో తర్కించినప్పుడు మేము సిలువ వేయబడని క్రీస్తుని ప్రకటిస్తున్నాం. ఆయన దేవుడు కాదు మనిషేకాని గొప్ప ప్రవక్త అంటున్నారు. ఆయన చావలేదు అనడానికి కారణం, నేటి క్రైస్తవులు బోధిస్తున్న తప్పుడు బోధే. అదేమిటంటే హనోకు, ఏలియాలు మరణించలేదు గదా! ఆ ప్రవక్తల కన్నా గొప్ప ప్రవక్త యేసుగదా! ఈయన ఎందుకు మరణిస్తాడు, సిలువలో మరణించలేదు, దేవుడే తప్పించి వారిని తీసుకెళ్ళినట్లే ఈయనను కూడా అలా పైకి లేపుకుపోయాడు అంటున్నారు. ఇలా అంటారనే కాబోలు మహమ్మద్ గారు రాకముందు అనగా ఇస్లాంకు 600 సం॥లకు ముందు నుండే పౌలు మొదటి శతాబ్దంనుండే సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటిస్తున్నాము అంటున్నాడు.

ఈరోజు చాలామంది ఈ వాక్యాన్ని మూల వాక్యంగా వ్రాసుకొన్నా ప్రవక్తల బోధలలోని కథలు, చరిత్రలు, దీవెనలు, ఆశీర్వాదాలు, స్వస్థతలు, ఇలా శరీర సంబంధమైన బోధలే చెబుతున్నారు. నిబంధన తేడాను, ఆజ్ఞలను - వాగ్ధానాలకున్న వ్యత్యాసాలను గమనించలేకపోతున్నారు. దేవుడు మొదటి మానవుడైన ఆదాముతో నేల నుండి తీయబడిన శరీరము తిరిగి నేలకు చేరి తీరాలి అనే ఆజ్ఞను అతిక్రమించడం ఎంతవరకు న్యాయమో ఆలోచించి, అక్రమాన్ని అరికట్టి తప్పుడు బోధను తలక్రిందులు చేద్దాం.





# 6. హనోకు, ఏలియాలు మరణించలేదా?

ఈ ప్రశ్న చూడగానే (వినగానే) అవును వాళ్ళు మరణించలేదు అని చెప్పే క్రైస్తవులే ఎక్కువమంది ఉన్నారు. అది వారు వారి బోధకుల ద్వారా వినిన బోధను బట్టే విశ్వసిస్తున్నారు, తప్ప బైబిల్‌ను జాగ్రత్తగా ధ్యానించినట్లుగా లేదు. గుడ్డి వాడు గుడ్డివాడికి త్రోవ చూపితే ఇద్దరు కలిసి గుంటలో పడ్డట్లుగా ఉంది వీరి స్థితి. మనుషులొక్కసారి మృతి పొందవలెనని నియమింపబడియున్నది (హెబ్రీ 9:27) మన్నయినది వెనుకటి వలెను మరలా భూమికి చేరును, ఆత్మదాని దయచేసిన దేవుని యొద్దకు మరలాపోవును. (ప్రసంగి 12:7) మరణమును రుచిచూడక బ్రతుకు నరుడెవరు (కీర్తన 89:48) పై వాక్యాల ఆధారంగా ఆలోచిస్తే ఇంతకు హనోకు, ఏలియాలు మనుష్యులా? కాదా, వారి శరీరం అందరి శరీరాలలాగా మంటివా? కాదా? మంటి శరీరాలను ధరించుకొన్న మనుష్యులైతే ఖచ్చితంగా చావాలి లేకుంటే దేవుడు అన్యాయస్థుడు, పక్షపాతి, అబద్ధికుడు అవుతాడు. బైబిల్ పరిశుద్ధాత్మ ప్రేరణతో దేవుని చేత వ్రాయించబడినది కానిది అవుతుంది, మరి వారు మరణించలేదని తప్పుడు బోధ ఎందుకొచ్చింది? ఎక్కడో, ఎప్పుడో, ఎవరో ఒకరి, మనో నేత్రములకు గుడ్డితనము కలిగినందున అనేకుల మనో నేత్రములకు కూడా గుడ్డితనము కలిగియున్నది. ఏనాటికైనా క్రీస్తు సువార్త ప్రకాశము ప్రకాశిస్తే వారి గుడ్డితనము పోతుందని దేవుడు ముందే చెప్పాడు గనుక మరోసారి క్రీస్తు యేసు వైపు చూద్దాం. (2కొరింథీ 4:1-6). సిలువ వేయబడిన క్రీస్తు బోధలోనికి వెళదాం.

“విశ్వాసమును బట్టి హనోకు మరణము చూడకుండునట్లు కొనిపోబడెను అతడు కొనిపోక మునుపు దేవునికి ఇష్టుడై ఉండెనని సాక్ష్యము పొందెను. కాగా దేవుడతనిని కొనిపోయెను. గనుక అతడు కనబడలేదు'' (హెబ్రీ 11:5, ఆది. 5:21-24).

ఈ మాటల్లో మరణము చూడకుండునట్లు అనే మాటను బట్టి హనోకు గారు మరణించలేదు అనే నిర్ణయానికొచ్చారు గాని తమ విశ్వాసాన్ని పరీక్షించుకోలేకపోతున్నారు. తాము విన్నదానిని జాగ్రత్తగా బైబిల్‌లో

చూడలేకపోతున్నారు (మార్కు 4:24). ఆయన మరణమును (ఆయన రుచి) చూడలేదా? లేక ఆయన మరణమును ఇతరులు చూడలేదా? ఒకసారి పౌలుగారు తిమోతికి వ్రాస్తూ నేను చెప్పుమాటలు ఆలోచించుకొనుము. అన్ని విషయములయందు ప్రభువు నీకు వివేకమునను(గహించును (2తిమోతి 2:7) అని చెప్పాడు. నేను ఆలోచించాను గనుకనే దేవుడు నాకిచ్చిన వివేకమును బట్టి వ్రాయుచున్నాను. హనోకు మరణాన్ని ఎవ్వరు చూడలేదు గనుక దానిని చూసిన లేక ఆయన తనవద్దకు రమ్మని పిలిచిన దేవుడే తన సాక్ష్యమును సరిగ్గానే వ్రాయించినాడని అర్థమగుచున్నది. హనోకు మరణించలేదు అంటే ముందు చెప్పిన మాటలు తప్పు అయితే బైబిల్ అంతా తప్పు అవుతుంది అని ఆలోచించాలి.

మరోసారి బైబిల్ అంతా చదివితే "మరణము చూడక బ్రతుకు నరుడెవడు? పాతాళము యొక్క వశము కాకుండా తన్నుతాను తప్పించుకొనగలవాడెవడు? (కీర్తన 89:48, 1సమూ. 2:6). దీనిని బట్టి ఆలోచిస్తే మరణాన్ని చూడకుండా బ్రదికిన నరుడెవడును ఈ లోకంలో లేడు గనుక హనోకు తన మరణాన్ని తాను చూశాడు. అయితే ఆయన మరణాన్ని ఆకాలములో ఉన్న ఆయన సహచరులు చూసి ఉండకపోవచ్చు. గనుక ఆయన ఎప్పటికి కనబడలేదు, అంటే దేవుని పనిలో సాగిపోయి. తన సమయము రాగానే ఎక్కడో, ఎవరికి కనిపించని ప్రదేశంలో మరణించి ఉండాలి. వాక్యప్రకారంగా ఆయన శవము మంటికి చేరే తీరాలి. దేవునికిష్టుడైన హనోకు అని ఉంది ఇష్టమైన వాడిని చంపుతాడా? అని అడిగితే యేసు అందరికన్నా ఇష్టుడు, ప్రియుడు, అద్వితీయుడు ఆయనే మరణించగా లేనిది హనోకు ఒక లెక్కా? ఆలాగుననే దేవుని ఇష్టానుసారుడైన దావీదు కూడా మరణించి తన పితరుల యొద్దకు చేర్చబడ్డారు. ఆయన శరీరం కుళ్ళిపోయి మట్టిలో కల్సిపోయింది. (అపో.కా. 2:29,30, 13:36,37) హనోకు మరణించలేదని తప్పుగా అర్థం చేసుకొన్న క్రైస్తవులు ప్రకటించిన దానిని బట్టి ముస్లింలు క్రీస్తు సిలువవేయబడలేదు అనడంలో తప్పులేదుగా మరి. హనోకు దేవునితో నడిచి పాపం చేయక పోయినా, దేవునికిష్టుడైనా ఖచ్చితంగా మరణించారు (రోమా 5:14).



అయినా హనోకు తర్వాత ఎన్నో సం॥ల తర్వాత వచ్చిన ప్రవక్తల ద్వారా అనగా సమూయేలు, కీర్తనాకారుడైన ఏతాను, ఆ తర్వాత 90వ కీర్తనలో మోషే ద్వారా 3వ వచనంలో నీవు నరులను మంటికి మార్చి మరలా తన యొద్దకు పిలుచుచున్నావు అనే విషయాన్ని గమనించలేకపోతున్నారు. ఒకవేళ ఎవరైనా దేవా నన్ను బ్రతికించు నీ వద్దకు రాను ఇక్కడే ఉంటాను అని ఏడ్చి, ఉపవాసముండి, ప్రార్థించి, గోజాడినా చంపి అయినా వారిని తన వద్దకు కొనిపోతాడు. నిజానికి మనుషులు చావడంలేదు దేవుడే మనుషులను చంపుతున్నాడు అని గ్రహిస్తేనే మంచిదని మనవి.

ఇక ఏలియాను గూర్చి పెద్దగా చెప్పనవసరం లేదనుకుంటా. ఆయన తన శిష్యుడైన ఎలీషాతో యొర్దాను దాటిన తర్వాత? ఇదిగో అగ్ని రథమును, అగ్ని గుఱ్ఱములను కనబడి వీరిద్దరిని వేరు చేసెను. అప్పుడు ఏలియా సుడిగాలి చేత ఆకాశమునకు ఆరోహణమాయెను." (2రాజులు 2:1-14) అగ్ని వలన దేహము కాలిపోతుంది, కాలినబూడిద ఎలాగైనా మంటికి చేరుతుంది గనుక ఆత్మదేవుని యొద్దకు పోయింది గనుకనే ఏలియా అతనికి మరలా కనబడలేదు. ఏలియా కాలంలో పైనుండి వచ్చిన అగ్ని అనేకులను కాల్చివేసింది అనే విషయము ఎవ్వరూ మరువకూడదు. కాబట్టి ఏలియా గూడా మరణించి పాతాళమునకు అనగా పరము అనగా మూడవ ఆకాశమునకు కొనిపోబడ్డాడు (1సమూ. 2:6, 2కొరింథీ 12:2,3) దేవుడు అవునంటే అవును కాదంటే కాదు అంటాడు కాబట్టి, మాట మార్చడు, అందుకే, పాపులైనా, నీతిమంతులైనా, దేవునికిష్టులైనా, ఎవరైనా సరే మరణము అందరికి సంప్రాప్తమవుతుంది. (రోమా 5:14) ఇదే సిలువ వేయబడిన క్రీస్తుబోధ. అనగా ఇదే సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించడమంటే. కాబట్టి హనోకు మరణించాడు, ఏలియా మరణించాడు. ఆదాము మొదలుకొని నేటి వరకు నరులుగా పుట్టిన అందరూ మరణిస్తున్నారు, మరణించి తీరాలి. ఆఖరికి యేసుక్రీస్తు వ్రాయబడిన ప్రకారమే ఆయనా మరణించి తీరాలి. కనుకనే మరణించాడు, తిరిగి లేచాడు కూడా. అటు తర్వాత క్రీస్తునందు నిద్రించిన (చనిపోయిన) ఆయన వారందరు కూడా తిరిగి ఆయనలాగే బ్రతికింపబడతారు (1కొరింథీ 15:20-23).

# 7. యేసుక్రీస్తు ప్రవక్తా? ఆ ప్రవక్త ఎవరు?

ప్రవక్త అనగా ప్రభువు (దేవుడు) తరుపున వక్త. దేవుని సంగతులను, మాటలను దేవుని ప్రజలకు మొదట ప్రకటించువాడు లేక దేవుని ప్రజలతో ఆయన మాటలు మాట్లాడే (వక్త) వారిని ప్రవక్త అంటారు. ఈ మాట కూడా కొందరికి ఇబ్బందికరంగా, కొందరికి ఆనందంగా ఉన్నా సత్యం చెప్పక తప్పదు. “పూర్వకాలమందు నానా సమయములలోను, నానావిధములు గాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాట్లాడిన దేవుడు, ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను” (హెబ్రీ 1:1,2) ఈ వాక్యమును బట్టి దేవుని కుమారుడైన క్రీస్తు కూడా ప్రవక్తేనని చెప్పవచ్చును. అయితే క్రీస్తు కూడా ఒక ప్రవక్త అని దేవుడు మోషే ద్వారా ఇశ్రాయేలీయుల కోసం ప్రవచింపచేసాడు. అనగా ప్రవక్త అయిన మోషే ఆ రోజుల్లో దేవుని తరుపున ఇశ్రాయేలీయులతో మాట్లాడేవాడు.

“దేవుడు మోషేతో వారి సహోదరులలో నుండి నీవంటి ప్రవక్తను వారి కొరకు పుట్టించెను, అతని నోట నా మాటలను ఉంచుదును. నేను అతనికి ఆజ్ఞాపించినవన్ని అతడు వారితో చెప్పును. అతడు నా నామమును చెప్పు మాటలను వినని వానిని, దానిని గూర్చి విచారణ చేసెదను” (ద్వితీ.18:16-19).

ఇశ్రాయేలు కుమారుడైన లేవి వంశములో నుండి పుట్టిన మోషేతో దేవుడు, వారి అనగా ఇశ్రాయేలీయుల సహోదరులు 12 గోత్రాలలోని వారి నుండి మాత్రమే మోషేలాంటి సాత్వికుడైన, నమ్మకమైన వాడిని ప్రవక్తగా పుట్టిస్తాను అని చెప్పాడు. దేవుడు అనగా క్యారెక్టర్ / లక్షణాలు కలిగినవాడు ఆయన గుణాన్ని (హృదయాలోచనలను) చూసేవాడు గనుక మోషేలాంటి గుణ లక్షణములు గల ప్రవక్త అని చెప్పాడు. అంతేకాని మోషే ఎందరు భార్యలను చేసుకొంటాడు, ఎన్ని సం॥లు బ్రతికాడు అలా బహుభార్యలను చేసుకొనే ప్రవక్త కాదన్నమాట. బైబిల్‌లో దేవుడు ఇస్సాకు సంతానమునే లెక్కించాడు గాని ఇష్మాయేలు సంతానాన్ని లెక్కించలేదు. ఇస్సాకుకు ఏశావు, యాకోబు, కుమారులైనా, ఏశావును వదిలివేసి యాకోబునే ఇశ్రాయేలుగా మార్చాడు దేవుడు.





ఇశ్రాయేలీయులలో ప్రవక్తలుండాలి కాని ఇష్మాయేలీయుల నుండి మరియు ఏశావు నుండి కూడా ప్రవక్తలు రాకూడదు అని దేవుని వాక్యము సెలవిచ్చింది. ఎందుకనగా బైబిల్ ప్రకారంగా అతడు ఇశ్రాయేలు దాసి కుమారుడు, కాని వారసుడు కాడు అతడు ఆశీర్వదించబడినవాడైనా అడవి గాడిద వంటివాడు (ఆదికాం. 16,17,21 అధ్యాయాలు) మాత్రమే.

కాని ఇప్పటి ఇస్లామిక్ వాదులు లేదా ఇష్మాయేలు సంతానం మాత్రం - మోషే ప్రవచించిన ప్రవక్త యేసుకాదు మహమ్మద్ ప్రవక్త గారు అని వాదించడం వింతల్లో వింత. ఇశ్రాయేలు వంశానికి చెందనివాడు బైబిల్‌లోని ప్రవక్తలు, చివరికి యేసు చెప్పినా ఆ దేవుని బోధను కాదన్నవాడు. ప్రపంచంలో దేవుని ఆఖరు, అతనే అత్యుత్తమ ప్రవక్త అనడమే నన్ను బాగా ఆలోచింపజేసింది. మరికొందరు ముస్లిం సోదరులు యేసు తర్వాత వస్తాడని చెప్పిన పరిశుద్ధాత్మ మరియు సత్యస్వరూపుడైన ఆదరణకర్త కూడా మహమ్మదేనని పుస్తకాలు వ్రాయడం కూడా ఆశ్చర్యంలో పడేసింది. పైగా వారు నేడు ప్రతి క్రైస్తవుడి ఇంటికి పనిగట్టుకొని తిరిగి కరపత్రాల ద్వారా పుస్తకాల ద్వారా బైబిల్‌లో తప్పులున్నాయి, మీ విశ్వాసం తప్పు, మా ఖురాన్ గ్రంథమే దేవుని అంతిమ గ్రంథం అని చెప్పడం బాగా బాధకు గురిచేసింది. ఏ క్రైస్తవుడు ఇంతవరకు ఖురాన్‌లో తప్పులున్నాయి అని బహిరంగంగా చెప్పలేదు, చెప్పడానికి భయపడుతున్నాడు. ఎందుకంటే శాంతికాముకులు, దేవునికి సంపూర్ణ విధేయులుగా చెప్పుకుంటున్న నేటి ముస్లింలలో అనేకులు, దేవునితత్వంతో, శాంతితో ఆలోచించక వారి ఖురాన్‌ను, మహమ్మద్ గారిని ఏ ఒక్కమాట అన్నా సహించక మరణ శిక్షలు విధిస్తారు. యెహోవా అల్లా దేవుడంటూనే బైబిల్ పవిత్రగ్రంథం అంటూనే యేసు దేవుని కుమారుడు కాడని, సిలువలో చనిపోలేదని దేవదూషణ చేస్తున్నారు. నేను కూడా ఖురాన్ తప్పు అనడం లేదు. మహమ్మద్ గారిని గూర్చి నా ఇష్ట ప్రకారంగా మాట్లాడడంలేదు. అనేకులు మీ బైబిల్‌లో మా ప్రవక్త గూర్చి ఏమని వ్రాసి ఉంది అని మరీ మరీ అడుగుతున్నారు గనుకనే బైబిల్‌లో వ్రాసి ఉన్నది చెబుతున్నాను తప్ప ఇది నా అభిప్రాయం కాదు.

వ్యక్తిగతం ఎవ్వరిని విమర్శింపరాదు ఎందుకంటే నేటి దేశ రాజ్యాంగప్రకారం ఒకరి విశ్వాసాన్ని తప్పు అనకూడదు. అలా అంటే 7 సం॥ల జైలు శిక్ష పడుతుంది. కనుకనే బైబిల్‌లో మోషే చెప్పిన ప్రక్త ఎవరో, బైబిల్ ప్రకారం వీరు చెబుతున్న ప్రవక్తను గూర్చి ఏమని వ్రాసి ఉన్నదో అది మాత్రమే వివరిస్తాను. ఆలోచించి నిర్ణయించుకోండి.

ఫిలిప్పు నతానియేలును కనుగొని - ధర్మశాస్త్రములో మోషెయు, ప్రవక్తలును ఎవరిని గూర్చి వ్రాసిరో ఆయననుకనుగొంటిమి ఆయన యోసేపు కుమారుడైన నజరేయుడగు యేసు అని అతనితో చెప్పెను. (యోహాను 1:45-49) "ఆ మనుషులు యేసు చేసిన సూచక క్రియను చూసి - నిజముగా ఈ లోకమునకు రాబోవు ప్రవక్త ఈయనే అనిరి (యోహాను 6:14).

"జన సమూహములో కొందరు ఈ మాటలు విని - నిజముగా ఈయన ఆ ప్రవక్తే అనిరి. (యోహాను 7:40-42).

అందరూ భయాక్రాంతులై మనలో (యూదులలో) గొప్ప ప్రవక్త బయలుదేరియున్నాడనియు, దేవుడు తన ప్రజలకు దర్శనము అనుగ్రహించి ఉన్నాడనియు దేవుని మహిమపరిచిరి" (లూకా 7:15-17) యేసు బ్రతికి ఉండి బోధిస్తున్న కాలంలోనే అనగా సిలువ వేయబడని క్రీస్తును గూర్చి ఆయన ఆ ప్రవక్తే అని గ్రహించి ఆయన సమకాలికులు లేదా బోధ విన్నవారు పలికిన సాక్ష్యాలు కొన్ని చూశారు. ఇప్పుడు మరణించి తిరిగి లేచి పరలోకానికి వెళ్ళేముందు తన శిష్యులతో స్వయంగా యేసే మాట్లాడిన మాటలు చూద్దాం. సిలువ వేయబడిన క్రీస్తు మాటలు "అంతట ఆయన మోషే ధర్మశాస్త్రములోను, ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడిన వన్నియు, నెరవేరవలెనని నేను మీ యొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను. (లూకా 24:44). అనగా మోషే ప్రవచనం క్రీస్తులో నెరవేరిందని క్రీస్తే స్వయంగా చెప్పాడు. క్రీస్తు తర్వాత అనగా ప్రవచనం నెరవేరిన తర్వాత సుమారు 600 సం॥రాలకు ఖురాన్‌లో మహమ్మద్ గారి ద్వారానే నెరవేరిందని చెప్పడం బైబిల్‌పై పూర్తిగా అవగాహన లేకపోవడమే తప్ప





మరేమి కాదు. పైగా బైబిల్ తప్పని చెప్పడం దేవదూషణ చేయడం తప్ప మరొకటి కాదు.

సిలువ వేయబడిన క్రీస్తును గూర్చి బహిరంగంగా ధైర్యంగా ప్రకటిస్తున్న అపొస్తలుడైన పేతురు గారి ప్రసంగాన్ని గమనిస్తే ఇశ్రాయేలీయులతో మాట్లాడుతూ "అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆదినుండి తన పరిశుద్ధ ప్రవక్తల నోట పలికించెను. మోషే ఇట్లనెను. ప్రభువైన దేవుడు నా వంటి ఒక ప్రవక్తను మీ సహోదరులలో నుండి మీ కొరకు పుట్టించును. ఆయన మీతో ఏమి చెప్పినను మీరాయన మాట వినవలెను. ఆ ప్రవక్త మాట విననివాడు ప్రజలలో ఉండకుండా సర్వనాశనమగుననెను. మరియు సమూయేలు మొదలుకొని ఎందరు ప్రవక్తలు ప్రవచించిరో వారందరు ఈ దినమును గూర్చి ప్రవచించిరి (అపొ.కా. 3:12,21,22-26). కాబట్టి ద్వితీయోపదేశ కాండంలో మోషే ప్రవచించిన ప్రవక్త యేసుక్రీస్తు మాత్రమే తప్ప మహమ్మద్‌గారు కాదని బైబిల్ ప్రకారంగా రుజువు అయింది. మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి కనానుకు నడిపిస్తే, యేసు మనలను భూలోకం నుండి పరలోకానికి నడిపిస్తున్నాడు.

ఇలా బైబిల్‌లో యేసు దేవుని కుమారుడని, మనుష్య కుమారుడని, మనిషి అని, ప్రవక్త అని, అపొస్తలుడని, దేవుని సేవకుడని, రాజులకు రాజు అని, ప్రభువులకు ప్రభువని, దావీదు కుమారుడని, జీవాధిపతి, గొఱ్ఱెపిల్ల అని ఎన్నో పేర్లతో పిలవబడి, ఎన్నో బాధ్యతలను నెరవేర్చాడు. అయితే నేటి ప్రజలు ఏదో ఒక్క దానిని మాత్రమే పట్టుకొని ఆయనను అర్థం చేసుకోలేకపోతున్నారు. ఉదాహరణకు నేను ఒక్కడినే ఎలా పిలువబడుతానో విని చదివి ఆలోచిస్తే బాగుంటుంది. నేను పనిచేసే ఫ్యాక్టరీలో ఇంజనీరును, క్రైస్తవ ప్రజలలో దేవుని సిద్ధాంతాన్ని (డాక్ట్రిన్) ప్రకటించే డాక్టర్‌ను, ఒకచోట సువార్తికుడను, మరోచోట పాస్టర్‌ను, నా పిల్లలకు తండ్రిని, నా తల్లిదండ్రులకు కుమారుడను, నా భార్యకు భర్తను, కొందరికి అన్నను, మరికొందరికి తమ్ముణ్ని, ఒకరికి బావను, మరొకరికి బావమరిదిని, కొందరికి అల్లుడిని ఇంకొందరికి మామను ఇలా నా ఈ చిన్న

జీవితంలో సందర్భాన్ని బట్టి ఎన్నో విధాలుగా, మరెన్నో పేర్లతో పిలువబడ్డప్పుడు మరి ఈ లోకాన్ని రక్షించిన మహానుభావుడు, మహోన్నతుడైన క్రీస్తును ఇంకా ఎంతో బాగా అర్థం చేసుకోవాలి గదా! కాబట్టి యేసు క్రీస్తు దేవుని సర్వస్వం అయివున్నాడు. (కొలస్సీ 1:15-22) కాని సర్వోన్నతతుడైన దేవుడు మాత్రం కాదు.

ఇకపోతే మరి కొందరు ఈ రోజుల్లో గొప్ప ప్రవక్తగా పిలువ బడుతూ, క్రీస్తు సువార్తను చెరుపుతున్న మహమ్మద్ ప్రవక్త గారిని గూర్చిన సంగతి ఏమిటి? అని ముస్లింలు, క్రైస్తవులు అడుగుతున్నారు ఈమధ్యనే మరికొందరు ముస్లిం సోదరులు యేసు తర్వాత వస్తాడన్న పరిశుద్ధాత్మ ఈయనే (మహమ్మదే), క్రీస్తు తర్వాత వచ్చిన ఆయన ప్రజలందరిని సర్వసత్యము, లోనికి నడిపించి, ఎంతో మందిని ఒప్పించి, నేటి మతాలన్నింటిలో అనగా క్రైస్తవ్యం తర్వాత ఇస్లామే రెండవ స్థానం పొందింది, త్వరలో క్రైస్తవ్యంలోని సంఖ్యను గూడా దాటుతుంది గనుక మా గ్రంథమే ఆఖరిదైన దేవుని గ్రంథం అని వాదిస్తున్నారు. ఎందుకంటే మోషే చెప్పిన ప్రవక్త యేసు అని మనం రుజువు చేసేసరికి గత్యంతరం లేక యేసు చెప్పిన ఆదరణకర్త బైబిల్ ప్రకారంగానే మహమ్మద్ అంటున్నారు. కాని అదే బైబిల్‌లో యేసు నేను మరణించి తిరిగి లేస్తానని చెప్పిన మాటలను నమ్మక రెండు నాలుకలతో మాట్లాడుతున్నారు. అయితే యేసు ఆదరణకర్తయైన పరిశుద్ధాత్మను గూర్చి బైబిల్‌లో చెప్పిన వాక్యాన్ని జాగ్రత్తగా ఆలోచిస్తే, ఆయన ఎవరో అర్థమైపోతుంది.

"యేసు నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడును ఉండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియైన ఆత్మను మీకు అనుగ్రహించును. లోకము ఆయనను చూడదు. ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు. మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతో కూడా నివసించును, మీలో ఉండును" (యోహాను 14:16,17). ఇక్కడ యేసు పంపిన వేరొక ఆదరణకర్త దేవుని 'ఆత్మ'యే కాని మనిషికాదు. దేవుడు కూడా మనిషి కాదు ఆత్మ. అయినా దేవుడిని మనం ఆయన అంటున్నాం కదా! అయితే పరిశుద్ధాత్మ కనపడడు ఎందుకంటే లోకమాయనను చూడదు మరియు ప్రతి





మనిషిలో ఈ లోకంలో ఎల్లప్పుడు (సదాకాలము) ఉంటాడు అని చెప్పాడు. మరి వీరి ప్రవక్త మనిషి, అందులో అందరికి కనిపించాడు చనిపోయాడు ఈయన బోధించినవన్నీ క్రీస్తు చెప్పిన మాటలు కూడా కావు. క్రీస్తుకు వ్యతిరేకమైన మాటలు చెప్పాడు. గనుక వీరు చెబుతున్న ప్రవక్త పరిశుద్ధాత్మ కాలేడు (యోహాను 16:7-15). బైబిల్‌ను వక్రీకరించి, ఖురాన్‌ను గూడా పూర్తిగా గ్రహించక లోకాశలను బట్టి క్రైస్తవులను తప్పుడు మార్గములోనికి తీసుకొని వెళ్ళడానికి ప్రయత్నిస్తున్న వారు అత్యవసరంగా తెలుసుకోవలసిన అసలు సంగతి వ్రాయుచున్నాను. కాబట్టి జాగ్రత్తగా ఆలోచించి చదవాలని అందరిని ప్రేమతో కోరుచున్నాను. నాటి నుండి నేటి వరకు అనేక ప్రజలకు అబద్ధమును చెప్పిన ఆ ప్రవక్తను గూర్చి బైబిల్ చెప్పిన వాస్తవాన్ని గూర్చి, పరిశీలించి పరిశోదిద్దాం. ఇష్టమైతే నమ్మండి లేదా వదిలి వేయండి. బలవంతం ఏమియు లేదు! దీనిపై వాదోపవాదాలకు కూడా ఏమాత్రము అవకాశం లేదు.

'అంతేకాదు, ఏ ప్రవక్తయు అహంకారము పూని, నేను చెప్పుమని తన కాజ్ఞాపించని మాటను నా నామమున చెప్పునో, ఇతర దేవతల నామమున చెప్పునో ఆ ప్రవక్తయు చావవలెను. మరియు ఏదో ఒక మాట యెహోవా చెప్పినది కాదని మేమెట్లు తెలిసికొనగలమని మీరనుకొనిన యెడల, ప్రవక్త యెహోవానామమున చెప్పినప్పుడు ఆ మాట జరుగకపోయిన యెడలను, ఎన్నడును నెరవేరకపోయిన యెడలను అది యెహోవా చెప్పిన మాటకాదు, ఆ ప్రవక్త అహంకారము చేతనే దాని చెప్పెను గనుక దానికి భయపడవద్దు." (ద్వితియో. 18:20-22).

మోషే గారు ఎక్కడైతే యేసుక్రీస్తు నాలాంటి ప్రవక్తగా రాబోతున్నాడు అని ప్రవచించాడో, దాని వెంటనే ఆయనకు వ్యతిరేకంగా అహంకారముతో యెహోవా నామమునే అబద్దాలు చెప్పే ప్రవక్తను గూర్చి కూడా చెప్పాడు దేవుడైన యెహోవా ఆనాటికి, నేటికి ముస్లిం సోదరులు నమ్మిన ఆ ప్రవక్త తమ పవిత్రగ్రంథమును గాబ్రియేలు (జిబ్రీలు) అనే దేవదూత చెబితే ఒక గుహలో ఉండి దేవుని సందేశంగానే వ్రాశాను అని చెప్పాడు. బైబిల్‌లో చెప్పిన పేర్లను వారి

భాషకనుగుణంగా మార్చి వ్రాశాడు గాని బైబిల్‌లో లేనివి వాస్తవానికి దగ్గరున్నటువంటి కొత్త సంగతులను ఏమీ వ్రాయలేదు. అందులో ఉన్న కొత్త సంగతులన్నీ ఆయన ఊహించి, కల్పించిన, అవాస్తవాలు ఎందుకంటే బైబిల్‌కు వ్యతిరేకమైనవి మరియు ఎప్పుడు జరుగనివి సాతాను సంగతులు చాలా ఉన్నాయని అనేక మంది ముస్లింలే ఖురాన్‌ను వ్యతిరేకిస్తున్నారు. అయితే శాంతికాముకులుగా చెప్పుకొంటున్న ఆ మత పెద్దలు, ఖురాన్ ప్రకారంగా వారిని కొట్టి చంపమంటున్నారు.

ఆ ప్రవక్త యొక్క మొదటి భార్య యూదురాలు కనుక ఆమె వద్ద పాత నిబంధన గ్రంథం తప్పకుండా ఉండి ఉంటుంది కావున దానిని చదివి కొద్ది మార్పులు చేసి దానినే మరో దైవగ్రంథంగా ప్రకటించాడు. అయితే ఆయన యూదులు, ఇశ్రాయేలీయుల మీదున్న వ్యక్తిగత ద్వేషంతో ఆనాటి పరిస్థితులనాధారం చేసుకొని నూతన నిబంధనను నమ్మలేదు. ఈ ప్రవక్తను గూర్చి పరిశుద్ధాత్మ ముందుగానే ఎరిగినవాడై పౌలుగారి ద్వారా సుమారు 600 సంవత్సరాల ముందే తన ప్రజలను ప్రవచనం ద్వారా హెచ్చరించాడు. ఈ వాక్యం చదివిన నాకెంతో ఆశ్చర్యం, ఆనందం కల్గినది. ఇప్పటికైనా ముస్లిం సోదరులు క్రైస్తవుల కళ్ళు తెరిపించాలనే ప్రయత్నం మానుకొని వారి కళ్ళు తెరుచుకొని సర్వేశ్వరుడు, సబ్‌కామాలిక్, ఊపర్‌వాలా, ప్రభువైన దేవుడు (అల్లాహో అక్బర్)ని సరియైన రీతిలో కనుగొని ఆరాధిస్తే మంచిదని నామనవి. వారి వితండ వాదం విని, క్రైస్తవులెవరు త్వరగా ఆ భిన్నమైన సువార్త తట్టుకు తిరుగకూడదని నా ప్రయత్నం, ఇకముందు ముస్లిం సోదరులు బైబిలు తప్పని క్రైస్తవుల విశ్వాసం తప్పని చెప్పకూడదనే ఆలోచనతోనే ఈ వాస్తవాన్ని బయటకు తీశాను తప్ప ఖురాన్, మహమ్మద్ గారిపై నాకు వ్యక్తిగతంగా ఏ ద్వేషము లేదని మరోసారి వ్రాయుచున్నాను. ముస్లిం సోదరులు చేస్తున్న కువిమర్శలకు, దుష్ప్రచారానికి సమాధానంగా మాత్రమే ఈ విషయాన్ని వ్రాయుచున్నాను.

"మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల



అతడు శాపగ్రస్తుడు అవును గాక! మేమిదివరకు చెప్పిన ప్రకారము ఇప్పుడును మరలా చెప్పుచున్నాను. మీరు అంగీకరించిన సువార్తగాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక" (గలతీ1:8-9). అపోస్తలులు, పౌలుగారు ధృఢముగా, ధైర్యంగా ప్రకటించిన సువార్త ఏదనగా, లేఖనముల ప్రకారం మన పాపముల నిమిత్తం క్రీస్తు సిలువ వేయబడ్డాడని, సిలువలో మరణించి సమాది చేయబడి తిరిగి లేఖనముల ప్రకారము మూడవ దినాన లేచాడని (1కొరింథీ 15:1-3) వీరు ఈ సువార్తను మొదటి శతాబ్ధములోనే ప్రకటించి, అనేకులకు రుజువులు చూపించి, నమ్మించి, ఆ సువార్తను స్థిరపరచారు. అయితే అప్పటికి కొందరు నమ్మిరి, కొందరు నమ్మకపోయారు (అపో.కా. 28:23-31). నమ్మని యూదుల వాదనను ఆధారం చేసుకొని, అపోస్తలుల బోధను ఈ ప్రవక్తగారు తిరస్కరించినట్లుగా అర్థమగుచున్నది.

బైబిల్‌లోని, సువార్తలు - పత్రికలు వ్రాయబడిన తర్వాత సుమారు ఆరు శతాబ్దాల అనంతరం ఇశ్రాయేలీయుడు కాని ఈయన ప్రవక్త అని పేరు పెట్టుకొని క్రీస్తు సువార్తను చెరుపగోరి (క్రీస్తు సిలువవేయబడలేదని) పరలోకం నుండి గాబ్రియేలు దేవదూత వచ్చి చెబితేనే ఈ గ్రంథం వ్రాసానని చెప్పాడు. దేవదూత చెబితే వ్రాసినవాడు శాపగ్రస్తుడవుతాడు అని అతనికి ముందే దేవుడు అపోస్తలుల ద్వారా హెచ్చరించాడు. సువార్తలు, పత్రికలు కూడా దేవుడే వ్రాయించాడు, వాటిని నమ్మితేనే పరలోకం చేరుతాం అనే విషయాన్ని ఆయన అర్థం చేసుకోలేదని, కనీసం గలతీ పత్రిక చదివినా దేవదూత (జిబ్రీలు) చెబుతేనే ఈ గ్రంథం వ్రాశాను అని చెప్పేవాడు కాదేమో కాని ఇప్పటికే జరుగాల్సిన అనర్థం చాలా జరిగిపోయింది. ఇకనైనా సత్యము అందరు గ్రహించాలనేది నా ఆశయం. దేవుడు చెప్పనిది, తనే స్వంతంగా అనగా అహంకారముతో అబద్ధాన్ని చెప్పాడని చెప్పవచ్చు. ఇప్పుడు శాపగ్రస్తుడును, అబద్ధాన్ని చెప్పికొన్ని కోట్ల మందిని నిత్యాగ్ని దండనలోనికి నడిపిస్తున్న అతనికి స్థలము ఎక్కడుందో ఒకసారి బైబిల్‌ను అడిగితే అద్భుతంగా చెబుతోంది. తీయండి మీ చేతుల్లో ఉన్న బైబిల్‌లోని ప్రకటన గ్రంథాన్ని. ఈ గ్రంథం యేసు యొక్క ప్రియ శిష్యుడు సిలువ వద్ద సాక్షిగా

నిలబడి, ప్రభువు యొక్క తల్లిని, తన తల్లిగా స్వీకరించిన యోహాను గారు.

“వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములు గల గుండములో పడవేయబడెను. అచ్చట ఆ క్రూరమృగమును, అబద్ధ ప్రవక్తయు ఉన్నారు. వారు యుగయుగములు రాత్రింబగళ్ళు బాధింపబడుదురు. (ప్రకటన 20:10) జరుగబోయే సంగతులను రూపకాలంకారముగా లేక దర్శన రీతిగా చెబుతూ ఆ అబద్ధ ప్రవక్త అగ్ని గుండములో పడవేయబడి యుగ యుగములు బాధింపబడుతాడు అని వ్రాసాడు. సాతాను చేసిన మోసంలోపడి దేవునికి సేవచేస్తున్నాననే నమ్మకంతో పరిశుద్ధుల శిబిరాన్ని అనగా క్రీస్తు స్వరక్తమిచ్చి సంపాదించిన సార్వత్రిక సంఘాన్ని ప్రపంచం నలుమూలల నుండి ముట్టడించే ప్రయత్నం చేసిన, ఇప్పటికి ఆయన శిష్యుల ద్వారా చేయిస్తున్నటువంటి ఈ ప్రవక్త ఇశ్రాయేలీయుడు ఎంత మాత్రము కాదు. ప్రభువు తరుపున మాట్లాడిన ప్రవక్తలందరూ ఇశ్రాయేలీయులే యూదులే. మోషే మొదలుకొని, అపోస్తలుడైన యోహాను వరకు (ఆదికాండం నుండి ప్రకటన వరకు) బైబిల్‌లోని ప్రవచనాలను పరిశుద్ధాత్మ చేత పలికి, వ్రాసిన వారంతా ఇశ్రాయేలీయులు, యూదులే (1పేతురు 1:16-21). క్రీస్తు, పౌలుగారు కూడా ఇశ్రాయేలీయులేనని మరువవద్దు, బైబిల్ ప్రకారంగా ఇశ్రాయేలీయులు తప్ప మరొకరు ప్రవచింపకూడదు, ప్రవక్త అని పిలిపించుకోకూడదు. అలా పిలువబడ్డవారు అబద్ధ ప్రవక్తలు కాగలరు. (యోవేలు 2:28, రోమ పత్రిక 3:1,2).

కాబట్టి బైబిల్ ఎప్పుడు సంపూర్ణమైన సర్వసత్యగ్రంథమైనదో (2తిమోతి 1:15, 1కొరింథీ 13:8-10) ఆ తర్వాత ప్రవచనాలు, ప్రవక్తలు ఉండకూడదు. నాటి నుండి నేటి వరకు మన భారతదేశములోని వారు కాని మన దేశంలోని వారైనా అన్యులే కనుక వారు ఎప్పుడు క్రైస్తవులైనాక కూడా ప్రవచించకూడదు. బైబిల్ (వాక్యము) సంపూర్ణముగా ప్రకటింపబడి (రోమా 15:4-21, అపో.కా. 20:18-32, హెబ్రీ 2:2-4) స్థిరపరచబడిన తర్వాత క్రైస్తవుడిగా మారినా ఇప్పటికి మారక అలాగే ఉండిన యూదులు కూడా ప్రవచింపకూడదు, ప్రవక్తలుగా, అపోస్తలులు పిలిపించుకోగూడదు. ఆ బిరుదులు తగిలించుకోకూడదు ఇదే సిలువ వేయబడిన





క్రీస్తు బోధకు, మామూలు బోధకు ఉన్నతేడా! ప్రవచింపబడిన దానిని నమ్మి ప్రకటించేవారే క్రైస్తవులు. కావున నేటి క్రైస్తవులు కూడా ప్రవచించకూడదు. ప్రవక్త అని పెట్టుకోకూడదు కేవలము ప్రకటించుకుంటూ వెళ్ళిపోవాలి. మరి ఈరోజు ప్రపంచానికి గొప్ప ప్రవక్తగా ప్రచారం చేయబడి కోట్లాది మందితో ఆరాధింపబడి అనేకులను అగ్నిగుండములోనికి నడిపించిన, నడిపిస్తున్న ఈ ప్రవక్త సిలువవేయబడిన క్రీస్తు బోధ ప్రకారంగా మరేమవుతారో ఆలోచించుకొని, మీరే గ్రహించు కోగలరు. ఇది దేవుని సర్వసత్యములోని మాట. దేవుని గ్రంథ ప్రజలైన క్రైస్తవులను, వారిని నడిపించిన నాయకున్ని గూర్చి వ్రాయించిన దేవుడు, ఆ తర్వాత అతి పెద్ద సంఖ్య (సుమారు 150 కోట్ల)ను వారిని నడిపించిన నాయకున్ని గూర్చి కూడా తన గ్రంథంలో వ్రాయించాడనే సంగతిని, అంతిమ దైవగ్రంథ ప్రజలు కూడా ఒకసారి ఆలోచించుకోవాలి. అర్థంగాకపోతే గ్రంథ ప్రజలను గూర్చిన సాక్ష్యం మళ్ళీమళ్ళీ చదవండి. సిలువ వేయబడని క్రీస్తును ప్రకటించేవారికందరికి (క్రైస్తవులకు కూడా) అగ్ని గుండమే దిక్కు. ఇది సిలువ వేయబడిన క్రీస్తు బోధ. అనగా క్రీస్తు సిలువ వేయబడి సమాధి చేయబడి మూడవ దినాన తిరిగి లేచి పరలోకానికి వెళ్ళిన తర్వాత అపోస్తలులు బోధించిన క్రీస్తు బోధ. దీనినే మనం ఖచ్చితంగా ఒప్పుకొని, పాటించవలసిన మార్గము సుమా! ఈ సువార్త వలననే ప్రపంచంలోని ప్రతి వారికి తీర్పు జరుగుతుంది అని మరి మరీ గుర్తు చేయుచున్నాను (రోమా 2:11-16, 16:25-27, 1పేతురు 3:14-18).

# 8. క్రీస్తు ఇండియాకు రాలేదు

ఈ విషయం మీద నాటి నుండి నేటికి ప్రపంచంలోని క్రైస్తవులు - క్రైస్తవేతరుల మధ్య నిరంతరం పరిశోధనలు, చర్చలు జరుగుతున్నాయి. అప్పుడప్పుడు దిన పత్రికలలో, మాస పత్రికలలో ఈ విషయంపై వార్తలు వస్తున్నాయి. కొందరు ఈ అంశంమీదనే పుస్తకాలమీద పుస్తకాలు వ్రాసి అనేకులను అపనమ్మకాలలోనికి నడిపించి వారి బలహీనతలను సొమ్ము చేసుకొనుచున్నారు. నేటి క్రైస్తవులలో అనేకమంది క్రీస్తు ఇండియా వస్తే ఏంది? రాకపోతే ఏముంది? మనకెందుకు అని అంటున్నారు. కొందరు ఇండియా వచ్చాడంటే మనకే మంచిదిగదా అని సంబర పడిపోతున్నారు. ఈ విషయం మీద నేను 1994 మే 9వతేదిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న యస్.పి.జి. చర్చిలో ఒక రోజు బహిరంగపోటీ / సభ / ప్రజాకోర్టును నిర్వహించాను. క్రీస్తు 13వ ఏట యెరూషలేము వదిలి ఎద్దుల బండిమీద ఇండియాకు వచ్చి ఇక్కడ బౌద్ధ సన్యాసుల వద్ద యోగం వల్ల విద్యలు నేర్చుకొని 30వ ఏట తిరిగి యెరూషలేము వెళ్ళి అక్కడ అద్భుతాలు చేశాడు అని హైదరాబాద్ యోగమిత్రమండలికి చెందిన డా॥ వేదవ్యాస్, ఐ.ఏ.యస్., పి.హెచ్.డి. గారు తన కలియుగాంతం - కాలజ్ఞానం అనే పుస్తకంలో వ్రాశాడు. అది తప్పని దాంట్లో వ్రాసిన దానిని రుజువు చేయుటకు బహిరంగ చర్చకు రమ్మని ఆహ్వానిస్తే వేదవ్యాస్ గారు రాలేదు, భయపడి పోటీకి రానందున ఒప్పంద ప్రకారంగా ఓడిపోయాడని ప్రకటించి క్రీస్తు ఇండియాకు వచ్చాడనే మాటలను తన పుస్తకంలో నుండి తొలగించమని చెప్పడం జరిగింది. ఆ తర్వాత ఆయన వ్రాసిన కాలజ్ఞానం తప్పని 1999 డిసెంబరు 31నాడు సృష్టి నాశనం కాలేదని తెలిసి ఇక ఆయన చెప్పేవన్నీ అబద్ధాలేనని వదిలివేయడం జరిగింది. ఆ సం॥లోనే మహారాష్ట్రలోని బి.జె.పి. / శివసేన సంకీర్ణ ప్రభుత్వం కూడా ఆనాటి 10వ తరగతి సాంఘీక శాస్త్రం పాఠ్యపుస్తకంలో ఇదే విషయాన్ని వ్రాయించి, పాఠంగా చెప్పడానికి ప్రయత్నించారు. అయితే క్రైస్తవులు వ్యతిరేకించి ధర్నాలు చేయడంవల్ల క్రీస్తు ఇండియా వచ్చాడనే విషయాన్ని తొలగించారు.





మేం ఈ బహిరంగ చర్చ పెట్టినప్పుడు మన క్రైస్తవులే చాలామంది నన్ను వ్యతిరేకించారు. క్రీస్తు ఇండియాకొచ్చాడని ఒకవేళ మనం నమ్మితే మన విశ్వాసం మరియు బైబిల్ తప్పు అని ఒప్పుకొన్నట్లు అవుతుంది. యేసు ధర్మశాస్త్రాన్ని నెరవేర్చి కొట్టివేయలేదని, దేవుని కుమారుడు కాదని ఒప్పుకొన్నట్లే అవుతుంది. అందుకే బైబిల్ ''సువార్త, విశ్వాస పక్షములో వాదించుట యుందును, దానిని స్థిరపరచుటయందు మీరందరు ఈ కృపలో నాతో కూడా పాలివారైయున్నారు గనుక మిమ్మును నా హృదయంలో చేర్చుకొనుచున్నాను. (ఫిలిప్పీ 1:7), సువార్త, విశ్వాసము విషయంలో మనం అనేకులతో అవసరమైన చోట వాదించవచ్చు లేక మన నిరీక్షణ తప్పని ప్రశ్న / హేతువు / అనుమానించిన వారికి సమాధానం చెప్పవచ్చునని (1పేతురు 3:15,16) అని బైబిల్‌లోని సిలువ వేయబడిన క్రీస్తు బోధ చెబుతుందని మరచిపోయాం. పోటీలు (సవాళ్ళు) మాత్రం చెయ్యకూడదు, కావాలని చర్చించకూడదు ఎందుకంటే ఫలితం రాదు.

ఆ పోటీకి / చర్చకు రాక ఓడిపోయినా, మళ్ళీ 'ఇండియాలో జీసస్' అనే పేరుతో మరో పుస్తకం విడుదల చేశాడు డా॥ వేదవ్యాస్. ఇందులో ఆ పుస్తకం వెల, దాని రచయిత చిరునామా, ముద్రించిన ప్రెస్ చిరునామా, పబ్లిషర్స్ అడ్రస్ లాంటివేమి వేయకుండా దొంగతనమైన బోధచేశాడు. ఇందులో కూడా సిలువలో యేసు చనిపోలేదు, కొనప్రాణంతో వుండగా ఆయన శిష్యులు సిలువలోనుండి దించి బాగుచేయగా పారిపోయి మళ్ళీ ఇండియా వచ్చి కాశ్మీర్‌లో చనిపోయాడు, అతని సమాధి ఇక్కడే (కాశ్మీర్‌లో) ఉందని, చరిత్ర తెలియని చరిత్రకారులు వ్రాసిన అబద్ధాలు కొన్నింటిని వ్రాశాడు. ఇంకా 2004 నవంబర్‌లో విజయవిహారం అనే మాసపత్రిక ఇదే విషయాన్ని ప్రచురించింది. అందుకే మళ్ళీ నేను 2005 మార్చి 8వ తేదీన "సిలువ వేయబడిన క్రీస్తు" అని ఒక రోజు బైబిల్ రీసెర్చ్ సెమినార్ హైదరాబాద్‌లోని మా ఇనిస్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజీలో వందలాది మంది జనుల మధ్య సత్యాన్ని ప్రకటించి ఈ అజ్ఞానుల నోరు మూసుకోండని చెప్పడం జరిగింది. డా॥ వేదవ్యాస్ అనే అజ్ఞాని వ్రాసిన దాంట్లో యేసు తన 13వ యేట నుండి 30వ యేడు వరకు ఎక్కడున్నాడో బైబిల్‌లో వ్రాయబడలేదు. ఇది క్రైస్తవ పండితులనడిగినా ఎవరూ చెప్పటంలేదు. కాబట్టి హిమాలయాల్లో దొరికిన యోగి ఈశా అనే రహస్య తాళపత్ర గ్రంథంలో

మాత్రమే ఈ విషయం ఉన్నది. అదే నిజం, అది రష్యా చరిత్రకారుడు "నోట్‌విచ్"కి దొరికింది అని వ్రాశాడు. ఇది ప్రపంచానికి ఒక సంచలనమైన వార్త. క్రైస్తవులకు బాంబులాంటి వార్త అని వ్రాసాడు.

ఇదే అజ్ఞాని మరో చోట యేసు సమకాలికులు అనే పదం వాడుతూ జస్టిస్ టైబేరి యస్, పాంటియస్, ఫిలో జుడీరియస్ మరియు జో ఫఫీస్ అనే వాడి జీవిత చరిత్ర గ్రంథములో కూడా జీసస్ అనే వ్యక్తి అనేవాడు చరిత్ర ప్రకారంగా ఆనాడు పుట్టనే లేదు, ఆ కాలంలో ఆ దేశంలో జీవించిన దాఖలానేలేవు. అసలు సువార్తలు, జీసస్‌ని గూర్చిన మాటలన్నీ కల్పిత గాథలు అని వ్రాశారు అని అంటాడు మరోవైపు వేదాల్లోను పురాణాల్లోను యేసును గూర్చి ఉంది. ఇంకా ఖురాన్‌లో కూడా క్రీస్తును గూర్చి ఆయన పుట్టుకను గూర్చి ఉంది అంటాడు. ఒక వైపు జీసస్ పుట్టాడు, ఆయన జాతకం చక్రం ఇదీ అంటాడు, పారిపోయి ఇండియాకు వచ్చాడు అంటాడు. మరోవైపు చరిత్రకారులు అసలా యేసు అనే వ్యక్తి కల్పితం అన్నారు అంటాడు. ఇలానే ఇతని రెండు నాల్కల ధోరణి చాలా విచిత్రంగా ఉంది. తను వ్రాసిన వాటినే అడుగడుగునా తనే ఖండిస్తూ వ్రాసాడు. ఇలాంటి పిచ్చివాడికి డాక్టరేట్ ఇచ్చినవాడు ఇంకెంత మూర్ఖుడో. ఇండియాలో జీసస్ అనే అడ్రస్‌లేని పుస్తకంలో ఇలా ఎన్నో అబద్ధాలు అతికించడానికి ప్రయత్నించాడు.

మరోచోట జీసస్ వివాహితుడు అతనికి మగ్దలేనే మరియకు పెళ్ళయిందని సాక్ష్యం చూపించాడు. సిలువలో చనిపోకముందే కొన ఊపిరితో సమాధిలో పెట్టబడి, శిష్యులచేత తప్పించబడి, గాయాలు మానిపోయాక ఇండియాకొచ్చి మళ్ళీ యోగిలాగానే బ్రతికి కాశ్మీర్‌లో వాళ్ళమ్మ మేరితోపాటు బ్రతికినాడు. వాళ్ళమ్మ సమాధి, క్రీస్తు సమాధి కూడా కాశ్మీర్‌లో ఉందని ఫొటోతో సహా ప్రింట్ చేశాడు. మరి ఆయన భార్య, బిడ్డల సంగతులు, వారి సమాధులు సంగతేమిటో చెప్పలేదు మరియు ఇప్పటికి జెరుసలేంలో ఉన్న క్రీస్తు సమాధి యొక్క సంగతిని గూర్చి అసలు మాట్లాడలేదు. విల్ డ్యురాంట్, మేడమ్ బ్లావెస్కి లాంటి ప్రపంచ ప్రఖ్యాత చరిత్రకారులు జీసస్ కల్పిత వ్యక్తి అని ఖచ్చితంగా వ్రాశారు అంటాడు. ఆయన సిలువ వేయబడ్డప్పుడు ప్రత్యక్షసాక్షి వ్రాసిన ప్యాపిరస్ అనే లేఖ దొరికింది అంటాడు. ఇంతకీ ఏదిరైటు. ఇలాంటి ఎన్నో అబద్ధాలు గల ఆ అడ్రస్ లేని





పుస్తకం గూర్చి అసలు పట్టించుకోవద్దు అనుకొంటే మరొకడు పత్రిక వ్రాస్తాడు. మరొకడు ద డావిన్సీకోడ్ అనే నవల వ్రాస్తాడు మరొకడు దాన్ని సినిమా తీస్తాడు. ఇలాంటి అబద్ధాలను ఎంతోమంది అమాయకులైన హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులు గుడ్డిగా నమ్మి అనవసరంగా క్రీస్తు విరోధులై నరకాగ్ని పాలవుతున్నారు.

ఇలా క్రీస్తు సిలువ వేయబడ లేదనే అసత్యాన్ని నమ్మించడానికి ముస్లిం సోదరులు కూడా ప్రయాసపడుతున్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా సత్యము నడ్డగించలేరు కాని నాతరంలోని అనేకమంది క్రైస్తవ సోదరులను మోసపోకుండా ఉంచాలనేదే నా ప్రయత్నం మరియు దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు ఈ సంగతి వ్రాయుచున్నాను.

క్రీస్తు 13వ ఏట నుండి 30వ యేడు వరకు ఎక్కడ జీవించాడో బైబిల్‌లో వ్రాయబడలేదు అన్న అబద్ధానికి మాత్రమే ఇందులో సమాధానం బైబిల్ ప్రకారంగానే చెప్పదల్చుకొన్నాను. ఇంతరవకున్న క్రైస్తవ పండితులు చెప్పలేని ఒక అద్భుతమైన ప్రశ్నకు సమాధానం కూడా చెప్పచున్నాను జాగ్రత్తగా ఆలోచించండి. అదేనండి యేసు 30వ సం॥నకు బాప్తిస్మం తీసుకోకుండా ఎందుకు ఆగాడు?

యేసుప్రభువు 12వ యేట తన తల్లిదండ్రులతో యెరూషలేములోని దేవాలయములోనికి పస్కా పండుగ నాచరించుటకు వచ్చి, దేవాలయములో బోధకుల బోధనువిని వారిని ప్రశ్నిస్తున్నాడు. ఈ సంగతిని మరచిపోయి వారి ఊరికోసం ముందుకెళ్ళిన ఆయన తల్లిదండ్రులు తమ కుమారుడు రావడం లేదని తెలుసుకొని యెరూషలేమునకు తిరిగి వచ్చి ఆయనను, వారి ఊరికి తమతో వెంటబెట్టుకొని వెళ్ళారు. "అంతట వారు ఆయనతో కూడా బయలుదేరి నజరేతునకు వచ్చి ఆయన వారికిలోబడియుండెను. ఆయన తల్లి ఈ సంగతులన్నింటిని తన హృదయంలో భద్రము చేసుకొనెను. యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయ యందును, మనుషుల దయయందును వర్ధిల్లుచుండెను. (లూకా 2:41, 51-52).

పైవాక్యాలలో స్పష్టముగా యేసు ప్రభువు తన 12వ యేట ఇండియాకు రాకుండా తమ తల్లి తండ్రితో కలసి వారి స్వంత ఊరైన నజరేతుకు వెళ్ళిపోయి

అక్కడ మనుష్యుల దయయందును, జ్ఞానమందును, దేవుని దయయందును వర్ధిల్లుచుండెను. అనగా పెరుగుతున్నాడు అని వ్రాయబడినది. అందులో ముఖ్యంగా తమ తల్లిదండ్రులకు లోబడియుండెను అనే అతిప్రాముఖ్యమైన విషయాన్ని వ్రాయించాడు దేవుడు. యేసుక్రీస్తు దావీదు వంశస్తుడు అనగా యూదాగోత్రానికి చెందిన ఇశ్రాయేలీయుడు. ప్రతి యూదుడు ధర్మశాస్త్రాన్ని నెరవేర్చాలనేది ఆజ్ఞ. యేసు బోధ ప్రారంభించినపుడు "నేను ధర్మశాస్త్రమును నెరవేర్చుటకే వచ్చాను".. (మత్తయి 5:17) అని అన్నాడు. అలా ధర్మశాస్త్రములో ముఖ్యమైనది, ప్రధానమైన ఆజ్ఞను నెరవేర్చాడు. అదేదనగా "పిల్లలారా, ప్రభువు నందు మీ తల్లిదండ్రులకు విధేయులైయుండుడి ఇది ధర్మమే" నీకు మేలు కలుగునట్లు నీ తండ్రిని, తల్లిని సన్మానింపుము, అప్పుడు నీవు భూమిమీద దీర్ఘాయుష్మంతుడవగుదువు." ఇది వాగ్దానముతో కూడిన ఆజ్ఞలలో మొదటిది" (ఎఫెసి 6:1-3, నిర్గమ 20:12, ద్వితీయోప 5:16).

ఈనాడు ఆయన భూమి మీద లేకపోయినా ఆయన పేరు ప్రతి దేశములోను, ప్రతి హృదయములోను మారుమ్రోగుతూ, నిత్యము జీవించి, దీర్ఘాయుష్మంతుడై ఉన్నాడంటే కారణం అదే. కన్నవారిని వదలి ఖండాంతర దేశాలకు పారిపోయిన వారు దౌర్భాగ్యులవుతారు తప్ప చిరంజీవులు కాలేరు అని అంటారు పెద్దలు. పైగా మనుష్యల దయను పొందటం ఎంత కష్టమో ఒకసారి ఆలోచించండి. ఈ మనుష్యులు ఒకడు ఎక్కువగా మాట్లాడితే కిలాడి అంటారు. తక్కువగా మాట్లాడితే మూగీ, గర్విష్టుడు అంటారు. కాని ఎన్నడు సంతోషంతో మెచ్చుకోరుగదా! ఇది ఆయన స్వంత రక్షణకు; జీవితానికి సంబంధించినదే కాని, దేవుని పనికి, మనుష్యుల రక్షణకు కావాల్సిన పనికాదు గనుక ఆ మధ్య అనగా 12వ ఏడు నుండి 30వ ఏట వరకున్న కాలంలో ఆయన చేసిన పనులను గూర్చి దేవుడు వివరంగా బైబిల్‌లో వ్రాయించలేదు. కాని ఎక్కడ, ఎలా బ్రతికి వర్ధిల్లాడో అనగా ఎదిగాడో వివరంగా వ్రాశాడు. మరియు దేవుని పని చేయడానికి ముందు నీతి యావత్తు అలా జరుగడానికి సూచనగా బాప్తిస్మం తీసుకొని వెంటనే అనగా తన 30వ ఏట బోధ ప్రారంభించాడు (లూకా 2:30). అలా బాప్తీస్మం తీసుకోవడానికి యేసు ఇండియాలోని బౌద్ధ సన్యాసుల నుండి యోహాను వద్దకు





వచ్చాడని బైబిల్‌లో లేదు కాని యూదయ దేశమందలి గలిలయలోని నజరేతునుండి మాత్రమే వచ్చాడని వ్రాయించాడు దేవుడు.

"ఆ సమయమున యోహాను చేత బాప్తీస్మము పొందుటకు యేసు గలిలయనుండి (ఇండియా నుండి కాదు) యోర్దాను దగ్గరున్న అతని యొద్దకు వచ్చెను" (మత్తయి 3:13).

ఆ దినములలో యేసు గలిలయలోని నజరేతు నుండి వచ్చి యోర్దానులో యోహాను చేత బాప్తిస్మము పొందెను (మార్కు 1:9)

ఇండియా నుండి నజరేతుకు వెళ్ళి అక్కడి నుండే వచ్చి బాప్తీస్మం పొంది యుండవచ్చుగా నజరేతులోనే పెరిగాడని గ్యారంటీ ఏమిటి? అని మళ్ళీ అజ్ఞానంతో మూర్ఖంగా బైబిల్‌కు వ్యతిరేకంగా వాదించవచ్చును గదా మరో మతమూర్ఖుడు.

ఇలా మన విరోధియైన సాతాను అనేకులను మాయచేస్తుందని ముందే తెలిసిన దేవుడు యేసు నజరేతులోనే పెరిగినాడు అని విపులంగా వ్రాయించాడు. బాప్తిస్మము తీసుకొన్న తర్వాత సాతాను చేత శోధింపబడి, ఆశోధన గెలిచిన తర్వాత. దేవుని పని చేయుటకు తాను తిరిగిన గలిలయకు, పెరిగిన నజరేతుకు మాత్రమే వెళ్ళాడు.

అప్పుడు యేసు, ఆత్మబలముతో గలిలయకు తిరిగివెళ్ళెను. ఆయనను గూర్చిన సమాచారము ఆ ప్రదేశమంతట వ్యాపించెను. ఆయన అందరిచేత ఘనతనొంది వారి సమాజమందిరములో బోధించుచూ వచ్చెను. తరువాత ఆయన **"తాను పెరిగిన నజరేతుకు"** వచ్చెను. తన వాడుక చొప్పున విశ్రాంతి దినమందు సమాజమందిరము లోనికి వెళ్ళి చదువుటకై నిలుచుండగా, ప్రవక్తయైన యెషయా గ్రంథము ఆయన చేతికియ్యబడెను" (లూకా 4:14-57).

ఇప్పుడు చెప్పండి యేసు తన 13వ యేట నుండి 30వ యేడు వరకు ఎక్కడ, ఎలా, ఎందుకు, పెరిగాడో ఇంత చక్కగా వ్రాసి ఉంటే బైబిల్‌లో లేదు, ఆయన జీవితములో అదే అతి పెద్ద గండి అని వ్రాయడం. ఎంత అబద్దమో మూర్ఖత్వమో

ఆలోచించండి. ఎవడో పనికిమాలిన చదువురాని లేదా చదువు వచ్చినా, బైబిల్ చదివే విధానం తెలియబడని దైవసేవకుడిగా చెలామణి అవుతున్న వాడిని అడిగి లేదా అతడు వ్రాసిన పుస్తకం ద్వారా మాత్రమే తెలియదని తెలుసుకొన్న ఈ దుర్మార్గులు అల్లిన కట్టుకథే క్రీస్తు ఇండియా వచ్చాడని చెప్పడం. క్రీస్తు ఇండియా వచ్చాడని చెప్పినా, నమ్మినా మన విశ్వాసము, నిరీక్షణ తప్పు అవుతుంది. దేవుని కుమారుడైన క్రీస్తు మనుషులందరి పాపక్షమాపణ నిమిత్తము మరణ, సమాధి, పునరుత్థానము చెందలేదని ఒప్పుకొనినట్లు అవుతుంది. అలాంటి వారికి ఏ యుగంలోను పాపక్షమాపణ లేదు. ఇకపోతే అందరి బుర్రలను తొలచివేస్తున్న మరో ప్రాముఖ్యమైన, సంచలనమైన ప్రశ్న? 30సం॥ల వరకు యేసు ఎందుకు బాప్తిస్మం తీసుకోలేదు? దేవుని పనిలోకి ఇంకా ముందుగానే అనగా 12వ యేటనే ఎందుకు రాలేదు అనేదే కదా! అందరి అనుమానం. దానికి కూడా బైబిలే సమాధానం.

ఈ దేశంలో నేడు ఓటు వేయడానికి, పెండ్లి చేసుకోవడానికి, ఉద్యోగం చేయడానికి, దాని నుండి విరమణ పొందడానికి, బ్రాహ్మణులైతే జంధ్యం వేసుకోవడానికి ఇలా ప్రతిదానికి వారిచట్టం, సాంప్రదాయం, మతాచారం ప్రకారం ఒక కాలపరిమితి లేదా ఇంత వయస్సు అని నియమింపబడింది కదా! అలాగే ఇశ్రాయేలీయుడైన వాడు దేవుని ప్రత్యక్ష గుడారములో సేనగా చేరి దేవాలయంలో దేవుని సేవచేయడానికి, సేవ నుండి పదవీ విరమణ (రిటైర్‌మెంట్) పొందటానికి కూడా ఓ వయస్సుందని ఆనాటి ధర్మశాస్త్రములో వ్రాయబడియున్నది. తీయండి మీ యొద్ద నున్న దేవుని వాక్యాన్ని, జాగ్రత్తగా చదివి అజ్ఞానముగా, మాట్లాడిన వేదవ్యాస్, నోట్‌విచ్, కిరిస్టన్ లాంటి మూర్ఖులనోరు మూయించండి. ఆనాడు యాజకత్వము చేయాలని నిర్ణయించిన లేవీయులనుండి దేవుని సేవకు ఎన్నుకొనుటకు దేవుడు ఆజ్ఞాపించిన వారి వయస్సును గూర్చి ఆలోచిస్తే ఆశ్చర్యం, ఆనందం వేసింది. బైబిల్‌లో వచ్చే అనుమానాలకు బైబిల్‌లోనే ఎక్కడో ఒకచోట సమాధానం దొరుకుతుంది గనుకనే, ఈ దేవుని వాక్యంలో అనగా యేసునామంలో ప్రతివాని మోకాలు దేవునిముందు వంగునట్లు (ఫిలిప్పీ 2:9-11) అని వ్రాయబడి ఉన్నది.





యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను. నీవు లేవీయులలో కహతీయులను వారి వారి వంశముల చొప్పునను, వారి వారి పితరుల కుటుంబాల చొప్పునను, ముప్పది (30) యేండ్లు మొదలుకొని, యేబది యేండ్ల (50) వరకు ప్రాయము కలిగి ప్రత్యక్షపు గుడారములో పనిచేయుటకు, సేనగా చేరగల వారందరి సంఖ్యను వ్రాయించుము. (సంఖ్యా 4:1-3, 23,30,34,39,43,47).

ఇలా దేవుని ఆలయములో ఇశ్రాయేలీయులు సేవచేయాలంటే ప్రారంభ వయస్సు, రిటైర్‌మెంట్ వయస్సును గూడా వ్రాయించాడు. అందుకే యూదుడు, ఇశ్రాయేలీయుడైన యేసు కూడా 30వ యేటనే తన సేవ ప్రారంభించాడు. అప్పటి వరకు తన కన్నవారి సేవలో తరించాడు. ఇలా యేసు ఎక్కడా ధర్మశాస్త్రానికి విరోధముగా పాపము చేయలేదు. దీనిని రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యంగా చెప్పుకొన్న ఇంగ్లీషువాడు కాపీకొట్టి ప్రపంచ ప్రజలకు ఉద్యోగ ప్రారంభానికి, ఉద్యోగ (పదవి) విరమణకు వయస్సును నియమించాడు తెలుసా?

ఇంకా యేసుక్రీస్తు ఇండియా రాలేదనటానికి మరొక సాక్ష్యం. ఆయనను వేలాడదీసిన సిలువ మీద ఆయన విలాసము (అడ్రస్)ను ఆనాటి రోమా గవర్నరు పొంతిపిలాతు వ్రాయించారు.'' మరియు పిలాతు ''యూదులరాజైన నజరేయుడగు యేసు'' (INRI - Isus Nazaranous Rex Idauarium) అను పై విలాసము వ్రాయించి సిలువ మీద పెట్టించెను. యేసు సిలువ వేయబడిన స్థలము పట్టణమునకు సమీపమై ఉండెను. అది హెబ్రీ, గ్రీకు, రోమా భాషలలో వ్రాయబడెను గనుక యూదులలో అనేకులు దానిని చదివిరి'' (యోహాను 19:19,20) ఇక్కడ ఆదేశ అధికారి కూడా ఆయన ఎక్కడ జీవించాడో ఏ ప్రాంతము వాడో వివరంగా వ్రాయించాడు. ఆ తరువాత ఆయన శిష్యులు గూడా నజరేయుడైన యేసు నామములో.... అనే పదాన్నే ఎక్కువగా వాడారు. ఆయన ఊరిపేరే ఇంటిపేరుగా ఆయనకు ముందు పెట్టబడింది అని అర్థమయితే చాలు.

ఎందుకంటే ఇప్పటికి కూడా మనదేశంలో, మన ప్రాంతంలో అనేకమంది ఇంటిపేర్లు, వారో, వారి పితరులో బ్రతికిన ఊరుపేర్లే అని తెలిస్తే ఆశ్చర్యపడాల్సిన

పనిలేదుకదా. ఉదా॥ నా ఇంటిపేరు బొంకూరి అని ఉంది. అసలు మా ఊరు ఆంధ్రప్రదేశ్‌లోని నల్లగొండజిల్లా, ఆలేరు మండలములోని కొనుపాక గ్రామం. అయితే ఎప్పుడో మా ముత్తాతగారు వరంగల్‌జిల్లా, నర్మెట (మం), బొంకూరు అనే గ్రామంలో నుండి కొలనుపాకకు బ్రతుకు దెరువు కోసం వచ్చాడట. అప్పుడాయనను మా కొలనుపాకలోని వారంతా బొంకూరోడు అని పిలవడం ప్రారంభించారు. కాలక్రమేణా మా ఇంటిపేరు బొంకూరు అని వచ్చింది. అప్పటికి మా ఇంటిపేరు బొంకూరు గ్రామంలో వేరే ఉన్నా తను పెరిగిన ఊరును బట్టి అలా పిలవడం ప్రారంభించారు. ఇది వాస్తవం, కథకాదు, ఇలా నేడు అనేకుల ఇంటిపేర్ల వెనుక ఉన్నవి కథలుగాదుగా నిజం! అర్థంగాకపోతే మీ ఇంటి పేరు వెనుకాల ఉన్న చరిత్రను మీ తాతల ద్వారా తెలుసుకోండి. ఇంకా అర్థం కాకపోతే మన దేశానికొచ్చిన ఆర్యులు సింధూనది పరివాహక ప్రాంతంలో బ్రతికినారు గనుక 'హిందువులు'గా పిలువబడుతున్నారు. అంతెందుకు భారత దేశంలో బ్రతుకుతున్నాం / నివసిస్తున్నాం గనుక భారతీయులం. ఆయన నజరేతులో బ్రతికినాడు గనుక నజరేయుడు అని పిలువబడ్డాడు.

ఇంకా మనదేశంలో ఉన్న చట్టాలు, ఆచారాలు, పూజలు, దూపనైవేద్యాలు, పండుగలు, పంచాంగాలు, గోత్రాలు, వంశాలు అన్నీ ఆనాటి ఇశ్రాయేలీయులకు దేవుడు పాత నిబంధనలో ఇచ్చిన ఆజ్ఞలేగదా! మన చట్టాలు బ్రిటిష్‌వాడికి కాపీ అయితే బ్రిటీష్ వాడు బైబిల్‌ను కాపీకొట్టాడు అని ఎంతమందికి తెలుసు ఇంకా చెప్పాలంటే ఈరోజు బ్రాహ్మణులు, దళితులు లేదా శూద్రుల మధ్యనున్న అంటరాని తనము గూడా ఆనాటి యూదులు - సమరయుల మద్యనున్న సంబంధాలే సుమా! మనదేశానికి మధ్య ప్రాచ్యము నుండి పొట్టచేతపట్టుకొని కైబరు కనుమల గుండా వచ్చి సింధూనది పరివాహక ప్రాంతములోనికి వచ్చిన ఆర్యులు అక్కడి యూదులే. సింధూనది ప్రాంతములో నివసించిన వారే హిందువులుగా పిలువబడుతున్నారు గనుక. ఈ దేశంలో వాళ్ళకన్నా ముందే సముద్రమార్గంలో ఇక్కడికి వచ్చి దక్షిణ భారతంలో స్థిరపడ్డ ద్రావిడులను లొంగదీసుకొని వారి ఆచారాలను బలవంతంగా రుద్ది, కులాలను అంటరానితనాన్ని అభివృద్ధి చేసిన భయంకరమైన యూదజాతి అవశేషాలే ఆనాటి





ఆర్యులు అని ఎంతమందికి తెలుసు. ఆ విధంగానే నేడు ముస్లిం సోదరుల ఆచారాలు, వేషబాషలు కూడా నాటి-నేటి యూదులు, ఇశ్రాయేలీయులవే గదా! ఎందుకంటే ఖురాన్ చాలావరకు బైబిల్‌లోని పాత నిబంధనే గదా! ఇవి బైబిల్ జాగ్రత్తగా చదివిన వారికే తొందరగా అర్థమవుతుంది.

ఆనాడు యేసును కాదన్న యూదుల సంతతే ఇండియాలో నేటికి క్రీస్తును వ్యతిరేకిస్తున్నారు. మత ఛాందసవాదులైన యూదా జాతే ఆర్యులుగా పిలువబడ్డా, నాటి దేవుని బిడ్డలం, దైవజ్ఞులం, బ్రహ్మపుత్రులం - బ్రహ్మణులం అని చెప్పుకుంటున్నవారు, వారి అనుచరులే నేడు క్రీస్తును, ఆయన చూపిన పరలోక మార్గాన్ని గుడ్డిగా కాదంటున్నారు. ఆనాడే అబద్దాలు సృష్టించిన వీరే నేటికి అబద్దాలు వ్రాయిస్తున్నారు, వ్యాపింపజేస్తున్నారు. క్రీస్తు బోధలను, క్రైస్తవ్యాన్ని అడ్డుకొని ఆపాలని ప్రయత్నిస్తున్నారు. కాబట్టి క్రీస్తు ఏనాడు శరీరధారిగా బ్రతికి ఉన్నపుడు ఇండియాకు రాలేదు. అతడు నజరేతులోనే పెరిగి యూదుల ఆచారాలు, కట్టడలు అన్ని పాటించాడు. ఇలా చరిత్రకారులు వ్రాసిన తప్పుడు, వ్రాతలను, అసందర్భ ప్రేలాపనలు బట్టి చూస్తే యేసుపై వీరికి ఎందుకింత ద్వేషమో అనిపిస్తుంది. అయితే వేదవ్యాస్ గారి పుస్తకంలో యేసు శిష్యుడును అపోస్తలుడైన తోమా కూడా ఇండియా వచ్చాడు. అతడు క్రీస్తుతో పాటే వచ్చివుండాలి అంటున్నాడు. యేసు శిష్యులైన, 12మందిలో ఒకడైన దిదుమ అనబడిన తోమా క్రీస్తు చనిపోయాక ఇండియా వచ్చాడని చరిత్రకారులు చెప్పితే క్రైస్తవ పండితులనబడిన వారు దానినే నమ్మి, తమ క్రైస్తవ వేదాంత కళాశాలలో కూడా అదే బోధిస్తున్నారు కాని సత్య సంబంధమైన పుస్తకాలను రూల్సు పేరుతో అడ్డగిస్తున్నారు. తప్పుడు విశ్వాసాన్ని ప్రకటిస్తూ అక్రమం చేస్తున్నారు.

# 9. అపొ.తోమా ఇండియా వచ్చాడా?

ప్రపంచ చరిత్రకారులు క్రీస్తు ఇండియా వచ్చాడని తప్పులు వ్రాస్తే చరిత్రలకే చరిత్రగా, ఆధారంగా నిలిచిన మహా జీవగ్రంథం దానిని తప్పు అని చెప్పిందని మీకు వ్రాసి రుజువు చేసాను. అయితే అదే చరిత్రలో (సంఘచరిత్రలో కూడా) అపొస్తలుడైన తోమా మొదటి శతాబ్ధంలోనే ఇండియావచ్చాడు అని వ్రాయబడింది. కాని ఈ చరిత్రను గూడా బైబిల్ తలక్రిందులు చేస్తున్నదని ఎంతమందికి తెలుసు. మనుషులు వ్రాసిన, తప్పుడు చరిత్రను ఒకచోట కాదని మరొకచోట నమ్ముదామా? బైబిల్‌కు వ్యతిరేకంగా ఉన్న ఏ చరిత్ర ఎల్లకాలము ఈ భూమి లేదా ఈ సృష్టిలో నిలబడదు. ఇలా తోమా చరిత్రతో యేసు చరిత్ర ముడిపెడతారు ఈ దుర్మార్గులు అని తెలిసిన దేవుడు తోమా చరిత్ర కూడా తప్పేనని బైబిల్ ద్వారా రుజువు చేశాడు. జాగ్రత్తగా చదివి మన మనో నేత్రములు వెలిగించుకొని క్రీస్తు వ్యతిరేకుల నోళ్ళు మూయిద్దాం.

యేసుక్రీస్తు అందరిని సర్వలోకానికి వెళ్ళి సువార్త చెప్పమంటే అందులో కొందరే సువార్తలు వ్రాసారు మిగతా వారేమయ్యారు. వారిని గూర్చి బైబిల్ చెప్పలేదు గనుక, దేవుడు మాట్లాడని చోట మనిషి మాట్లాడి, క్రీస్తు సిలువ వేయబడి చనిపోయి తరిగిలేచాడని నమ్మని తోమాను హీరోగా చేయాలని తోమా ఇండియా వచ్చినట్లు, సేవ చేసినట్లు అద్భుతాలు చేసినట్లు కథ సృష్టించారేమోనని అనిపిస్తుంది. ఏర్పరచబడిన వారిని సహితం మోసం చేయడానికి, క్రీస్తును సువార్తను ప్రకటించినట్లే ప్రకటించి, భిన్నమైన సువార్తను చెప్పుట కొరకే సాతాను చేసిన తంత్రం ఇది. ఇది గ్రహించని అనేకులు, వారి బోధ విన్నవారు సైతం ఇప్పటికే తమ లెక్క అప్పజెప్పి ఉండాలి. మనకు ఆ పరిస్థితి రాకూడదని సాతాను కుట్రను చీల్చి చెండాడుదాం. క్రీస్తు సిలువ త్యాగాన్ని నిరర్థకం చేయాలని సాతాను, వాడి అనుచరులు ఎంతప్రయత్నించినా చివరకు సత్యమే గెలుస్తుంది. నేను వ్రాస్తున్న ఈ విషయం కూడా బైబిల్‌ను ఆధారం చేసుకొని, బైబిల్‌లో వ్రాయబడిందే సత్యమని, దేవుడు, ఆయన కుమారుడు, పరిశుద్ధాత్ముడు సత్యమే వ్రాయించారనే విశ్వాసముతో ఈ విషయము





వ్రాయుచున్నాను. ఎవరిని కించపరచాలని కాని, తప్పు పట్టాలని కాదు గాని, క్రీస్తును మహిమపరచటానికే ఇది వ్రాయచున్నాను దీనిని పూర్తిగా చదివి ఆలోచించి క్రీస్తు శిష్యుడైన దిదుమ అనబడిన తోమాగారు ఇండియా వచ్చాడో లేదో నిర్ణయం మీరే తీసుకోగలరు. ఇది క్రైస్తవుడి నిరీక్షణకు సంబంధించినది కాదని అనేకులు వాదించినా సువార్తకు మన విశ్వాసమునకు సంబంధించినది గనుక, నేను నా జతపనివారు బైబిల్ చదువుచున్న విధానం, దేవున్ని, దేవుని వాక్యాన్ని మరియు ఆ పరిశుద్ధాత్మున్ని నమ్ముతున్నవిధానం ఎంత సరియైనదో అందరికి తెలియపరచటానికి కూడా ఈ సంగతి మీ ముందుకు తెస్తున్నాను. మనుషుల సాక్ష్యము, అనుభవం, వ్యాఖ్యానంతో కాక దేవుడి సాక్ష్యమైన లేఖనాధారంతో మాత్రమే దీనిని సరిపోల్చుకొని ఆలోచించి (2తిమోతి 2:7) గ్రహించాలన్నదే మరోసారి మనవి చేస్తున్నారు.

సిలువ వేయబడని క్రీస్తు అనగా సిలువ ఎక్కక ముందున్న క్రీస్తు లేదా మానవ శరీరధారియైన క్రీస్తు తన శిష్యులతో నన్ను వెంబడించిన వారికి ఈ లోకంలో ఏది దొరకదు. పైగా చాలా శ్రమలు కలుగుతాయి, ముఖ్యముగా ధనాన్ని మొత్తం వదలుకోవాలి, ధనవంతుడు పరలోక రాజ్యంలో ప్రవేశించుటకంటే ఒంటె సూది బెజ్జంలో దూరుట సులభం అన్నాడు. అప్పుడు ఆయన శిష్యులలో ముఖ్యుడైన "పేతురు ఇదిగో మేము సమస్తమును విడిచిపెట్టి నిన్ను వెంబడించితిమి గనుక మాకేమి దొరుకునని ఆయనను అడుగగా, యేసువారితో ఇట్లనెను." ప్రపంచ పునర్జన్మ మందు (పునఃస్థితి స్థాపన యందు) మనుష్య కుమారుడు తన మహిమగల సింహాసనమందు ఆసీనుడై యుండునప్పుడు నన్ను వెంబడించిన మీరును పండ్రెండు సింహాసనముల మీద ఆసీనులై ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రముల వారికి తీర్పు తీర్చుదురు." (మత్తయి 19:28).

"నా శోధనలో (శ్రమలలో) నాతో కూడా నిలిచియున్నవారు మీరే, గనుక నా తండ్రి నాకు రాజ్యమును నియమించినట్లుగా నా రాజ్యములో నా బల్లయొద్ద అన్నపానములు పుచ్చుకొని, సింహాసనముల మీద కూర్చుండి ఇశ్రాయేలు

పండ్రెండు గోత్రముల వారికి మీరు తీర్పు తీర్చుటకై, నేనును మీకు రాజ్యమును నియమించుచున్నాను'' (లూకా 22:28-30).

పై రెండు లేఖన భాగములను జాగ్రత్తగా గమనిస్తే, క్రీస్తు సిలువ వేయబడిన తర్వాత ఆయన భూమి మీద స్థాపింపబోయే సంఘములో లేదా రాజ్యములో వారు ప్రభువు బల్లలో పాలు పొందుచూ తమ 12 గోత్రాలకు చెందిన వారికి తీర్పు అనగా సువార్త చెబుతారు అని వాగ్దానం చేశాడు. ప్రభువు బల్ల ఎప్పుడు ప్రారంభమైనదో అప్పుడు రాజ్యం (రాజ్యపరిపాలన) ప్రారంభమవుతుందని వేరే చెప్పనక్కరలేదు కదా! అలాగే ప్రపంచం పునర్జన్మ జరిగిందా అని ఆలోచిస్తే క్రీస్తు సిలువలో పాత నిబంధనకు, పాత అలవాట్లను మనుషుల ప్రాచీన స్వభావాన్ని తీసివేసి మనుషులను క్రొత్తగా జన్మింపజేశాడు. మనిషి శరీరం సృష్టిలో నుండి తీయబడినది గనుక, మనిషి నూతన జన్మ ఎత్తితే, సృష్టిగుండా నూతన జన్మ ఎత్తినట్లే. మనం మారితే మన ఇల్లు మారుతుంది. ఊరు మారితే దేశం మారుతుంది. దేశం మారితే ప్రపంచమే మారినట్లు గనుక క్రీస్తు సిలువ మరణ సమాధి పునరుత్థానంతో దేవుడు ఈ ప్రపంచానికి పునర్జన్మనిచ్చాడు. ప్రారంభంలో ఏదేను తోటలోని వాతావరణం ఎలా ఉందో, ఆయన రాజ్యంలో అనగా పరిశుద్ధ పర్వతమైన సంఘంలోని వాతావరణాన్ని పునఃస్థితిగా చేశాడు. అదే ఆయన పరిపాలనలో ఎలా ఉంటుందో యెషయా ప్రవచించాడు. (యెషయా 2:2-5, 11:1-9, 35:1-9) ఇది ఇశ్రాయేలు అంత్య దినములలో అనగా యేసు మొదటి రాకడలో జరిగింది, ఇప్పుడు జరుగుతుంది. అదే నిజమైన క్రీస్తు సంఘం యోహాను ప్రవచించిన 1000 ఏండ్ల పాలన. అందుకే సిలువ వేయబడిన క్రీస్తు బోధలోని ప్రాధాన్యతను ప్రవక్తల బోధలను పారాయణం చేస్తున్న వారికి అర్థంగాక ఇంకా యేసు వేయిఏండ్ల పరిపాలనకోసం మూర్ఖంగా ఎదురుచూస్తున్నారు.

కాగా ఎవడైనను, క్రీస్తునందున్న యెడల నూతన సృష్టి, పాతవి గతించెను. ఇదిగో నమన్తము క్రొత్తవాయెను (2కొరింథీ 5:17). అప్పుడు సింహాసనాసీనుడైయున్నవాడు, వాడు ఇదిగో సమస్తమును నూతనమైనవిగా





చేయుచున్నావని చెప్పెను (ప్రకటన 21:1-5). ఇది అర్థమయితే 1000 ఏండ్ల పాలన రావడం కొత్తభూమి, కొత్త ఆకాశంలో అనగా నూతన యెరూషలేములో అనగా సంఘంలో ఉన్న మనం నూతన వాతావరణం, అంతకుముందున్న కౄర స్వభావాలు మారి అనగా జనారణ్యంలో ఉన్న పులి - మేక (లాంటి మనుషులు) కలిసి గడ్డి మేయడం అంటే ఏమిటో అర్థమయి తీరుతుంది.

సిలువ వేయబడి, మరణించి, తిరిగి లేచిన క్రీస్తు తన శిష్యులకు 40 దినములు కనిపించి చివరగా పరలోకం వెళ్ళేటప్పుడు వారికి ఆజ్ఞాపించినదేమనగా ''అయినను పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునప్పుడు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ, సమరయ దేశములయందంతటను, భూదిగంతముల వరకు నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను. ఈ మాటలు చెప్పి వారు చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను.'' (అ.పొ.కా. 1:8,9). ఆ తర్వాత పరిశుద్ధాత్మ వారి మీదకు రావడం, 3వేల మందితో సంఘం లేక రాజ్యం స్థాపన జరగడం వారు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములకు బహుబలముగా సువార్త ప్రకటించడం జరుగుతున్న దినములలో ''యెరూషలేములోని సంఘమునకు గొప్ప హింస కలిగింది. అప్పుడు అపోస్తలులు తప్ప అందరు యూదయ సమరయ దేశములయందు చెదిరిపోయిరి'' (అ.పొ.కా. 8:1). ఈ వాక్యమును చాలా జాగ్రత్తగా ఆత్మతో చదివి ఆలోచించాను. సర్వలోకమునకు వెళ్ళవలసిన అపోస్తలులు 12మందిలో తోమా కూడా ఒకడు అని మరువవద్దు. యెరూషలేము విడిచి బయటకు రాలేదు అనే మాట నన్ను ఆశ్చర్య చకితున్ని చేసింది. తర్వాత అపోస్తలుల కార్యములు అంతా చదువుతూ కొంచెం ముందుకెళ్ళే సరికి ఇంకా అలాంటి సందర్భాలే కనిపించాయి.

సమరయవారు దేవుని వాక్యము అంగీకరించిరని యెరూషలేములోని అపోస్తలులు విని పేతురును, యోహానులను వారి యొద్దకు పంపిరి. వీరు వచ్చి వారు (సమరయులు) పరిశుద్ధాత్మను పొందవలెనని వారికొరకు ప్రార్థన చేసిరి. అంతట వారు సాక్ష్యమిచ్చుచు ప్రభువు వాక్యము బోధించి

యెరూషలేమునకు తిరిగివెళ్ళుచూ, సమరయుల గ్రామములో సువార్త ప్రకటించుచు వచ్చిరి (అపొ.కా. 8:14-25). పౌలునకు, బర్నాబాయు తమలో మరికొందరును యెరూషలేమునకు అపోస్తలుల యొద్దకును, పెద్దల యొద్దకు వెళ్ళవలెనని సహోదరులు నిశ్చయించిరి. వారు యెరూషలేమునకు రాగా, సంఘపు వారును అపోస్తలులను, పెద్దలును వారిని చేర్చుకొనిరి (అపొ.కా. 15:1-6).

పై వాక్యములను గూర్చి ఆలోచించినపుడు అపోస్తలులందరు యెరూషలేములోనే ఉండిపోయారు, పేతురు, యోహానులు మాత్రం బయటకు వచ్చినా తిరిగి యెరూషలేముకే వెళ్ళిపోతున్నారు అనే సంగతి అర్థమగుచున్నది అనగా అపోస్తలులు యెరూషలేమునుండి బయటకు వెళ్ళలేదని వ్రాయబడివున్నది. ఆ తర్వాత పౌలు, సీల, బర్నబా, మొదలగు శిష్యులతో చేసిన కార్యముల వివరములే అపోస్తలులు కార్యములు గ్రంథములో వివరంగా వ్రాయబడియున్నవి. పేతురు, యోహానులు చేసిన కార్యములనే వ్రాయించని దేవుడు అపనమ్మకస్తుడైన తోమాను గూర్చి ఏమి వ్రాయించగలడు అతనితో ఏమి కార్యాలు చేయించగలడు. ఒకవేళ ఆ తర్వాత నమ్మి (మార్కు 16:14-18) సువార్తను ఆయన గోత్రానికి చెందిన వారికి ప్రకటించి, అద్భుతాలు చేసినా, బైబిల్‌లో అవివ్రాయబడలేదు అంటే అవి అంత ప్రాముఖ్యమైనవి కావని గ్రహించాలి గదా! క్రీస్తు ఇచ్చిన ఆజ్ఞను, వాగ్దానాన్ని తోమా కాదని ఉంటాడని ఎలా చెప్పగలము. ఎందుకంటే అప్పటికే క్రీస్తు ను నమ్మనని చెప్పి దెబ్బతినియున్నాడు గదా ఈ దిదుమ అనబడిన తోమా.

అందరు అపోస్తలులు చేసిన పనులే బైబిల్‌లో పూర్తిగా వ్రాయబడలేదు. అయితే ఆ 12మందిలో ఒక్కడే ఈతోమాగదా! అందరూ యెరూషలేములో ఉన్నారని పరిశుద్ధాత్ముడు సాక్ష్యమిచ్చుచుండగా మొదటి శతాబ్దంలో (క్రీ॥శ॥ 52లో) మరి తోమా ఇండియాకు ఎలా రాగలిగాడు అని ఆలోచించాలి. అప్పుడు క్రీస్తు వారికిచ్చిన వాగ్దానం, అదే ఇశ్రాయేలు 12 గోత్రాలవారికి తీర్పు తీరుస్తారు అనే సంగతిని జ్ఞాపకం చేసుకొంటే అపోస్తలులు యెరూషలేము నుండి బయటకు





వెళ్ళలేదు, వెళ్ళకూడదు అన్నది మాత్రము నిజమే లేక సత్యమే అవుతుంది. 12మంది అపోస్తలులు ఇశ్రాయేలీయులకు తీర్పు (సువార్త) చెబితే మరి అన్యజనులకు రాజ్య సువార్త చెప్పడానికి మరొకరు కావాలిగదా! అప్పుడు - ఇప్పుడు ప్రపంచంలోని ఇశ్రాయేలీయులు తప్ప మిగతావారంతా అన్యులే గనుక వారికి ఇశ్రాయేలీయులు సువార్తను నమ్మి, రాజ్యంగా యేర్పడ్డారు, వారు బోధించిన సువార్తను అనగా రాజ్య సువార్తను అనగా సిలువ వేయకముందు చేసిన బోధగాక, సిలువ వేయబడిన తర్వాత చేసిన నూతన నిబంధనలో బోధను సర్వలోకంలో ఉన్న దేవుని ప్రజలకు అనగా యూదుడైనా, గ్రీసు దేశస్థుడైనా (అన్యదేశంలోనివారు) నమ్మి తీరాల్సిన రాజ్య సువార్తను చెప్పడానికి, క్రీస్తు మరియు దేవుడు ప్రత్యేకంగా పౌలును ఎన్నిక చేసుకోవడం అనేది వాక్యానుసారంగా వాస్తవం.

అదే విషయాన్ని పౌలు తన పత్రికలన్నింటిలో నేను “దేవునిచేత, క్రీస్తుచేత ప్రత్యేకముగా ఎన్నుకోబడ్డ అపోస్తలుడను అని వాదిస్తుంటాడు. అదెంత నిజమో ఈక్రింది వాక్యాలు చూద్దాం. అప్పుడు12మందిలో ఒకడైన తోమా ఇండియా (అన్యులవద్దకు) వచ్చిన సంగతి తేలిపోతుంది. మనుష్యులు తమ ఊహను బట్టి, అనుభవాన్ని బట్టి వ్రాసే చరిత్ర, సాక్ష్యాలకన్నా పరిశుద్ధాత్మ ప్రేరణచే వ్రాయబడ్డ లేఖనాలు పరిశుద్ధ గ్రంథంగా పిలువబడుతున్న బైబిల్ యొక్క గొప్పతనాన్ని, దేవుని తత్వాన్ని తెలియజేయటానికే ఈ సంగతి వ్రాయుచున్నాను. ఆత్మతో చదివి ఆలోచించి బోధించాలి, పుస్తకాలు వ్రాయగలగాలని గ్రహించండి.

అయితే సున్నతి పొందినవారికి బోధించుటకై సువార్త పేతురు కేలాగు అప్పగింపబడెనో అలాగుననే సున్నతిపొందని వారికి బోధించుటకై నా కప్పగింపబడెనని వారు చూచినప్పుడు, అనగా సున్నతి పొందినవారికి అపోస్తలుడగుటకు పేతురునకు సామర్థ్యము కలుగజేసినవాడే అన్యజనులకు అపోస్తలుడగుటకు నాకును సామర్థ్యము కలుగజేసెనని వారు గ్రహించినప్పుడు స్తంభములుగా ఎంచబడిన యాకోబు, కేఫా, యోహాను అనువారు నాకు అనుగ్రహింపబడిన కృపను కనుగొని, మేము అన్యజనులకు తాము

సున్నతిపొందినవారికిని ("అనగా ఇశ్రాయేలు 12 గోత్రాలవారికిని అర్థం అవుతున్నది గదా!) అపోస్తలులుగా ఉండవలెనని చెప్పి తమతో పాలివారమగుటకు సూచనగా నాకును, బర్నబాకును కుడిచేతినిచ్చిరి." (గలతీ. 2:7-9).

ఈ మర్మమేదనగా - అన్యజనులు, సువార్తవలన క్రీస్తు యేసునందు యూదులతో పాటు సమాన వారసులును, ఒక శరీరమందలి సాటి అవయవములును, వాగ్దానములో పాలివారునైయున్నారనునదియే. దేవుడు కార్యకారియగు తన శక్తిని బట్టి నాకు అనుగ్రహించిన కృపావరము చొప్పున నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని. దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున పరలోకములో ప్రధానులకును, అధికారులకును, సంఘము ద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించి, శోధింపశక్యము కాని క్రీస్తు ఐశ్వర్యమును అన్యజనులలో ప్రకటించుటకును, సమస్తమును సృష్టించిన దేవునియందు పూర్వకాలమందు మరుగైయున్న ఆ మర్మమును గూర్చిన ఏర్పాటు ఎట్టిదో అందరికిని తెలియపరచుటకును పరిశుద్ధులందరిలో అత్యల్పుడైన నాకు ఈ కృప అనుగ్రహించెను. (ఎఫెసీ 3:3-11, కొలస్సీ 1:25-29, రోమా 11:13, 2తిమోతి 2:7, అ.పొ.కా. 26:22,23, 22:21)

"అయినను అన్యజనులు అను అర్పణ పరిశుద్ధాత్మ వలన పరిశుద్ధపరచబడి ప్రీతికరమగునట్లు, నేను సువార్త విషయమై యాజక ధర్మము జరిగించుచు, దేవుని చేత నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి అన్యజనుల నిమిత్తము క్రీస్తు యేసుపరిచారకుడనైతిని. ఏలయనగా అన్యజనులు విధేయులగునట్లు వాక్యము చేతను, క్రియచేతను, గురుతుల బలము చేతను, మహాత్కార్యముల బలముచేతను, పరిశుద్ధాత్మ బలము చేతను క్రీస్తు నా ద్వారా చేయించిన వాటిని గూర్చియేగాని మరి దేనిని గూర్చియు మాటలాడతెగించను. కాబట్టి యెరూష లేము మొదలుకొని చుట్టుపట్లనున్న ప్రదేశములందు ఇల్లూరికి ప్రాంతము వరకు క్రీస్తు సువార్తను సంపూర్ణముగా ప్రకటించియున్నాను (రోమా15:15-21).





ఇలా ప్రపంచంలోని అన్యజనులందరు పౌలు ప్రకటించిన సువార్త ద్వారానే క్రీస్తును నమ్మాలని దేవుని సంకల్పమయి ఉన్నదని సిలువ వేయబడిన క్రీస్తును మాత్రమే ప్రకటించిన ఈ బోధ ద్వారా అర్థమగుచున్నది. ఇశ్రాయేలీయులకు అపోస్తలులు బోధించారు. ఆ తర్వాత పౌలుగారు అపోస్తలులు కార్యములు 16వ అధ్యాయంలో ఆసియాలో కాకుండా యూరప్ ఖండానికి వెళ్ళి లూదియా ద్వారా ఖండాంతరాలకు సువార్తను వ్యాపింపజేశాడు. అలా సువార్త ప్రపంచంలోని అన్ని దేశాలకు అనగా అన్యులందరికి ఇప్పటికి అందుచున్నది అని గ్రహించితే ఆశ్చర్యం, ఆనందం, ఇలా సున్నతి పొందని అన్యులమైన మన ఇండియాకు కూడా పౌలు మరియు పౌలు ద్వారా నేర్చుకొన్న శిష్యుల ద్వారానే అనగా పౌలు బోధించిన సిలువ వేయబడిన రాజ్య సువార్త మాత్రమే రావాలి గాని క్రీస్తు 12మంది అపోస్తలులలో ఒకడైన దిదుమ అనుబడిన తోమా ద్వారా సువార్త ఇండియాకు రావడానికి వీలులేదు.

మరి ఇండియాకు వచ్చిన తోమా ఎవరు! తోమా అనే పేరున్న వారు చాలామంది ఉన్నారు. ఈ తోమాగాని, వేరే తోమా గాని మొదటి శతాబ్దములోని 52 సం॥లో అసలు రాకూడదు. క్రీ.శ. 325లో నైసియా సభ తర్వాతనే తోమా అనే పేరుగల సెయింట్ వచ్చి ఉండాలి. అందుకే మద్రాస్ (చెన్నై)లో ఉన్న సెయింట్ థామస్ మౌంట్. ఇతను 16వ శతాబ్దానికి చెందిన వాడిగా కనబడుచున్నాడు. బైబిల్ సుమారు 100సం॥లకే పూర్తి అయింది గదా. అనగా ఒకటి తీయకుండా, మరొకటి కలుపకుండా సంపూర్ణమైన సువార్త అనగా 66పుస్తకాలు లేదా గ్రంథాలతో కూడిన గ్రంథం లేక గ్రంథపు చుట్టలు పూర్తయ్యాకనే ప్రపంచమంతా వాక్యము బయలు వెళ్ళాలి గదా. క్రీ॥శ॥ 70లో యెరూషలేము దేవాలయము పడగొట్టేటప్పటికి కూడా వాక్యము పూర్ణమవ్వలేదు గదా. సంఘ చరిత్ర వ్రాసేవారు ఈ ఆత్మీయ సంగతిని మరిచారనిపిస్తుంది. అయినా మొదటి శతాబ్ధములో సుమారు క్రీ॥శ॥ 52లో తోమా ఇండియాలోని కేరళ వచ్చాడంటే ఏమార్గాన వచ్చాడు? సముద్రమార్గమా? వాస్కోడిగామా మాత్రమే సముద్రమార్గంలో ఇండియాకు వచ్చాడని చరిత్ర చెబుతుంది గదా!

వాస్కోడిగామా ఇండియాకు సముద్ర మార్గాన్ని కనుగొన్నది 15వ శతాబ్దంలో కదా! అందుకే పరిశుద్ధాత్మ బైబిల్‌లో పౌలుగారి ద్వారా వ్రాయించినదే సర్వసత్యము కాగలదు. మనిషి తన జ్ఞానానికి సాక్ష్యంగా చరిత్ర వ్రాస్తే దానికి బైబిల్ అనగా దేవుడు సాక్షిగా ఉండకూడదు. అలాగే దేవుని జ్ఞానానికి దేవుడే సాక్ష్యమవ్వాలి. కొన్నిసార్లు సైన్సు, చరిత్ర సాక్షం లేకున్నా దేవుని జ్ఞానాన్ని నమ్మి తీరాలి. ఇదే క్రైస్తవుడికుండాల్సిన విశ్వాసము. అందుకే యేసు విశ్వాసమునకు కర్త అయ్యాడు.

మరికొందరు అదేమిటండి సర్వలోకానికి వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుమని ఆజ్ఞాపించాడు గదా! సిలువ వేయబడిన క్రీస్తే చెప్పాడు గదా ఈ మాటలు మత్తయి 28:18-20, మార్కు 16:15-16, అపో.కా. 1:8 అని అనవచ్చు. అయితే దానికి కూడా బైబిల్‌లో సమాధానం ఉంది. పునాది మీద కట్టబడినవారై స్థిరముగా ఉండి, మీరు విన్నట్టియు, ఆకాశము క్రింద ఉన్న సమస్తసృష్టికి ప్రకటింపబడినట్టియూ ఈ సువార్తవలన కలుగు నిరీక్షణ నుండి తొలగిపోక, విశ్వాసమందు నిలిచియుండిన యెడల ఇది మీకు కలుగును. పౌలను నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని" (కొలస్సీ 1:19-23). అలా అపోస్తలులు, అపోస్తలుడైన పౌలు కాలంలోనే సువార్తసంపూర్ణముగా ప్రకటింపబడి దాంట్లో ఒకటి కలపకుండా, ఒకటి తీయకుండా పరిశుద్ధ గ్రంథంగా మనకివ్వబడింది. అయితే ఇప్పటికి అనగా భూదిగంముల వరకు ఆనాటి అపోస్తలులే ఈ సృష్టిలోని సమస్త జనులకు సువార్త ప్రకటిస్తున్నారు కదా! ఎలాగంటే ఇప్పుడు మనం చెబుతున్న సువార్త మనదికాదు. ప్రతివారు, ప్రతిసారి ప్రకటించేటప్పుడు యోహాను సువార్త, మత్తయి సువార్తలోని ఫలానా అధ్యాయం, ఫలానా వచనం అన్నారనుకోండి. అప్పుడు సువార్త ఎవరిది? ఎవరు సువార్తను అందిస్తున్నారు. ఆలోచించండి. ఇప్పటికి వారే సువార్త చెబుతున్నారు. అన్యజనులకు పౌలు ఇప్పటికి తన పత్రికల ద్వారా తన సువార్తను ప్రకటిస్తున్నాడు ఆయన చేసిన సువార్త అనగా సిలువ వేయబడిన క్రీస్తు బోధ ద్వారానే క్రీస్తు రెండవ రాకడలో





ప్రపంచానికి తీర్పు జరుగుతుందనే (రోమా 2:11-16, 16:25,26) అని అర్థం చేసుకొన్నవారు విజ్ఞులు, ధన్యులని చెప్పవచ్చు.

పౌలు గారు చెప్పినదే మనం (అన్యులైన అన్ని దేశాల వారు) అప్పటి నుండి ఇప్పటికి క్రైస్తవులవుచున్నవారు ఇంకా కాబోయే ఎన్ని తరాలకైనా క్రైస్తవులయే వారు కూడా నమ్మాలని అపోస్తలుడు, సంఘస్థాపకుడైన పేతురు గారు సాక్ష్యమిస్తున్నాడు. మరియు మన ప్రభువు యొక్క దీర్ఘశాంతము రక్షణార్థమైనదని యెంచుకోండి. అలాగు మన సోదరుడైన పౌలుకూడా తనకు అనుగ్రహింపబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు. వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలోనూ బోధించుచున్నాడు. అయితే వాటిలో కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి. (అనగా పేతురు గారికి కూడాను అని అన్నమాట, గూర్చి ఆలోచించండి) వీటిని విద్యవిహీనులును, అస్థిరులైనవారును, తక్కిన లేఖనములను అపార్థము చేసినట్లు, తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు. (2పేతురు 3:15-18). ఇలా సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించిన అపోస్తలుడైన పౌలు, బోధప్రకారం ముమ్మాటికి అపోస్తలుడైన తోమా ఇండియాకు రాలేదు.

ఇంకనూ తోమా ఇండియాకు రాలేదని నమ్మలేకపోవుచున్నారా? వచ్చారని చెప్పితే నష్టమేముంది? అనే వాళ్ళు కూడా ఉన్నారు. నమ్మితే పౌలు అన్యజనులకు సువార్తికుడను అని చెప్పిన మాట అబద్ధము అవుతుంది. అపోస్తలుల కార్యములు, పత్రికలన్ని అబద్దము చెప్పాయని, ఇదే విషయం మీద ముస్లింలు చెప్పినదే సరియైనదవుతుంది. ఇప్పటికే ముస్లిం సోదరులు, పౌలును ఆయన బోధను ఎందుకు కాదంటున్నారో తెలుసా? బైబిల్‌ను ఓపికతో దివారాత్రులు ధ్యానించే వారు కరువైపోయారు గనుకనే ఆయన (పౌలు) నేను + తోమా అన్యజనులయొద్దకు వెళ్ళుచున్నాము అని అనాలి. అలా అనలేదు. ఇది పరిశుద్ధాత్ముని బోధ. ఈ బోధను నమ్మకపోతే, పరిశుద్ధాత్మను నమ్మనట్లేగదా. అలాంటి వారికి ఏ యుగంలోను పాపక్షమాపణ దొరకదు అని తెలుసుకోవాలి. కొన్ని చరిత్రలు మనుషులను బట్టి మార్చబడి, తిరుగరాయబడే ప్రమాదం ఉంది.

అయితే మరికొన్ని చరిత్రలు బైబిలు ప్రకారంగా కూడా సరియైనవని రుజువుపర్చేవిగా కూడా ఉన్నాయి.

క్రీస్తు పూర్వం ఈ ప్రపంచాన్ని నాలుగు మహాసామ్రాజ్యాలు పరిపాలించాయి. (1) బబులోను సామ్రాజ్యం. (2) మాదీయ పారశీక సామ్రాజ్యం (3) గ్రీకు సామ్రాజ్యం (4) రోమా సామ్రాజ్యం. ఈ నాలుగు సామ్రాజ్యాల గూర్చి బైబిల్‌లోని దానియేలు గ్రంథంలో కూడా ఉన్నది. అదే మనకు ఎంతో ముఖ్యమైన క్రీస్తు జన్మదినం, మాసం, సంవత్సరం, స్థలం గూర్చి బైబిల్ చెప్పలేదు. గనుక చరిత్రకారులకు దొరకదు, ఎవరైనా ఇకముందు దొరికింది అని చెప్పినా అది తప్పే ఎందుకంటే బైబిల్‌లో చెప్పబడలేదు కదా! పరిశుద్ధాత్మను + ఆయన ప్రేరేపించి వ్రాయించిన మాటలకు చరిత్రలో సాక్ష్యము దొరక్కపోయినా సరే నమ్ముతారో, మనుషులు తమ అనుభవం, అనుభూతి, ఊహను బట్టి వ్రాసిన నేటి చరిత్రను నమ్ముతారో మీకే వదిలివేయుచున్నాను. నమ్మకపోతే వచ్చే నష్టమేమి లేదు గాని నమ్మితే వాక్యానికి, మన విశ్వాసానికి చాలా నష్టమని గ్రహిస్తేనే ధన్యులం.





# 10. క్రీస్తు సిలువ వేయబడలేదా?

నాటి ఆదాము మొదలుకొని నేటి వరకు పుట్టుకొస్తున్న మనుషులందరు తమను పుట్టించిన దేవుని మాటను కాదని, ఆయనను పొగడుతున్నాము, పూజిస్తున్నాం, ఆరాధిస్తున్నాము అనుకొని ఆయనను అవమానిస్తూ తమ క్రియల ద్వారా అవహేళన చేస్తున్నారు. దేవుడొక్కడేనని, ఏకేశ్వర వాదాన్ని నమ్ముతున్నామని, యెహోవాయే అల్లాహ్ అని చెబుతూనే ఆయన చెప్పిన ప్రతి విషయాన్ని కాదంటున్నారు ముస్లిం సోదరులు, దేశ రాజ్యాంగ చట్టాలను గౌరవిస్తూ, సోదర భావాన్ని, ప్రేమతత్వాన్ని, పరమత సహనాన్ని పాటిస్తున్న క్రైస్తవులకు పరమహింసను కలుగజేస్తూ, పైశాచిక ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారు, జెండాలను, సమాధులను, దర్గాలను, అంకెలను పవిత్రమైన వాటిగా ఎంచి విగ్రహారాధన చేస్తున్న వారి వారిని, మతం ముసుగులో దేవుని పేరిట మారణహోమం (జిహాద్) చేస్తున్న తమ జాతి సోదరులను తప్పుడు పనులైన హత్యలు, దొంగతనాలు, దొంగనోట్లు, దొంగ సర్టిఫికేట్లు ముద్రిస్తున్న స్వజాతిలోని అనేకమందిని హెచ్చరించడం కాపాడడం మానేసి, క్రైస్తవులను కాపాడాలనే కంకణం కట్టుకున్న వారిలా కనబడుతున్నారు. యెహోవాయే అల్లాహ్ అంటూ యెహోవాను ఆయన ప్రవక్తలను దూషిస్తున్నారు.

వారు పవిత్ర గ్రంథంగా పాటిస్తున్న పుస్తకంలోనే మీకు ముందున్న గ్రంథాన్ని, గ్రంథ ప్రజలను గౌరవించి వారి ప్రవక్తలను, వారి మాటలను తిరస్కరించకూడదు, కాదనకూడదని వ్రాసి ఉన్నా గ్రహించలేని గుడ్డి వారుగా ఉన్నారు. ఎవరి గ్రంథ ప్రకారంగా మాత్రమే వారి విశ్వాసాలుంటాయనే కనీస అవగాహన లేని అమాయకత్వం లేక మూర్ఖత్వంతో అనేకమంది బైబిల్‌లో తప్పులున్నాయి. అది అనేక మార్పులకు, చేర్పులకు లోనై ఉన్నది గనుక దేవుడు మా ద్వారా మానవాళికిచ్చిన అంతిమ దైవ గ్రంథాన్ని నమ్మి తీరాలని బలవంతం చేయుచున్నారు. అందులో అతి ప్రాముఖ్యమైనది క్రైస్తవ విశ్వాసానికి, బలమైన పునాదికి మూలమైన క్రీస్తు సిలువ మరణం పైననే దాడి చేస్తున్నారు. వీరి మాయ మాటలు నమ్మి ఎంతోమంది బలహీనులైన వారు మోసపోతున్నారు.

తప్పుడు బోధలో, విశ్వాసంలో ఉన్న వారిని రక్షించాలనే తపనతో దేవుని మాటలైన బైబిల్‌ను కాదనకూడదు. యేసు చేసిన త్యాగాన్ని ఎవరూ అవహేళన చేయకూడదు. ఖురాన్ తప్పన్న వారిమీద కేసులు పెడుతూ, దాడులు చేస్తూ, మరణదండన విధిస్తున్నారు గదా. బైబిల్‌ను తప్పని క్రీస్తు మరణం తప్పని అన్న వారిమీద క్రైస్తవులు కూడా కోర్టుకెళితే దాడులకు పాల్పడితే వాతావరణం ఎలా ఉంటుందో ఆలోచించండి. ఈ లాంటి భయంకరమైన శోధన క్రైస్తవులకు ఈ ఆంధ్ర దేశంలోనే కాదు ప్రపంచమంతా ఉంది గనుకనే ఇలా శోధించే వారికి సమాధానంగా ఈ సమాధానం వ్రాస్తున్నాను. క్రీస్తు సిలువ వేయబడలేదనడానికి మూల కారణమైన ఖురాన్ ప్రకారంగా ఆలోచిస్తే..

“వాస్తవానికి వారు (యూదులు) ఆయనను (యేసును) చంపనూలేదు. సిలువపై ఎక్కించనూ లేదు. కాని ఆ విషయంలో వారు భ్రమకు గురిచేయబడ్డారు ఆ విషయం గురించి అభిప్రాయ బేధాలు వ్యక్తం చేసిన వారు కూడా సందేహానికి లోనయ్యారు. దీనిని గూర్చి వారికి అసలు ఏమి తెలియదు. వారు కేవలం ఊహనే అనుసరిస్తున్నారు. వారు నిశ్చయంగా చంపలేదు” (ఖురాన్ 4:157).

(పైమాటలను నేను బైబిల్‌కు, క్రీస్తుకు సిలువకు వ్యతిరేకంగా వ్రాసిన అనేకమంది ముస్లింల పుస్తకాలలో నుండి గ్రహించడమైనది. నా వద్ద ముస్లిం సోదరులు వ్రాసిన అనేక పుస్తకాలు, కరపత్రాలు, సి.డి./ డి.వి.డి.లు, సాక్ష్యాధారాలుగా ఉన్నాయి. పై మాటను తెలుగు ఖురాన్‌లో కూడా చూశాను.)

పైన వ్రాయబడిన మాట ప్రకారంగా యేసును సిలువ పైకి ఎక్కించలేదు అని ఖచ్చితంగా ఉంది. కాని నాతోగాని అనేకులతో గాని వాదించిన ముస్లిం సోదరులు ఆయన సిలువ ఎక్కాడని, పంచ గాయాలున్నాయి. రోమా సైనికుడు బల్లెముతో పొడిచినపుడు రక్తము, నీళ్ళు కారడం తప్పు ఎందుకంటే వైద్యశాస్త్ర పరంగా ఆయన అప్పటికింకా చావలేదు, ఇలా అన్ని విషయాలు ఒప్పుకొని మాట్లాడారు. దానికి వారి అరబ్బు భాషలోని అర్థాలు చెప్పాడు కాని తెలుగు బైబిల్ ఆదిమ, హెబ్రూ, గ్రీకు భాష నుండి తర్జుమా చేయబడింది అని



మరచిపోతున్నారు. బైబిల్‌లో ఉన్న ప్రతీ దానిని అక్షరార్థంగా తీసుకుంటున్నవారు ఖురాన్‌లోని వాటిని కూడా అక్షరార్థముగానే తీసుకోవాలి గనుక వారి గ్రంథమైన ఖురాన్‌లో సిలువ ఎక్కించనూ లేదు అని ఉన్నపుడు, సిలువ ఎక్కించిన తర్వాత జరిగిన వాటి మీద చర్చ చేయగూడదు. ఇది ఖురాన్‌కు వ్యతిరేకంగా మాట్లాడినట్లేనని గమనించి తీరాలి. సిలువ ఎక్కించిన తర్వాత సమాధిలో పెట్టినంత వరకు జరిగిన సంఘటనల మీద జరిగే చర్చల్లేని ముస్లింల పుస్తకాలు, సి.డి.లు ఒక్కటి కూడా లేదు. అనగా ఇటు బైబిల్‌కు, అటు ఖురాన్‌కు వ్యతిరేకంగా వారే మాట్లాడుతున్నారు.

మరో సంగతి అక్షరార్థమే అయితే నిజానికి క్రీస్తును సిలువ వేసి చంపింది ఆనాటి రోమా ప్రభుత్వం దాని సైనికులు మాత్రమే. అక్రమ ఆరోపణలు చేసి ఆయన చావుకు కారణమయ్యారే గాని, వారు చంపనూ లేదు అని చెప్పవచ్చు. బైబిల్‌ను ఆత్మీయంగానే అర్థం చేసుకోవాలి గనుక యూదులే సిలువ వేశారని దేవుడే వ్రాయించాడు. వేసిన వారికంటే వేయించిన వారికే ఎక్కువ శిక్ష గనుక యూదులే క్రీస్తును సిలువ వేశారు, చంపారు అని వాక్యంలో చెప్పబడింది (అపో.కా. 2:22-36, 3:12-18) అందుకే ఆత్మీయంగా ఆలోచించాలే తప్ప అక్షరాన్ని పట్టుకొని వేలాడితే ప్రమాదం సుమా! (2కొరింథీ 3:6) వారి గ్రంథంలో యూదులు భ్రమకు గురి చేయబడ్డారని ఉంది గనుక కొందరు సోదరులు బైబిల్‌లో ఉన్న ‘భ్రమ’ అనే పదం ఎక్కడున్నదో వెదికి దానిని గూర్చి వాదిస్తున్నారు. అనగా పౌలు బోధించిన వాటిని కాదంటూనే ఆయన వ్రాసిన గలతీ పత్రిక నుండి వాక్యాన్ని ఎత్తి ఉదహరిస్తున్నారు. అయితే అది కూడా అలాగుందో లేదో అనగా ఖురాన్ చెప్పినట్లే ఉందా? లేక బైబిల్ చెప్పినట్లే ఉందా? దానిని క్రైస్తవులు అర్థం చేసుకొని వారికి సమాధానం చెప్పలేని స్థితిలో ఉందా?! అని ఆలోచించి వారి (ముస్లింల) మనో నేత్రాలను వెలిగిద్దాం. క్రైస్తవుల విశ్వాసాన్ని బలపరచి దేవుని చిత్తాన్ని నెరవేరుద్దాం. ముస్లిం సోదరులు కూడా క్రీస్తు ద్వారా దేవున్ని చేరేటట్లుగా నిజమైన సత్యాన్ని ప్రకటిద్దాం.

"ఓ అవివేకులైన గలతీయులారా, మిమ్మును ఎవడు భ్రమపెట్టెను సిలువ వేయబడిన వాడైనట్టుగా యేసుక్రీస్తు మీ కన్నుల యెదుట ప్రదర్శింపబడెను గదా?" (గలతీ 3:1)

గలతీ పత్రికలోని ఈ మాటను బట్టి ముస్లిం మేధావులుగా చెప్పుకొంటున్న వారు సిలువ వేయబడిన వాడైనట్లు మీ కన్నుల యెదుట ప్రదర్శింపబడ్డాడు కాని అసలు సిలువ వేయబడలేదనే వాదించారు, వాదిస్తున్నారు. పౌలు బోధలు అర్థం కావాలంటే పేతురు గారు పౌలు గారి గూర్చిన ఇచ్చిన సాక్ష్యము (2పేతురు 3:14-17) గుర్తుంచుకొని, పేతురు గారు లేఖనాలను చదవమని చెప్పినట్లే (1పేతురు 1:3-11) అనగా బైబిల్‌లోని ప్రతి లేఖనమును చదివేటపుడు అది ఏ కాలములో వ్రాయబడింది, ఎవరిని ఉద్దేశించి వ్రాయబడింది, ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు అనే విషయాలు సరిచూసుకొంటూ, పౌలుగారు చేసిన హెచ్చరికతో (2తిమోతి 2:7) ఆలోచించి చదవాలి. అలా కాకుండా కేవలం తప్పుపట్టాలని చదివితే తప్పులో కాలు వేసినట్లే సుమా! పై ప్రశ్నకు సమాధానం చూడండి, దిమ్మతిరిగి, ఒళ్ళ తిమ్మిరెక్కాలి.

యేసును సిలువనెక్కించి, చనిపోయాడని ఆనాటి సైనికులకు రుజువు అయ్యాకనే సమాధిలో పెట్టగా కళ్ళారా చూసింది. యూదులు, రోమా సైనికుల అధికారి, స్త్రీలు, క్రీస్తు శిష్యులు. అయితే పౌలు వ్రాసింది మాత్రం గలతీలోనున్న విశ్వాసులైన అన్యులకు. ఆయనను సిలువ వేసింది క్రీ॥శ॥ సుమారు 29 సం॥లో అయితే గలతీయులకు పత్రిక వ్రాస్తున్నది సుమారు 52లో గనుక 0029లో దూరప్రాంతంలో జరిగిన హత్యను గూర్చి 0052లో ఉన్నవారికి చెప్పాలంటే ఎలా వివరించాలో మీరే ఆలోచించండి. ఒక హత్యను కోర్టులో నిరూపించాలంటే మళ్ళీ ఆ హత్యను ప్రత్యక్షంగా చేసి చూపడానికి వీలు లేదు గదా. హత్య జరిగినట్లు కళ్ళకు కట్టినట్లుగా కోర్టులో ఉన్న జడ్జి గారికి వివరించాలి లేదా మాటల చేతగాని సాక్షాల చేతగాని, క్రియల చేతగాని హత్య నిజంగా జరిగినట్లు ప్రదర్శించాలి. అలాగుననే ఆయన మరణాన్ని గూర్చి చూడని, ఎరుగనటువంటి గలతీయులకు, ఎలా సిలువ వేయబడ్డాడో మాటల చేతనే





జరిగింది జరిగినట్లుగానే ఆయన మరణాన్ని ప్రదర్శించి వారిని నమ్మించాడు. అయితే క్రీస్తు మరణాన్ని వ్యతిరేకించి, నమ్మని యూదులు గలతీయులను భ్రమకు గురిచేశారు, నాటి నుండి నేటి వరకున్న ముస్లింలు సిలువ వేయబడలేదనే భ్రమకు గురి చేయబడి అనేకమందిని భ్రమకు గురి చేస్తున్నారు. గనుక వారిని (గలతీయులను) ఎందుకు తప్పుడు బోధకు భ్రమ చేయబడ్డారు? అని అన్నాడు.

ఇలా ఆలోచిస్తే బైబిల్‌లో అర్థం కాని ప్రతి విషయానికి లేదా ప్రశ్నలకు, అనుమానాలకు సమాధానం దొరుకుతుంది. మరికొందరు ముస్లిం సోదరులు తమ డిబేట్ చర్చలలో బైబిల్ అనే పదం బైబిల్‌లో చూపిస్తే నేను దేనికైనా సిద్ధం అంటున్నారు. బైబిల్ అనే ఇంగ్లీష్ పదం బిబ్లాస్ అనే గ్రీకు పదానికి అనువాదం. బాప్టిజమ్ అనే పదం గ్రీకులో బాప్టిజో అని ఉంటుంది. బైబిల్‌ను తర్జుమా చేసిన వారు ఏ భాషలో ఆ పదాన్ని వాడారు తప్ప మూలభాషలో ఉన్న అన్ని పదాలను బాషాంతరములో అన్నిచోట్ల యధాతథంగా వాడలేదు. బిబ్లాస్ అనే గ్రీకు పదానికి అర్థం గ్రంథముల సముదాయం లేదా గ్రంథపు చుట్టలు లేదా కొన్ని గ్రంథాలను ఏకీకరించిన ఒకే గ్రంథం అని అర్థం. గ్రంథాన్ని ఇంగ్లీషులో బుక్ అని వ్రాశారు. తెలుగులో గ్రంథము లేక గ్రంథపు చుట్ట అని తర్జుమా చేశారు. గ్రంథము, గ్రంథాలు, గ్రంథపు చుట్ట అనేవాటిని సుళువుగా పలకడానికి బైబిల్‌గా నామకరణం చేసిన ఈ పవిత్ర గ్రంథములో ఈ "గ్రంథము" అనే పదం అనేకచోట్ల వ్రాసి ఉంది. అలాగే ఖురాన్‌లో కూడా బైబిల్‌ను గూర్చిన గ్రంథం అని గ్రంథ ప్రజలని చాలా చోట్ల వ్రాసి ఉందే కాని అందులో కూడా బైబిల్ అని లేదు అని గమనించాలి.

మరికొందరు అతి తెలివితో బైబిల్‌లోని గ్రంథాలను వ్రాసిన గ్రంథకర్తలు, సువార్తలు, పత్రికలు వ్రాసిన భక్తులు వాటి క్రింద తమ సంతకాలు చేయలేదు గనుక అవి చెల్లవు అంటున్నారు. ఈ ప్రశ్న వింటే నవ్వాలో, ఏడవాలో తెలియని దశ. ఈలోకంలో మనుషులు వ్రాసిన ప్రతి పుస్తకానికి చివర వారి పేరు, సంతకం ఉంటుంది. తమ ఆత్మకథలో లేక సాక్ష్యాలలో వారు సంతకం చేసి

తీరాలి గూడా.  కాని బైబిల్‌లోని గ్రంథాలు లేదా 66 పుస్తకాలలో ఏ ఒక్క మనిషి ఆత్మకథ లేదు వారు ఊహించి, కల్పించి, కాపీకొట్టి వ్రాసిన పుస్తకాలు అసలే కావు.  వాటిని వ్రాసిన వ్యక్తులందరు మనిషి చేతిలోని పెన్ను వ్రాసినట్లు, దేవుని చేతిలో కలం లాంటివారు.  మనం వ్రాసే పెన్ను రేనాల్డ్స్ కంపెనీదే, నిజానికి వ్రాసింది, పెన్ను గనుక పెన్ను తన పేరు తాను వ్రాసుకోగలదా? అలాగే ఇది దేవుడు జీవుని చరిత్ర గూర్చిన గాథలు, దేవునికి నరులకు మధ్యన చేసిన నిబంధనలు, దేవుడు నరులకిచ్చిన వాగ్దానాలు, ఆజ్ఞలు, ఆశీర్వాదాలు మొ॥ (1పేతురు 1:20,21).  దేవుడు తన ఆత్మ ద్వారా మనుషులను ప్రేరేపించి వ్రాయించాడు.  గనుక ఏ మనిషి తాను కలం లాంటి వాడినే అని గ్రహించి తాను వ్రాసిన గ్రంథం చివరన తన పేరు, సంతకం చేయలేదు.

ఇది గ్రహించని వారు మాత్రమే ప్రశ్నిస్తారు, తాము వ్రాసిన వాటి చివరన తమ పేరు, సంతకం ఉండేటట్లు చూసుకొంటారు.  తమ గొప్పదనాన్ని చాటుకొంటారు.  దేవుడికి ఆకారం లేదు, పేరు లేదు, భాషలన్నింటికి అతీతుడు గనుక ఏ పేరుతో, ఎలా సంతకం చేస్తాడో ఒకసారి ఆలోచించండి.  అందుకనే Gospel according to the Mathews, Luke, Mark అని పైన ఉంటాయి. కాబట్టే బైబిల్‌లోని పుస్తకాల చివర మనుషుల పేర్లు లేవు.  కాని దేవుడు చెప్పాడు, దేవదూత చెప్పాడు, తపశ్శక్తితో లేక దివ్యదృష్టితో వ్రాశాను అని అబద్ధం చెప్పినవారే తమ పేర్లు తమ గ్రంథాల ముందు వెనుకాల వ్రాసుకొంటారు.  ఇది మనుషుల ఆనవాలు లేదా నీతి అని చెప్పవచ్చు.  చదువుకొని, జ్ఞాపకముంచుకొని సుళువుగా అర్థం చేసుకోవడానికి వీలుగా వ్రాసిన వారి శిష్యులు, ఆ తర్వాత భక్తులు బైబిల్‌ను అధ్యాయాలుగా, వచనాలుగా విడగొట్టారు అని సంఘచరిత్ర చెపుతున్నది.

ఇలా బైబిల్‌పై ఎవరికి ఎలాంటి అనుమానాలు, ప్రశ్నలున్నా సాత్వీకంతో సమాధానం చెప్పడానికి మేమెల్లపుడు సిద్ధంగా ఉన్నాం. (2కొరింథీ 10:1-18, 1పేతురు 3:13-22).  ఇక అతి ప్రాముఖ్యమైన అంశం క్రీస్తు సిలువలో చనిపోయి, పాతిపెట్టబడి సమాధిలో మూడు రాత్రింబగళ్ళు ఉన్నాడా? ఉంటే యోనావలే ఉన్నాడా? లేదా అనే అంశాన్ని వివరంగా మరోపుస్తకం ‘‘క్రీస్తు సమాధిలో





3రాత్రింబగళ్లు’’ అనే పుస్తకంలో వివరించాను.  జాగ్రత్తగా చదివి గ్రహించి నోరుమూసుకొనగలరు.  ఈ లోకంలో మనిషిగా పుట్టుకొస్తున్న ప్రతివారికి సిలువే శరణ్యమా? రక్తం చిందించకుండా పాపక్షమాపణ లేదా అని అవహేళన చేస్తున్నవారందరికీ సిలువే శరణ్యం.  క్రీస్తు రక్తం ద్వారానే పాపక్షమాపణ అని ఇది దేవాది దేవుడు మనం పుట్టక మునుపే అనగా జగత్తు పునాది వేయబడక మునుపే ఆయన ఏర్పాటు చేసిన దయా సంకల్పము అనేది అందరూ గ్రహించి తీరాలని (ఎఫెసి 1:1-12) ప్రకటించుచున్నాను.

# 11. క్రీస్తు సిలువలో చనిపోలేదా?

క్రీస్తుకు సిలువ మీద మేకులు కొట్టకముందే తప్పించి, పల్లెటూరివాడైన సీమోను అనువాడిని సిలువలో ఎక్కించి శిక్ష విధించారని కొందరు ముస్లింల నమ్మకము. మరికొందరు సిలువ వేసాక చనిపోక ముందే దించారు సమాధిలో కెళ్ళాక స్పృహలోనికి వచ్చి గాయాలకు మందు పూసుకొన్నారని వాదిస్తున్నారు. అనగా క్రీస్తు సిలువలో చనిపోలేదని నమ్ముతారు. హిందువులు చరిత్రకారులు కూడా క్రీస్తు సిలువ వేయబడ్డాడు కాని త్వరగా చనిపోకముందే ఆయన శిష్యులు సిలువలోంచి కిందికి దించి, కొనప్రాణముండగా చూసి చెట్లు మందులు, లేపనములు రుద్ది పెద్దగాయాలను మాన్పించి యూదులకు భయపడి ఇండియాకు పంపారని వీరి రచనలు చెప్పుచున్నాయి. ఇందులో ఏది నిజమో తేల్చాలి. ఇలా ఒక భయంకరమైన కుట్ర క్రీస్తు మరియు క్రైస్తవుల విశ్వాస పునాదుల యెడల జరుగుచున్నా అనేకమంది క్రైస్తవులు నిమ్మకు నీరెత్తినట్లు ఊరుకున్నారు. ఈవిధంగా క్రీస్తును, ఆయన బోధను నమ్మికూడా అనేకులు, నాస్తికులు, హేతువాదులు, నక్సలైట్లుగా మారి తమ జీవితాలను ముగించుకొంటున్నారు. నిత్యనాశనానికి వెళ్ళిపోతున్నారు. కొందరినైనా అగ్నిలో నుండి లాగి రక్షించాలనే ఉద్దేశ్యంతో 1995 జూన్ 6వ తేదీన విజయవాడ పట్టణంలోని పి.డబ్ల్యు.డి. గ్రౌండ్స్‌లో క్రీస్తు సిలువ వేయబడ్డాడా? "అనే బహిరంగపోటీ చర్చను నిర్వహించి క్రీస్తును సిలువ వేయబడలేదన్న మతచాంధసవాది అయిన అహ్మద్ దీదాద్ అతని అనుచరులైన ఇస్లామిక్ ప్రాపగేషన్ ఇంటర్నేషనల్, సౌత్ ఆఫ్రికా వారి నోరు మూసుకోవాలని హెచ్చరించడము ఆంధ్రదేశంలో చాలామంది క్రైస్తవులకు, ముస్లింలకు కూడా తెలుసు.

క్రీస్తు సిలువలో చనిపోలేదని, తిరిగి లేవలేదనే అపవాదు ఈనాటిది కాదు. అది క్రీస్తు సిలువ మరణం పొంది మూడవ దినాన లేచిన రోజునాడే ప్రారంభమైనదని ఈ అబద్ధమును గూర్చి బైబిల్‌లో కూడా వ్రాయబడి ఉందని ఎంతమందికి తెలుసు ఆనాటి అబద్ధమే చిలవలు పలువలై, కథలై, చరిత్రలై





అనేక రూపాంతరాలు చెంది అనేకులను కలవరపరుస్తునే ఉన్నది. అబద్ధమాడినా అతికినట్లుండాలి అంటారు. కాని ఒక అసంబద్ధమైన అబద్ధాన్ని గూర్చి చూద్దాం. ఒకసారి జాగ్రత్తగా చదివి, ఆలోచించండి.

వారు వెళ్ళుచుండగా కావలి వారిలో కొందరు పట్టణంలోనికి వచ్చి జరిగిన సంగతులన్నింటిని ప్రధాన యాజకులతో చెప్పిరి. కాబట్టి వారు పెద్దలతో కూడి వచ్చి ఆలోచన చేసి ఆ సైనికులకు చాలా ద్రవ్యమిచ్చి మేము నిద్రపోవుచుండగా అతని శిష్యులు రాత్రివేళ వచ్చి అతనిని ఎత్తుకొని పోయారని చెప్పుడి. ఇది అధిపతి చెవినబడిన యెడల మేమతని సమ్మతిపరచి మీకేమియు తొందర గలుగకుండా చేతుమని చెప్పిరి. అప్పుడు వారు ఆ ద్రవ్యము తీసుకొని తమకు బోధింపబడిన ప్రకారం చేసిరి. ఈ మాట యూదులలో వ్యాపించి నేటి వరకు (అనగా మత్తయి గారు సువార్త వ్రాసిన నాటికి అని అర్థం) ప్రసిద్ధమైయున్నది. (మత్తయి 28:11-15).

దేవుని వాక్యమెంత సత్యమో చూడండి. ఇది ఒక కులానికో, మతానికో చెందిన మతగ్రంథము కాదని జరిగింది జరిగినట్లులేదా ఉన్నది ఉన్నట్లు చెబుతుందని ఇప్పటికైనా క్రీస్తు విరోధులుగా గ్రహించాలి. దేవుడొక్కడే గనుక ఆయన గ్రంథము కూడా ఒక్కటే ఉండాలి. మొదటిది - మధ్యలో కొన్ని ఆ తర్వాత అంతిమ గ్రంథాలుండవు. బైబిల్‌లో పాత కొత్త నిబంధనలున్నాయి. అవి ఒక్క గ్రంథంగానే ఉన్నాయి. ఒక దానిమీద మరొక్కటి ఆధారపడి ఉంది. అందుకే బైబిల్ మానవులందరి జీవగ్రంథం అని చెప్పబడింది. ఇంతకీ ప్రధాన యాజకులు చెప్పమన్న అబద్ధములో ఎంతవాస్తవమున్నదో ఆనాటి అధికారులు, సైనికులు, యూదులు ఆలోచించలేకపోయారు. ఎలాగంటే సైనికులు నిద్రపోవుచున్నప్పుడు యేసును ఎత్తుకొనిపోయినవారు ఆయన శిష్యులేనని ఎలా చెప్పగలరో ఆలోచించండి. ఎవరో ఎత్తుకుపోయారంటే నమ్మవచ్చు గాని ఆయన శిష్యులేవచ్చారని నిద్రపోతున్నవారు చెప్పడం ఎంత అసత్యమో చెప్పకనే చెబుతుంది. అలాంటి అసత్యాన్ని ఆనాటి యూదులలో కొందరు నమ్మడం, అది ప్రసిద్ధమవ్వడం సాతాను అతని అనుచరులు పన్నిన కుట్ర అనియు అది

వారి అతి తెలివిని దర్శనం అని తెలివి గలవారు ఇట్లే గ్రహించగలరు. అయితే అబద్ధాన్ని ఎంత త్వరగా నమ్ముతారో జనులు అంతే త్వరగా మరచిపోతారు. అలాగే సత్యాన్ని ఆలస్యంగా నమ్మినా బలంగా నమ్ముతారు. లేదా నిజం నిలకడ మీదనే తేలుతుంది అనే నానుడి గుర్తుకు తెచ్చుకోండి. మరో విషయం క్రీస్తు చనిపోగానే ఒక రోమన్ సైనికుడు ఈటెతో ఆయన ప్రక్క (డొక్క)లో పొడవగా రక్తము నీళ్ళలా చిమ్మింది. ఇది అనగా సిలువపై చనిపోవడం వైద్యశాస్త్ర ప్రకారంగా తప్పు అని **Judge EB Docker** అనే జర్మన్ వైద్య నిపుణుని విశ్లేషణ గ్రంథాన్ని చూపిస్తున్నారు. (అది 1897-1923 మధ్యన వైద్యుడిగా చేసిన వాడి అభిప్రాయం) నేటి ఆధునిక వైద్యశాస్త్ర ప్రకారం ఇదీ అనగా వారి వాదన గూడా తప్పే. ఒక వ్యక్తి చావును ఈ రోజు వైద్య శాస్త్ర ప్రకారమే రెండు రకాలుగా నిర్వచించుచున్నారు. (1) బ్రెయిన్ డెత్ (2) ఫిజికల్ డెత్. అనగా గుండె ఆగిపోయిన తర్వాత కూడా కొన్ని గంటలు మెదడు బ్రతికే ఉంటుంది. లేదా బ్రెయిన్‌డెత్ జరిగినా శరీరం కొంతకాలం బ్రతుకుతుంది. మనిషి చనిపోయాడని గుండె ఆగిపోవడం, లేదా శ్వాస ఆగిపోవడం చూసి చెప్పిన తర్వాత సుమారు 6 గంటల వరకు శరీరంలోని అవయవాలలో జీవం (ప్రాణం) ఉంటుందని నేటి వైద్యశాస్త్రం చెబుతుంది. అందుకే నేడు మనుషులు ప్రమాదంలో చనిపోతే సుమారు 6 గం॥లలోపుననే ఆ శరీరంలోంచి తీసిన అవయవాలను తీసి వేరొకరికి అమర్చి అనేకులను బ్రతికిస్తున్నారు అనే సంగతిని జ్ఞాపకము చేసుకోలేకపోతున్నారీ వితండవాదము చేస్తూ మోసపోతున్న అమాయకులు. మనిషి ప్రాణం అనగా రక్తం గనుక ఆ రక్తానికి మూలమైనది లేదా శరీరం గనుక కొంచెం వేడిగానే ఉంటుంది అని చెప్పవచ్చు.

యేసు సిలువలో మరణించింది సుమారు 3 గం॥లకు ఆయన శవాన్ని సా॥ 6 గంటలలోపు దించి సమాధిలో పెట్టాలి గనుక వెంటనే ఆయన చావును నిర్ధారించుకోవడానికి బల్లెంతో శరీరంలో ఒకపోటు పొడిచినాడు. అప్పటికి ఇంకా రక్తం గడ్డకట్టలేదు గనుకనే, రక్తం, నీరు చిమ్మాయి అని తెలుసుకోవాలి. అయినా అక్కడ ఉండి ప్రత్యక్షంగా చూసినవాడు (యోహాను). ఇది ముమ్మాటికి సత్యం





అని ప్రత్యేకంగా చెప్పాడు. వారు యేసునొద్దకు వచ్చి, అంతకు ముందే ఆయన మృతి పొంది యుండుట చూచి (రుజువు చేసుకొని) ఆయన కాళ్ళు విరుగగొట్టలేదు గాని, సైనికులలో ఒకడు (అనుమానంతో) ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను, వెంటనే రక్తమును, నీళ్ళను కారెను. ఇది చూసినవాడు సాక్ష్యమిచ్చుచున్నాడు, అతని సాక్ష్యము సత్యమే. మీరు నమ్మునట్లు అతడు సత్యము చెప్పుచున్నాడని ఆయననెరుగును. (యోహాను 19:33-35). మనిషి రక్తంలో ప్రాణం ఉంటుంది అని దేవుడు మనకు క్రీస్తు పూర్వం 1500 సం॥ల క్రితమే చెప్పాడు (ఆది. 9:5, లేవి 17:11-13). పిలాతు ఇంతలోనే క్రీస్తు చనిపోయెనా అని ఆశ్చర్యపోయాడనేవారు అదే యోహాను సువార్తలో "ఆయన తన ప్రాణాన్ని + ఆత్మను తండ్రికి అప్పగించెను అనే మాటను మరచిపోతున్నారు మరియు అందరిలా కాకుండా ఈయన పాప పరిహారార్థం మరణించడానికే నియమింపబడ్డాడు గనుక దేవుడాయన మరణ వేదనను త్వరగా విన్నాడు.

ఈ విషయం మీదనే చర్చ, అబద్ధ నిరూపణలు రాబోతాయని తెలిసిన దేవుడు, యోహాను గారి ద్వారా నేను ప్రత్యక్షంగా చూసాను అంటున్నాడు. అయినా ఆ అబద్ధం రానే వచ్చింది. ఇలా ఎన్నో విషయాలను డా॥ వేదవ్యాస్ గారు, విజయవిహారం అనే పత్రికలో, ద డావిన్సీ కోడ్ అనే నవల రచయిత ఇంకా అనేకులు వ్రాస్తూనే ఉంటారు. అవి కనుమరుగైపోతూనే ఉంటాయి. దేవుడు, ఆయన సత్యము ఎప్పుడు - సత్యమే గనుక దానిని ఆపేవారు కొద్దిసేపు ఆపగలరేమో గాని ఎల్లవేళల్లో ఆపలేరు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు. అన్న విధంగానే అబద్ధాన్ని అడ్డుపెట్టి దేవుని కాంతిని (వెలుగు) ఆపగలరా? అందుకే లేఖనాల ప్రకారమైన సిలువను గూర్చిన వార్తను అనగా సిలువ వేయబడిన క్రీస్తును మరియు సిలువ వేయబడిన తర్వాత స్థాపింపబడిన రాజ్యమును, ఆ రాజ్యానికి సంబంధించిన రాజ్య సువార్తను ప్రకటింపమన్నాడు. అప్పుడే అంతం వస్తుందని కూడా చెప్పాడు క్రీస్తు (మత్తయి 24:14). కాబట్టి దానినే బహుబలంగా ప్రకటించారు అపోస్తలులు.

బైబిల్ అంతా చదివాక, అందులో ప్రతి చిన్నవిషయాన్ని గూడా సందర్భాన్ని మరియు అవసరాన్ని బట్టి వ్రాయించిన దేవుడు. క్రీస్తు జన్మదినం, మరణదినం యొక్క ఆధారాలను మాత్రం, చరిత్రకారులకు, బైబిల్ గ్రంథకర్తలకు అందకుండా చేశాడు. దీనిని గూర్చి చాలాసార్లు ఆలోచించాను. మానవ మస్తిష్కం (చరిత్ర, సైన్సు) సాక్ష్యం కావాలని, ఆలోచిస్తుందని ఎరిగిన దేవుడు ఎందుకు సాక్ష్యం చూపించలేదు. అని బైబిల్ అంతా చదివితే అప్పుడు ఒక ప్రవచనం కనబడింది. మరియు చేతి సహాయం లేక తీయబడిన ఒక రాయి ఇనుమును, మట్టియు, కలిపిన ఆ ప్రతిమ యొక్క పాదముల మీద పడి దాని పాదములను తుత్తునియలుగా విరుగగొట్టునట్లు తమరికి కనబడెను. ప్రతిమను విరుగగొట్టిన ఆ రాయి సర్వభూతలమంతా మహా పర్వతమాయెను. చేతి సహాయము లేక తీయబడిన ఆ రాయి (దానియేలు 2:34-45) యేసుక్రీస్తే గనుక ఆయనకు చేతి సహాయం అనగా ఈలోకం, చరిత్ర సాక్ష్యంగా అవసరం లేదు అనేది దేవుని చిత్తంగా గ్రహించాలి. అయినా డిసెంబర్ 25 క్రీస్తు జన్మదినమని, పశువుల పాకే క్రీస్తు జన్మస్థలమని ఇప్పటికి అనేకులు వ్యర్థమైన ఆరాధనలు చేస్తూ మోసపోతూ, అనేకులను మోసపరుస్తున్నారు. అంటే క్రీస్తును, నమ్మాలన్నా, నమ్మించాలన్నా దేనిని సాక్ష్యంగా చూపించనవసరం లేదు, బలవంతంగా నమ్మించనవసరం లేదు. కేవలం ఆయన మాటను లేదా క్రీస్తు సువార్తను ప్రకటిస్తే చాలు. నమ్మినవాడు రక్షింపబడుతాడు, నమ్మినవారికి శిక్ష విధించబడుతుంది (మార్కు 16:15,16) చూచి నమ్మిన వాడికన్నా చూడక నమ్మిన వారే ధన్యులు (యోహాను 20:29) "వెలిచూపుల వలన కాక విశ్వాసము వలన మేము నడుచుకొనుచున్నాము. (2కొరింథీ 5:6) - విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమై ఉన్నది అనుటకు రుజువైయున్నది. దానిని బట్టియే పెద్దలు సాక్ష్యం పొందిరి (హెబ్రీ 11:1,2).

ఇలా క్రీస్తు పూర్వం, క్రీస్తు తర్వాత కూడా కనబడని, దేవుడు, ఆయన మేలులు, పరలోకం కూడా ఉన్నాయి అని ప్రవక్తలు, విశ్వాస వీరులు, అపోస్తలులు నమ్మారు. ఇప్పటిలాగా ఆనాటి పవిత్ర స్థలాలలోనో సైన్సు చెప్పే ఆధారాలనో,





మృత సముద్రపు వ్రాత ప్రతులలోనో మోషేకిచ్చిన పలకలో, ఫరో సమాధిలో దొరికే వ్రాతలో నోవాహు ఆర్క్ అనగా ఓడ ముక్కనో, సొలోమోన్ మైన్స్‌నో చూసి నమ్మలేదు ఆనాటి వారు. ఇలా శాస్త్రపరమైన, చరిత్రపరమైన రుజువులు గూడా చూపించనవసరం లేదు అది దేవుని చిత్తం. గనుకనే చరిత్రలో ఆయన పుట్టుకను గూర్చిన సాక్ష్యం లేకుండా ఆయనే (దేవుడే) చేస్తే, క్రీస్తు పుట్టుక గురించి చరిత్రలో సాక్ష్యం లేదు అని వీరు చెప్పడం విడ్డూరమే. ఎందుకంటే వీరికి బైబిల్‌పైన అవగాహన లేదు గనుకనే అలామాట్లాడారు. నేడు మనం కూడా కొంచెం ఆలోచించి వాక్యాన్ని ప్రకటించాలనే సంగతి అర్థమవుచున్నది. చరిత్ర సైన్సు సాక్ష్యం లేకపోయినా నమ్మాలి. బైబిల్‌లో చెప్పబడిన ప్రాంతాలు, పరికరాలు ఏమి లభ్యమైనా, లభ్యం కాకపోయిన నమ్మాలి. చూసిన దాన్నే నమ్మేవాడు గొప్పవాడా! పెన్నును కన్నులారా చూసి ఇది నిజంగా పెన్ను అనేవాడు గొప్పా? పెన్నును కనుగొని, దానిని తయారు చేసిన కంపెనీ ఎక్కడుందో, ఎలా ఉందో చూడకపోయినా, ఫలానా పెన్ను మంచిది, అది బాగా వ్రాస్తుంది అని వాటిని చూసినవాడు చెప్పినాక తాను చూడకుండానే నమ్మినవాడు గొప్పా? ఇప్పుడు రోగం బాగా కాకపోయినా, ఉద్యోగం దొరికినా, ఊడినా... ఇలా లోకంలో ఏది శరీరకంగా లభించకపోయినా అనగా అనుభవంలోకి రాకపోయినా నమ్మాలి.

కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 15వ అధ్యాయం. అంతా క్రీస్తు మరణ, సమాధి, పునరుత్థానం గూర్చి వ్రాయబడినది. క్రీస్తు మృతులలో నుండి లేపబడినవాడు అలా లేపబడనియెడల మా విశ్వాసం, మా ప్రకటన వ్యర్థమేనని పౌలుగారు చాలాబలంగా మాట్లాడాడు. చనిపోయినవారు ఎలా లేస్తారు. వారెట్టి శరీరాలతో వస్తారు అని అడిగిన వాడిని ఒరే అవివేకి అని సంబోధించి మనం విత్తిన గింజ, భూమిలోపడి చచ్చిపోతేనే ఒక అందమైన చెట్టుగా వస్తుంది అని చెప్పి నేటి వృక్షశాస్త్రమును అధిగమించినదీ వాక్యం అంటాడు. ప్రకృతి సంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మసంబంధమైన శరీరంగా లేపబడుతుంది అన్నాడు. క్రీస్తు శరీరం కూడా ప్రకృతి సంబంధమైనదిగా విత్తబడి అంటే భూమిలో పాతిపెట్టబడి చనిపోయి మహిమ శరీరంగా మార్చబడి, సమాధిలోనుండి అనగా

భూమిలోనుండి లేచాక అందరికి కనబడ్డాడు అని వ్రాశాడు. అపోస్తలులు అందరూ క్రీస్తు సిలువను, ఆయన త్యాగాన్ని కళ్ళారా చూసి దానిని గూర్చి సాక్ష్యమిచ్చారు. ఎన్నిరోజులైనా ఎన్నివాదనలున్నా, క్రీస్తు మాత్రం సిలువ వేయబడ్డాడు అది ఎవ్వరూ కాదనలేని పచ్చి నిజం. మనం వేసే ప్రతి ప్రశ్నకు, అనుమానానికి బైబిల్‌లోనే మరోచోట సమాధానం దొరుకుతుంది. దేవుని వాక్యప్రకారంగా, ఆయన సంకల్పానుసారంగా క్రీస్తుసిలువ వేయబడ్డాడు అనేది ఎవ్వరూ కాదనలేని నిజం. నమ్మని వాడిని బ్రతిమాలో, బెదిరించో, ఛాలెంజ్ చేసో ఏదో ఆశ చూపించో నమ్మించవలసిన అవసరం మాకు (క్రైస్తవులకు) ఎంత మాత్రము లేదు. పనికి మాలిన మతం మాత్రం మార్చుకోమని బ్రతిమాల కూడదు మారాల్సింది మనిషియొక్క మనసు మాత్రమే అని దేవుని వాక్యం చెప్పింది. మరియు బైబిల్లో తప్పులున్నాయి, అందులో ఉన్న గొప్పతనమేమిటి అని అడిగి అనుమానపడి ప్రశ్నిస్తున్న వారికి మాత్రమే ఈ సమాధానాన్ని ప్రకటిస్తున్నాము. విన్నవారికి మేలు, వినని వారిని దేవుడే శిక్షిస్తాడు. మాపని మేం చేస్తున్నాము. ఎవరు మారితే వారికి లాభము, దేవునికి లేదు లాభం, మాకు లేదు.



42

# 12. సిలువ వేయబడిన క్రీస్తు బోధ?

సిలువ వేయబడిన క్రీస్తు బోధ - సిలువ వేయబడని క్రీస్తు బోధలోని తేడా ఈపాటికే మీరు గ్రహించారని అనుకొంటున్నాను. అయినా మరోసారి ప్రత్యేకంగా మీరంగీకరించిన ఈ బోధనే చక్కని వాక్యానుసారమైన సాక్ష్యాధారంతో మీ ముందుకు తెస్తున్నాను ఎందుకంటే మనకు మతి మరుపు సహజం (1కొరింథీ 15:1-3) కదా! ఎన్నిసార్లు చెప్పినా, ప్రతి సారి సరిక్రొత్తగా, అద్భుతంగానే ఉంటుంది క్రీస్తుబోధ. సిలువ వేయబడని క్రీస్తు యూదుడు, ధర్మశాస్త్రానికి లోనై, దానిని నెరవేర్చడానికి వచ్చానని చెప్పేవాడు (మత్తయి 5:17). సిలువ వేయబడిన క్రీస్తు ధర్మశాస్త్రాన్ని కొట్టి వేసినవాడు, సర్వలోకాన్ని రక్షించటానికి వచ్చినవాడు (ఎఫెసి 2:11-22). ఇద్దరు వేర్వేరు కాదు. ఒక్కడే సిలువకు ముందు సిలువ తర్వాత బోధించిన బోధలోని మార్పును బట్టే అలా చెబుతున్నాడు లేదా పిలుస్తున్నారు పౌలుగారు. ఈ తేడా తెలియక నాటి యూదులు, నేటి క్రైస్తవులు, క్రైస్తవేతరులు మరియు నాస్తిక హేతువాదులు బైబిల్ పై నానా రకాలుగా వ్యాఖ్యానిస్తూ తమ బ్రతుకు యొక్క పరమార్థాన్ని ఈ సృష్టి రహస్యాన్ని ఈ సృష్టికర్త యొక్క సంకల్పాన్ని (ఎఫెసీ 1:3-12) బైబిల్ చదివి అయినా గ్రహించి అర్థం చేసుకోలేకపోవుచున్నారు.

“సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెఱ్ఱితనము గాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి ఇందు విషయమై “జ్ఞానుల జ్ఞానమును నాశనముచేతును, వివేకుల వివేకమును శూన్యపరతును” అని వ్రాయబడియున్నది. జ్ఞాని ఏమయ్యెను! శాస్త్రియేమయ్యెను. ఈలోకపు తర్కవాది ఏమయ్యెను! ఈ లోకజ్ఞానమును దేవుడు వెఱ్ఱితనముగా చేసియున్నాడు గదా! దేవుని జ్ఞానానుసారముగా కాక లోకము తన జ్ఞానము చేత దేవునిని ఎరుగకుండినందున సువార్త ప్రకటనయను వెఱ్ఱితనము చేత నమ్మువారిని రక్షించుట దేవుని దయాపూర్వక సంకల్పమాయెను. యూదులు సూచక క్రియలు చేయమని అడుగుచున్నారు. గ్రీసు దేశస్థులు జ్ఞానమును వెదుకుచున్నారు. అయితే మేము సిలువవేయబడిన క్రీస్తును

ప్రకటించుచున్నాము. ఆయన యూదులకు ఆటంకము గాను అన్యజనులకు వెర్రితనముగాను ఉన్నాడు. యూదులకేమి గ్రీసు దేశస్థులకేమి, పిలువబడిన వారికి క్రీస్తు దేవుని శక్తియు, దేవుని జ్ఞానమునైయున్నాడు. (1కొరింథీ1:18-24).

సిలువను గూర్చిన వార్తను అనగా క్రీస్తు మనలను మన పాపాల నుండి రక్షించడము కోసం సిలువలో మరణించి సమాధి చేయబడి తిరిగి మూడవ దినమున లేపబడ్డాడు (1కొరింథీ 15:1-3) అనే వార్తను ఎన్నో కష్టనష్టాలకోర్చి వాడవాడకు ప్రపంచంలోని మారుమూల గ్రామాలనుండి మహానగరాలలో ప్రకటిస్తుంటే నశించేవారు అనగా ఎల్లప్పుడు ఉండేవారు కాదు అన్నమాట, నశించే ఈలోకం శాశ్వతము అనుకొని నాశనము లేని పరలోకాన్ని నమ్మం అని తమ శక్తి, జ్ఞానము, సంపద, కులం, మతం, బలం, బలగంల యందు ఆశకలిగి జీవిస్తున్నవారికి ఇది వెఱ్ఱితనముగా కన్పించుచున్నది అంటున్నాడు దేవుడు. ఎవడో తెలివిగలవాడు సృష్టించిన మతం అనో, బతక నేర్చిన వాడు పుట్టించిన బైబిల్ దేవుడనో, విదేశీ ధనానికి బాగా ఆశపడ్డారని, తలంచి మనల్ని పిచ్చివాళ్ళుగా చూస్తున్నారీ మతపిచ్చివాళ్లు.

ఈ ఆస్తి, అంతస్తు, శరీరం, లోకం మాయమై నశించి పోతుంది అంటే పిచ్చోడు అంటున్నారు గాని ఈ సృష్టి ఆనాటి నుండి ఈనాటి వరకు ఎంత నాశనమయిందో, ఎన్నో జంతువులు, చెట్లు, దేశాలు, రాజులు, రాజ్యాలు ఇండ్లు, కోటలు ఇలా రోజు, రోజుకు ఎన్నో నశించుచున్నాయి. ఒకనాడు నేను / నీవు ధరించుకొన్న శరీరము కూడా నశిస్తుంది అని తెలిసినా నమ్మలేని అజ్ఞానపు దశ. అందుకే సిలువను గూర్చిన వార్త నశించి, అనగా తమ ఆత్మను నరకాగ్నికి నడిపించుకొంటున్న వారికి నిజంగా వెర్రితనమే. అయితే దానిని నమ్మేవారికి దేవుని శక్తి అంటున్నాడు. దేవుడు లేడు, పరలోకం లేదు, క్రీస్తు సిలువ మరణం, పునరుత్థానం ఇదంతా వెఱ్ఱి బూటకం, చనిపోయాక ఏం అవుతుందో ఎవరికి తెలుసు తిను, త్రాగు, సుఖించు అనేవారు ఒకసారి ఆలోచించండి. దేవుడు లేడు అనుకొని చనిపోయామనుకో తీరా చనిపోయిన తర్వాత దేవుడు పరలోకం, క్రీస్తు కనిపించారనుకోండి అప్పుడేంటి మన పరిస్థితి? చేతులు కాలాక ఆకులు





పట్టుకొందామన్నా ప్రయోజనం ఉండదు. దేవుడు ఉన్నాడు నిజమే లేక సత్యమే అని నమ్మి దేవుని మాటల ప్రకారం బ్రతికి నీ ఒంటిని, ఇంటిని, ఊరు-వాడను ఇలా మన దేశాన్ని ఒక దేవాలయంగా మార్చి చనిపోయాక, దేవుడు కాని, దేవలోకం కాని లేకపోయినా వచ్చే నష్టం లేదు. నిజంగా ఉండక పోయినా నష్టం లేదు. కాని ఒకవేళ ఉంటే నీ పరిస్థితి అగమ్యగోచరం కాదా! అందుకే ఈ లోకపు తర్కవాది ఏమాయెను? అని అంటున్నాడు. హేతుబద్ధంగా తర్కించితే దేవుడు చెబుతున్న మాట ఎంత వాస్తవమో ఒకసారి ఆలోచించి తర్కించుకోండి.

మనిషి జ్ఞానం, శాస్త్రం (సైన్సు/టెక్నాలజి) ఇవన్ని సృష్టిలోని పదార్థాన్ని చూసి, దానిలోని మార్పులను అనుభవంలోనికి తీసుకొని ప్రతి దానికి మనిషి చేతనే ఒకో పేరుపెట్టబడిన శాస్త్రాలివి. మానవజ్ఞానం ఒక భూకంపాన్ని, తుఫాన్‌ను, సునామీలను ఆపగలదా? ప్రకృతి కన్నెర్రజేస్తే విలవిలలాడే మనిషి, దేవున్ని, ఆయన జ్ఞానాన్ని ఏనాడైనా ఎదిరించగలడా? భూమి ఉంది గనుక భూగర్భశాస్త్రం అని పేరు పెట్టి అందులోని మార్పులను కనిపెట్టగలుగుతున్నావు. అవిమారుతాయి అని చెప్పుతున్నావే గాని ఎందుకు మార్పులు చోటుచేసుకుంటున్నాయో చెప్పగలరా? ఈ మానవులు. అందుకే మనిషి తన జ్ఞానం మీద ఆధారపడితే ఆ జ్ఞానమును నాశనము చేస్తాను అంటున్నాడు. భూమి మీద ఆధారపడితే ఆ జ్ఞానమును (జియాలజీని) నాశనము చేస్తాను అంటున్నాడు. భూమి ఆకాశం నాశనమయితే, జియోలజీ, కాస్మాలజీ నాశనమవుతాయి గదా! ఆలోచించండి. దేవుని జ్ఞానానుసారముగాకాక లోకము తన జ్ఞానముచేత దేవునిని ఎరుగకుండినందున అన్నాడు. దేవుని మాట చొప్పున ఈ విశ్వాన్ని అందులోని సమస్తాన్ని లోబరుచుకొని సృష్టించిన వాడికి లోబడితే, మన జ్ఞానం మనకు చాలా ఉపయోగపడుతుంది.

కొన్నికోట్ల సంవత్సరాల వయస్సు కలిగిన ఈ ప్రకృతిలో కొన్ని వేలు, లక్షలు సం॥ల వయస్సు లేదా చరిత్ర గలిగిన మనిషి బ్రతుకులో, కొన్ని వందల సంవత్సరాల బ్రతుకు లేదా ఆయుష్షు కల్గిన మానవ జ్ఞానం ఏపాటిది. ఒకప్పుడు నక్షత్రాలు కదలవు. భూమి బల్లపరుపుగా ఉంది అన్నీ భూమి చుట్టూ

తిరుగుతున్నాయి అన్నది. ఇదే మానవజ్ఞానం "కాని దేవుని జ్ఞానం" అనగా బైబిల్‌లో నక్షత్రాలు కదులుచున్నాయి. భూమి తన స్థానంలోంచి, కదులుతుంది. అది ఒక గోళం అని కూడా చెప్పింది. (యోబు 37:12, 38:1-41, యూదా 13, మత్తయి 2:9) మనిషి జ్ఞానం, శాస్త్రం కాలానుగుణంగా అనేక మార్పులకు చేర్పులకు ఎప్పుడు గురియగుచునే ఉన్నది. కాని దేవుని శాస్త్రం. జ్ఞానం కోటానుకోట్ల సంవత్సరాలైనా మార్పు లేనిది అని మరిచిపోవద్దు.

ఈరోజు ఈ ప్రపంచంలో ప్రకటింపబడుతున్న ఈ రాజ్య సువార్తను పిచ్చిపని అంటున్న పిచ్చివాడి, పిచ్చి కుదరాలంటే, పిచ్చి ఆసుపత్రే దిక్కు గాదా. ఎందుకంటే పాము కరచిన వాడికి విషం దిగాలంటే పాము విషంతో తయారుచేయబడిన "ఎంటివీనమ్" మాత్రమే మందు గనుక వజ్రాన్ని వజ్రంతోనే కోయాలని నీవనుకొన్నట్లే, ఏ చెట్లు తింటే పిచ్చి లేస్తుందో, అదే చెట్ల నుండి తీసిన మందుతో తయారు చేయబడిన నిద్రమత్తు టాబ్లెట్లు, ఇంజక్షన్లుతో పిచ్చి కుదురుతుందని నీవు నమ్ముతున్నావు గనుక సువార్త ప్రకటనయను వెఱ్ఱితనము చేతనే నీవెర్రిని (పిచ్చిని) కుదురుస్తాను అది నా దయాపూర్వక సంకల్పం అంటున్నాడు దేవుడు. ఇది మనం పుట్టక మునుపే అనగా ఈ లోకములో శాస్త్రం, జ్ఞానం, సూపర్ స్పెషాలిటీ వైద్యం పుట్టకముందే వ్రాయించిన మాటలివి.

ఇంకొక మాట పిచ్చి వాడికి లోకమంతా పిచ్చి వాళ్ళలాగే కనపడుతుంది అంటారు. ఏ పిచ్చివాడు నేను పిచ్చివాడిని అని ఒప్పుకోడు. నేను మంచోన్ని మీ అందరికే పిచ్చి అని దబాయిస్తాడు. గదా! నశించిపోతున్న వెర్రివాడికి సిలువను గూర్చిన వార్త వెర్రితనముగా అన్పిస్తుంటే అదే వెర్రితనము చేతనైనా వారిని రక్షించాలనుకొంటున్నాను అంటున్నాడు దేవుడు. ఆహా దేవుని బుద్ధి, జ్ఞానములు ఎంతో గొప్పవి. మనిషి అనుకున్నట్లు ఆయనకే గనుక వెర్రితనము ఉంటే అది మనిషి జ్ఞానం కన్నా గొప్పది అంటున్నాడు. ఆయన వెర్రోడు అయితే మనం నమ్ముకొన్న ఈ లోకం, దాని జ్ఞానం కొన్ని సెకన్లలో మాడి, మసైపోతుంది. గనుక మన జ్ఞానం కన్నా ఆయన వెర్రితనమే గొప్పది అంటున్నాడు. ఇదే సిలువ వేయబడిన క్రీస్తు బోధలోని ఒక ప్రధానాంశం అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి.





నాటియూదుల నుండి నేటి క్రైస్తవుల వరకు సూచక క్రియలు అనగా అద్భుతాలు మహిమలు, స్వస్థతలు, శరీర సంబంధమైన లాభాలు కోరుతున్నారు. గ్రీసు దేశస్థులు అనగా అన్యులు జ్ఞానాన్ని వెదుకుచున్నారు. క్రీస్తును నమ్మని వాళ్ళు జ్ఞానం, సైన్సు టెక్నాలజీ అంటున్నారు. అయితే సూచక క్రియలు కావాలనే వాడికి, జ్ఞానాన్ని వెదుకుతున్నవానికి "మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటిస్తున్నాం" అంటున్నాడంటే, సిలువ వేయబడిన క్రీస్తులో జ్ఞానం ఉంది, దేవుని శక్తి ఉంది, మానవుడికి కావలసినదంతా ఉంది అన్నమాట. క్రీస్తు మతం కాదు, క్రైస్తవులు మతపిచ్చి వారు కాదు, మనుషులను జ్ఞానవంతులుగా చేసేవారు అన్నమాట. తెలియని వారికి తెలియజెప్పేవారు అయితే ఇందులో కూడా దొంగలు, మతమూర్ఖులు కొందరున్నారు. అయితే అలాంటి మనుషులను చూసి దేవున్ని వెక్కిరించకూడదు. ఆయన జ్ఞానాన్ని కాదనకూడదు.

ఉదా : ఈనాడు దేశంలోని ఎంత గొప్ప మేధావులనడిగినా, మతపిచ్చోళ్ళనడిగినా, మరెవ్వరినడిగినా, విత్తనం ముందా? చెట్టుముందా? కోడిగుడ్డు ముందా? కోడి ముందా! అని అడిగితే ఇది చాలా కష్టమైన ప్రశ్న ఎవ్వరు ఇది చెప్పలేరు అంటారు. మనం సమాధానం చెప్పబోతే ఏమాత్రం ఆలోచించకుండా లేదా అహానికి పోయి వితండవాదంలోని కెళుతారు గదా! అయితే ప్రతి దానికి ప్రారంభం అనేది ఉంటుంది. ఈ సకల చరాచర సృష్టికి కూడా ప్రారంభం ఉంది. అందుకే దేవుని జ్ఞానంలోని ప్రారంభం అనగా బైబిల్‌లోని ఆదికాండంలోనికి వెళ్ళితే ముందే చెట్టుపుట్టింది ఆ చెట్టు నుండి విత్తనం పుట్టింది, ఆ తర్వాతే ప్రతీసారి విత్తనం నుండే చెట్టుపుడుతుంది, పుట్టాలి. ఇది సృష్టి క్రమము. (ఆదికాండము 1:11-13) ఓ మనిషి ఇది నీ జ్ఞానానికి అందలేదు అంటున్నావు గనుక ఈ జ్ఞానం అందినవాడు చెప్పింది వినాలి అది కనీస జ్ఞానం. అలాగే పక్షులు, కోడి, జంతువులు ముందే పుట్టాయి. ఆ తర్వాత అవి గుడ్లు పెడితే ఆ గుడ్లు పొదగబడి అందులోంచి పిల్లలు వస్తాయి (ఆది.కాం. 1:20-25) ప్రారంభంలో దేవుడు సృష్టిలోని జీవరాశులన్నింటిని పుట్టించి తన కార్యముల నుండి విశ్రమించాడు. ఇపుడు మనిషికనుక్కుంటున్న కొత్త

జాతులేమైనా ఉంటే అవి అపుడే పుట్టినవి. ఇప్పుడు కొన్ని జాతులు అంతరిస్తున్నాయి అంటే అవి మళ్ళీ పుట్టవు. గుడ్డు పెట్టడానికి కోడి ఉండాలి లేకపోతే గుడ్డు ఉండదు కోడి ఉండదు. అలాగే చెట్టు మిగతాదేదైనా. కాబట్టి ఇక ముందు విత్తనంకన్నా చెట్టె ముందు, గుడ్డుకంటే కోడే ముందు అని ప్రతివారు (క్రైస్తవులు) చెప్పాలి. ఇది దేవుని మహాజ్ఞానం. బైబిల్ మతం కాదు. మానవత్వానికి కావలసిన అత్యవసరమైన కనీస జ్ఞానం.

అలాగే కనబడే ఈ భూమి కనబడని పదార్ధము చేత కలుగజేయబడింది అని దేవుడు ఎపుడో చెప్పాడు (హెబ్రీ 11:3). ఈ రోజు బిగ్‌బ్యాంగ్ థియరీ కూడా కనబడే ఈ ప్రకృతి కనబడని ప్రేలుడు వలన, శబ్దం పుట్టి, శబ్దం వలన శక్తి పుట్టి, శక్తి పదార్ధముగా మారింది అని చెబుతుంది ఈ మానవశాస్త్రానికి మూలం ఆ దేవుని శాస్త్రం. అదే మానవుడికి దేవుడిచ్చిన దేవుని వాక్కు, ప్రవచనాలు, లేఖనాలు లేదా పాత క్రొత్త నిబంధనలుగా పిలువబడుచున్న ధర్మశాస్త్రం. "నేను యేసుక్రీస్తును అనగా, సిలువ వేయబడిన క్రీస్తును తప్ప మరి దేనిని మీ మధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని. మరియు బలహీనతతోను, భయముతోను, ఎంతో అణుకువతోను, మీయొద్దనుంటిని. మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమునాధారము చేసుకొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొని యుండవలెనని నేను, మాటలాడినను, సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక పరిశుద్ధాత్మయు, దేవుని శక్తియు కనపరుచు దుష్టాంతములనే వినియోగించితిని" (1కొరింథీ 2:15).

పౌలు సువార్తను బోధించేటప్పుడు ఎంతో భయముతోను, అణుకువతోను ఉన్నానని చెబుతూ చెప్పేటప్పుడు స్వంత జ్ఞానాన్ని పెట్టకుండా, కేవలం లేఖనముల నుండి ఉదాహరణలు చూపించి వ్రాసాడు. స్వంత అనుభవాలు కూడా లేకుండా ఏ మాత్రం వాక్చాతుర్యం లేకుండా క్రీస్తును గూర్చి ఉన్నది ఉన్నట్లు ధైర్యంగానే బోధించాడు.





నాలుగురోజుల క్రితం చనిపోయిన లాజరును క్రీస్తు లేపాడని చెప్పడం, పరిశుద్ధాత్ముడిచ్చిన సాక్ష్యం. కాని మా పాస్టర్ గారు మొన్ననే చనిపోయిన వ్యక్తిని లేపాడు అని చెప్పడం స్వంత జ్ఞానం లేదా స్వాభిమానం. బైబిల్‌లో ఉన్న లేఖనాధారంతో మాట్లాడడం వేరు. పరిశుద్ధాత్మచేత వ్రాయబడని వేదాల్లోను, ఖురాన్‌లో ఉన్న క్రీస్తును ప్రకటించడం అతి తెలివి మరియు ఆజ్ఞాతిక్రమం, వాక్చాతుర్యం లేదా జ్ఞానాతిశయం కాగలదేమో కాదో ఆలోచించండి. కేవలం బైబిల్‌లో ఉన్న సువార్తను ప్రకటించాలి, నమ్మండి, నమ్మండి అని ఎవ్వరినీ బ్రతిమాలగూడదు మరియు ఏవైనా ఆశలు చూపగూడదు. సాక్ష్యం లేని సాక్ష్యాలు చెప్పకూడదు. ఇదే సిలువ వేయబడిన క్రీస్తు బోధ. ఇది ప్రకటించేవారు తమ్మును తాము తగ్గించుకొని (అనగా నాకు మేలు దొరికిందనో, నన్నే దేవుడు పట్టుకొని స్వయంగా మాట్లాడి పంపాడనో, మారినాక దేవునికోసం ఇది చేస్తున్నాను, అది చేస్తున్నాను అని నిన్ను నీవు హెచ్చించుకొనకుండా) సాత్వీకంతో, భయంతో చెప్పాలని వాక్చాతుర్యం అనగా మాటల గారడీ చేయకూడదు, హిప్నాటిజం లాంటి చర్యలకు పాల్పడకూడదు. జ్ఞానాతిశయం అనగా గర్వం, అహంకారంతో మాట్లాడకూడదు. ఈ లోకజ్ఞానంను అనగా చరిత్ర, సైన్సును కూడా ఆధారం చేసుకొననవసరం లేదు. అయితే ప్రతివాడు టెక్నాలజీ అంటున్నాడు గనుక అవసరమైనచోట మాత్రమే మనం కూడా బైబిల్ ప్రకటిస్తున్న సైన్సు టెక్నాలజీలను మాత్రమే ఉపయోగించుకొని అజ్ఞానముగా మాట్లాడేవారి నోరు మూయించవచ్చు. (ఫిలిప్పీ 1:9) కాని గర్వపడకూడదు. దానినే ఆధారం చేసుకొని డంబముగా ప్రవర్తించరాదు. ఇది కూడా సిలువ వేయబడిన క్రీస్తును ఎరుగడమంటే లేదా ప్రకటించడమంటే ఒక భాగంగానే భావించాలి.

సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించడమంటే ఏమిటో ప్రస్తుతం ఒక ఉదాహరణ ఇస్తాను జాగ్రత్తగా చదివి ఆలోచించండి. మేము (పౌలుగారి సువార్త ప్రకారంగా) మా కళాశాలల్లో ప్రకటిస్తున్న ప్రతి అంశము సిలువ వేయబడిన క్రీస్తు బోధనే అని ఒకసారి విన్నవారు కాని, ప్రతి అంశాన్ని గూర్చిన పుస్తకాలు

చదివిన వారు ఇట్లే గ్రహించగలరు. ఈ క్రింద వ్రాయబడిన దానిని గ్రహించగలిగితే మీకు సమస్తం అర్థం అవుతుంది. త్వరపడి చంచల మనస్కులు కాకుండా వాక్యాన్ని చదివే విధానాన్ని పరిశీలించి, పరిశోధించండి. మీ మనో నేత్రములు విలిగించుకోగలరు. క్రీస్తు వాక్యమై ఉండి ఇంకా ఈ లోకానికి రాక ముందు యెషయా ప్రవక్త తమ జాతి వారైన ఇశ్రాయేలీయులతోను, రాబోవు దినాలలో శరీరధారియైన క్రీస్తు నెరవేర్చబోవు పనులను గూర్చి (క్రీ॥పూ॥ 700లో) ప్రవచించాడు.

“నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసనములను వహించెను, అయినను మొత్తబడిన వానిగాను, దేవుని వలన బాధింపబడిన వానిగాను శ్రమనొందిన వానిగాను మన మతనిని ఎంచితిమి, మన యతిక్రమములను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను, అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది. (యెషయా 53:3-6)

ఇది క్రీస్తు పూర్వం సుమారు ఏడువందల సంవత్సరాల క్రితం ఇశ్రాయేలీయులతో దేవుడు మాట్లాడిన విధానం ప్రవక్త కూడా ఇశ్రాయేలీయుడే గనుక మన, మనకు అనే మాటలు వారితో మాత్రమే చెబుతున్నాడు. అనగా ప్రపంచంలోని అన్యులతో అనగా నేడు ఈ మాటలు చదువుతున్న మనతో కాదన్నమాట, ఈ మాటలు ఇప్పుడు అనగా 21వ శతాబ్దములో ఉన్న వారు చెబితే నేడు బైబిల్‌ను తప్పు పట్టేవారు ఏమంటారో తెలుసా? “మన అంటున్నాడేమిటి మనం కనీసం యేసు శరీరధారిగా వచ్చి నప్పటికింకా పుట్టలేదు గదా! మనం ఎక్కడ తప్పుచేశాం, అని ప్రశ్నలు వేస్తున్నారు. అలాగే అతడు పొందిన దెబ్బల వలన మనకు స్వస్థత దొరుకుతుందనే ప్రసంగం చేస్తే నేటి క్రైస్తవులకు ఏదైనా రోగం వచ్చినా లేక యాక్సిడెంట్ అయితే అతడు రెవరెండు, బిషప్పు, సువార్తికుడు అయినా వెంటనే వారి 24 గం॥ల ప్రార్థన శిబిరానికి గాని స్వస్థత శాలలకు గాని, వారి చర్చిలకు గాని తీసుకెళ్ళాలి గదా. మరి ఆసుపత్రి (వైద్యశాల) కెందుకు తీసుకెళ్ళుతున్నారు అని ప్రశ్నిస్తున్నారు.





అప్పుడు మన సమాధానం ఏమిటి? అందుకే మనం నేడు బోధించే ఈ బోధ, క్రీస్తు లోకానికి రాకముందు చేసిన బోధనా? శరీరధారియై లోకానికి వచ్చి ఇంకా సిలువ వేయబడని క్రీస్తు బోధనా? అని దీనిని గ్రహించని క్రైస్తవలోకంలో వాక్యానుసారమైన విశ్వాసం కాగడాపెట్టి వెతికినా కనబడుట లేదని చెప్పవచ్చు ఎందుకనగా ఈ కాలంలో ఎక్కడా చూసినా ఈ మాట వలన (కేవలం ప్రార్థన వలన) మనకు స్వస్థత దొరుకుతుందని చెబుతున్న వారే కాని వీరందరూ క్రైస్తవ మిషనరీ ఆసుపత్రులు, లేదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల కెందుకు వెళుతున్నారు. ఈ రెండు నాల్కల ధోరణి మంచిది గాదు. అందుకే క్రీస్తు చేసిన త్యాగం, ఆయన పేరు అన్యులలో (జ్ఞానం కోసం వెదుకుతున్న వారి మధ్యన) అవమాన పరచబడుతున్నది.

యెషయా ప్రవచించినది సిలువవేయబడని క్రీస్తులో అనగా ఆయన మొదటి రాకడ కాలంలోనే ఇశ్రాయేలీయుల మధ్యనే నెరవేరినది. ఎలాగంటే ఆనాడే ప్రవక్తయైన యెషయా గ్రంథం ఆయన చేతికి ఇయ్యబడెను. ఆయన గ్రంథము విప్పగా “ప్రభువు ఆత్మనా మీద ఉన్నది. బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను. చెరలోనున్నవారికి విడుదలను, గుడ్డివారికి చూపును (కలుగునని) ప్రకటించుటకుగాను, నలిగినవారిని విడిపించుటకు ఆయన (దేవుడు) నన్ను పంపియున్నాడు. (ఆయన) నేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినది (లూకా 4:17-21). నేను వచ్చినదందుకేనని చెప్పాడు. ఈ ప్రవచనం క్రీస్తుకోసం పలికినా (యెషయా గ్రంథం 42:1-7) అదే యెషయా గ్రంథం 61:1-3లో యేసే స్వయంగా పలికినట్లుగా ఉంది గనుకనే ఆయన భూమిమీదకు వచ్చి బోధ ప్రారంభంలో అదే వచనం ఆయనకు దొరకగా అది నెరవేరిందని చెప్పాడు అని ఎంతమంది గ్రహించారు. అందుకే సిలువ వేయబడని క్రీస్తు యేసు ఆ పండ్రెండు మందిని పంపుచూ వారికాజ్ఞాపించినదేమనగా మీరు అన్యజనులదారిలోనికి వెళ్ళకుడి, సమరయుల ఏ పట్టణంలోనైనను ప్రవేశింపకుడి గాని, నశించిన ఇశ్రాయేలు వంశములోని గొఱ్ఱెలయొద్దకే వెళ్ళుడి, వెళ్ళుచూ పరలోక రాజ్యము సమీపించి యున్నదని ప్రకటించుడి, రోగులను

స్వస్థపరచుడి, చనిపోయిన వారిని లేపుడి, కుష్టురోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్లగొట్టుడి (మత్తయి 10:5-8) అని ఎందుకు చెప్పాడో అర్థం చేసుకొంటే అద్భుతం. ఇశ్రాయేలీయులు యేసు దేవుని కుమారుడని నమ్ముట కొరకు వారు దేవుని పిల్లలు గనుక వారికి కేవలం మాట చేతనే స్వస్థత దొరికింది ఆయన శ్రమలను అనుభవిస్తూనే ఆనాటి వారికి స్వస్థతలు అందరికి చేసాడు. ఇది దేవుని వాగ్దానం. బైబిల్‌లో యేసు స్వస్థపరచెను అనేది వ్రాసి ఉంది గాని యేసు స్వస్థపరచును అని లేదు. ఆ స్వస్థత కూడా ఆ కాలంలోనే జరిగింది.

ఒకప్పుడు ఆయన తూరు, సీదోనుల ప్రాంతములకు వెళ్ళగా కనాను స్త్రీ ఒకతి వచ్చి దావీదు కుమారుడా నన్ను కరుణింపుము, నా బిడ్డకు దయ్యము పట్టింది అని కేకలు వేసినప్పుడు, నేను నశించిన ఇశ్రాయేలు ఇంటివారి యొద్దకు పంపబడ్డాను అని ఆమెతో చెప్పాడు (మత్తయి 15:21-28) అలాగే చెఱసాలలో ఉన్న యోహానుకు అనుమానం వచ్చి యేసు వద్దకు ఆయన శిష్యులను పంపి రాబోవు వాడవు నీవేనా? అని ప్రశ్నిస్తాడు. అప్పుడు క్రీస్తు యేసు వారితో మీరు వెళ్ళి కన్నవాటిని, విన్నవాటిని గూర్చి యోహానుకు తెలుపండి. గుడ్డివారు చూపు పొందుచున్నారు, కుంటివారు నడుచుచున్నారు, కుష్ఠురోగులు శుద్ధులగుచున్నారు, చెవిటి వారు వినుచున్నారు, చనిపోయినవారు లేపబడుచున్నారు. బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది. నా విషయమై అభ్యంతరపడని వాడు ధన్యుడని ఉత్తరమిచ్చెను. (మత్తయి 11:1-6) అనగా దేవుని వల్ల డైరెక్టుగా (మాటవలన మాత్రమే తప్ప మందులతో కాదు) స్వస్థత ఆనాటి వారికే వాగ్దానముగా ఇయ్యబడినది ఈనాటి వారైన మనకు కాదు అన్నమాట.

ఆయన మాటవలన దయ్యములను వెళ్ళగొట్టి రోగులనెల్ల స్వస్థపరచెను. అందువలన ఆయనే మన బలహీనతలను వహించుకొని మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడినది నెరవేరెను. (మత్తయి 8:14-17) మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు, ఆయన తన శరీరమందు మన పాపములను మీద మోసికొనెను - ఆయన పొందిన గాయముల చేత మీరు కూడా స్వస్థత నొందితిరి (1పేతురు





2:22-14). ఆ తర్వాత అపోస్తలులు సిలువ వేయబడిన క్రీస్తును నమ్మించడానికే స్వస్థతలు చేసే యేసేక్రీస్తయి ఉన్నాడని రుజువు చేసారు. మనకోసం వాక్యాన్ని స్థిరపరచారు (హెబ్రీ 2:1-4) ఇపుడు మనం ప్రకటిస్తున్నామే గాని వాక్యాన్ని స్థిరపరచుట లేదు గనుక, ఈ స్వస్థత వరాలు ఈ కాలంలో ఉన్న వారికి అనుగ్రహింపబడుట లేదు. ఇపుడు రోగికి ప్రార్థనతో పాటు వైద్యుడు అనగా మందులు అవసరమున్నది. ఇలా స్వస్థత అందరికి దొరుకుతుంది.

ఇలా సిలువ వేయబడని క్రీస్తు బోధను ఆనాటి ప్రవక్తలు తన జాతి వారైన యూదులతో మాట్లాడారు. ఇప్పుడు ఈ కాలంలో కూడా ఇదే వాక్యం మనకు వర్తిస్తుంది అని బోధిస్తుంటే అది తప్పు. అది సిలువ వేయక ముందున్న క్రీస్తు బోధ. అందుకే ఈ రోజు మాటవలన అనగా కేవలం ప్రార్థన వలన మాత్రమే స్వస్థత కలుగట లేదు. అది ఆనాటి వారికే. ఎందుకనగా లేఖనం లేదా వాగ్దానం నెరవేరిపోయింది. మరి మనకిప్పుడు యేసును నమ్మితే ఏమిలాభం? అన్నీ ఇశ్రాయేలీయులకేనా? అయితే ఇప్పటి క్రైస్తవులకేమి లాభం అంటారా? మనకేం దొరుకుతుందో అదే యెషయాలోనే చూద్దాం. ''అతడు తనకు కలిగిన వేదనను చూసి తృప్తినొందును. నీతిమంతుడైన నా సేవకుడు జనుల దోషములను భరించి తనకున్న అనుభవజ్ఞానం చేత అనేకులను నిర్దోషులనుగా చేయును. ''(యెషయా 53:11) అని అప్పుడే చెపుతున్నాడు దేవుడు జనులందరి దోషములను (పాపములను) భరించి వాటిలో నుండి విడుదల కలుగజేస్తాడు అని అప్పుడే చెప్పాడు. కాబట్టి సిలువ వేయబడిన క్రీస్తు బోధలో ఎలా ఉంటుందో చూడండి. ''పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మదగినదియు, పూర్ణాంగీకారమునకు యోగ్యమునైయున్నది. (1తిమోతి 1:15, 4:9). శరీరధారియైయున్న దినములలో.... ఆయన కుమారుడైయుండి తాను పొందిన శ్రమల వలన విధేయత నేర్చుకొనెను. తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను.'' (హెబ్రీ 5:7-9).

ఇలా ఇప్పుడు క్రీస్తును నమ్మితే, పాప క్షమాపణ, రక్షణ అని చెబితేనే సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించినట్లు. కాని ఇంకా ఆయన పొందిన దెబ్బలచేత

మనకు (క్రైస్తవులైన వారికి) స్వస్థత (మాటచేతనే - మందులతో కాదు) దొరుకుతుంది అని చెబితే అది సిలువ వేయబడని క్రీస్తుబోధ అని తెలుసుకోవాలి. నేటికాలంలోనూ, ఇంకా ఎన్ని సం॥ల కైనా క్రీస్తును నమ్మితే నిత్యజీవము. సిలువ వేయబడని క్రీస్తు అనేకులను స్వస్థపరిచెను అని బైబిల్‌లో ఉంది. కాని యేసు ముందు ముందు కూడా అనేకులను స్వస్థపరచును అని బైబిల్‌లో ఎక్కడా లేదు. కడుపునొప్పి వస్తే యేసును నమ్మితే పోతుంది అంటే నమ్మిన వాడికి (అనగా దైవసేవకునికి) కడుపు నొప్పి వస్తే ఆ యేసు పరిస్థితి ఏమిటి? కడుపున్నంతకాలం నీవు భక్తునివైనా, రౌడీవైనా కడుపులో నొప్పి వస్తుంది అని ప్రత్యేకంగా చెప్పాలా. ఈ కాలంలో ఇక నుండి రోగులకు వైద్యుడు అవసరం (లూకా 5:31,32) గనుక తప్పని సరిగా ఆసుపత్రికెళ్ళాలి. అక్కడ కూడా ఇచ్చే మందుల ద్వారానే నమ్మిన వాడికి, నమ్మని వాడికి ఎవరికైనా స్వస్థత దొరుకుతుంది అని చెప్పాలి. మరి ప్రార్థన ఎందుకంటే, డాక్టరు మంచి మందులు వ్రాయాలని, ఆ మందులు డూప్లికేట్‌వి కాకుండా, సరిగా పనిచేయగలగాలని మాత్రమే ప్రార్థన చేయాలి. నీ అవసరం దేవునికుంటే డాక్టర్‌ను నీ దగ్గరికైనా, నిన్ను డాక్టర్ దగ్గరకైనా త్వరగా పంపి స్వస్థపరుస్తాడు. మూల పాఠములను వదలి సంపూర్ణులగుటకు సాగిపోతూ, పరిపూర్ణులగు వారి మధ్య జ్ఞానాన్ని బోధించడమే సిలువ వేయబడిన క్రీస్తును అనగా క్రీస్తు బోధను ప్రకటించడం.

సిలువ వేయబడిన క్రీస్తు బోధకు, సిలువ వేయబడని క్రీస్తు బోధకు మరో చక్కని ఉదాహరణ చూడండి. అప్పుడైనా ఈ బోధ యొక్క అవసరత ఏమిటో గ్రహించగలరు.

**వాక్యమైన క్రీస్తు బోధ :** హాని కలిగిన యెడల నీవు ప్రాణమునకు ప్రాణము, కంటికి కన్ను, పంటికి పన్ను, చేతికి చెయ్యి, కాలుకు కాలు, వాతకు వాత, గాయమునకు గాయము, దెబ్బకు దెబ్బయు నియమింపవలెను" నిర్గమ21:23-25).

ఆనాటి ఇశ్రాయేలీయుల మనస్తత్వాన్ని, పరిస్థితులను బట్టి దేవుని యొద్ద వాక్యమైన దేవుడుగా ఉన్న క్రీస్తే ఎవడైనా ఒక్క గుద్దు గుద్దితే, తిరిగి గుద్దుమని





చెప్పాడు. అనగా దెబ్బకు దెబ్బ బదులు తీర్చుకో తప్పులేదు అన్నాడు. అది ఆనాటి ఇశ్రాయేలీయులు మాత్రమే నెరవేర్చవలసిన ధర్మము.

**సిలువ వేయబడటానికి వచ్చిన క్రీస్తు :** కంటికి కన్ను పంటికి పన్ను అని చెప్పబడిన మాట మీరు విన్నారు గదా! నేను మీతో చెప్పునదేమనగా, దుష్టుని ఎదిరింపక, నిన్ను కుడి చెంప మీద కొట్టు వానివైపునకు నీ ఎడమ చెంప కూడా త్రిప్పుమా" (మత్తయి 5:38,39).

ఇక్కడున్న సందర్భము, సమయాన్ని బట్టి ప్రతీకారము వద్దు అతడు దుష్టుడైనా సరే అనగా అన్యాయంగా కొట్టినా నీవు ఇంకో వైపు తిరిగి ఇంకా కొట్టుము అని చెప్పమన్నాడు. వాడిలో మార్పు పరివర్తన, ఆలోచన తీసుకొని రావడానికి, రాబోయే బోధను ఒప్పుకొని దానిని తట్టుకొని నిలబడడానికి, తన చేస్తున్నదదేనని మార్గము చూపడానికి ఈ ఆజ్ఞనిచ్చాడు. ఇది ఈ కాలంలో చెల్లదని చాలామంది అంటున్నారు. ఒకసారి మరో చెంప చూపండి కొట్టినా ఫర్వాలేదు గాని యేసు మాట విన్నట్లేగదా! ప్రతిఫలం వస్తుంది అని ఆలోచించండి.

**సిలువ వేయబడిన క్రీస్తు బోధ :** "మిమ్మును హింసించువారిని దీవించుడి, దీవించుడి గాని శపించవద్దు... కీడుకు ప్రతి కీడెవనికి చేయవద్దు... పగ తీర్చుట నా పని నేనే ప్రతి ఫలమిత్తును" (రోమా 12:1,2,9-21).

ఇక్కడ మనలను కొట్టిన తర్వాత దీవించుడి గాని శపించవద్దు. ఆ తర్వాతనైనా పగతీర్చుకోడానికి ప్లాన్ చేయవద్దు వద్దు. అంతా దేవునికప్పగించుమని చెప్పాడు. ఇప్పుడు చెప్పండి మనం ఈ కాలంలో ఏ బోధలో ఉండాలి, ఏది బోధించాలో, ఏది నెరవేర్చితే పరలోకం పోతామో. ఈ బోధ వినడంగాక దీనిని ప్రతివారు పాటించి తీరాలి. అప్పుడే పాపక్షమాపణ నొంది పరలోకం పోతాం. ఆదికాండం నుండి ప్రకటన గ్రంథం వరకు వాక్యమైన, నరుడైన, మృత్యుంజయుడై మనల్ని పరిపాలిస్తున్న క్రీస్తు బోధలోని అంతర్యాన్ని గ్రహించి ఆయన ఇచ్చే జీవకిరీటాన్ని పొందుదాం. మనలోకమైన ఆ మహాలోకాన్ని తిరిగి స్వతంత్రించుకొందాం.

“తొట్రిల్లకుండా మిమ్మును కాపాడుటకును, తన మహిమ యెదుట ఆనందముతో మిమ్మును నిర్దోషులనుగాను నిలువబెట్టుటకు, శక్తిగల మన రక్షకుడైన అద్వితీయ దేవునికి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మహిమయు, మహత్మ్యమును, ఆదిపత్యమును, అధికారమును, యుగములకు పూర్వమును, ఇప్పుడును సర్వయుగాలలో కలుగును గాక. ఆమెన్.

అందరికి ప్రభువై పరిపాలిస్తున్న

క్రీస్తు రాజ్య విస్తరణలో

**డా॥ బి. జాన్**

**గమనిక :** ఇప్పుడు జరుగుతున్నాయి అని చెబుతున్న స్వస్థతలను గురించి, శరీర సంబంధమైన మేలులను గూర్చి, తమకే దేవుడు స్వస్థత వరాలనిచ్చాడని చెబుతున్న క్రైస్తవ బోధకులను చేస్తున్న మాయలను గూర్చి నేను వ్రాసిన **“పరిశుద్ధుని ముసుగులో భ్రష్టుడు”** అనే పుస్తకంలోనూ, **“ప్రార్థించిన నూనె మహత్మ్యం”** అనే కరపత్రంలో పూర్తిగా వివరించాను. అపోస్తలులు దేవుని వాక్యాన్ని అనగా సర్వసత్యాన్ని పూర్తిగా ప్రకటించి, వ్రాయించగానే ఆనాటి అపోస్తలులకున్న దైవిక శక్తులు - క్రైస్తవేతరుల వద్ద ఉన్నాయని చెబుతున్న క్షుద్ర శక్తులుఅన్ని ఆగిపోయాయి. ఈ కాలంలో ఏమానవుడి వద్ద (పాస్టర్, పూజారి, ఇమామ్ మరియు భూత వైద్యులవద్ద) దైవిక శక్తులు గాని, క్షుద్ర శక్తులు గాని లేవు అని వాక్యానుసారంగా ఋజువులతో వ్రాసాను. దయచేసి వాటిని చదివి గ్రహించి, అనేకులకు వివరించి క్రైస్తవ బాబాల ఆటకట్టించి సిలువ వేయబడిన క్రీస్తుబోధలో ఉండి ఆయన ద్వారానే దేవుని అనుగ్రహాన్ని పొందగలరు.





## డా॥ బి. జాన్‌గారి గళం నుండి వెలువడిన

### సత్యపు వెలుగులో నడిపించే దివ్యమైన వాక్య సందేశాలు

**ఆధునిక సమాజానికి ఆధ్యాత్మిక (వాక్యానుసారమైన) ఉపదేశములు**
**ఆడియో / సి.డి.లు (ఒక్కో సి.డి.లో 5లేక 6 ప్రసంగాలు కలవు)**

**1. విశ్రాంతి దినము**

- క్రీస్తును మరల సిలువ వేయుచున్న నవీన యూదులు (వాల్. 1,2)
- దేవునికి పేరు అవసరమా?
- యెరూషలేము
- ధర్మశాస్త్రము ఎవరికి?
- విశ్రాంతి దినం నాటి ఇశ్రాయేలియులకా లేక నేటి క్రైస్తవులకా?

**2. పరలోక రాజ్యము**

- పరలోక రాజ్యంలో అల్పుడెవరు?
- పరలోక రాజ్యం బలాత్కారముగా పట్టబడుచున్నదా?
- పరలోక రాజ్యపు తాళపు చెవులు
- నాశనకరమైన హేయవస్తువు
- గొఱ్ఱెలు - మేకలు ఎవరు?
- నీతిమంతుడు ఒక్కడు లేడా?
- పరలోకరాజ్యంలో గొప్పవాడు ఎవరు?

**3. తీర్పు తీర్చు దినము**

- తీర్పు దినము (జడ్జిమెంట్ డే వాల్ - 1)
- తీర్పు దినము (జడ్జిమెంట్ డే వాల్ - 2)
- తీర్పు దినము (జడ్జిమెంట్ డే వాల్ - 3)
- తీర్పు
- క్రీస్తు రెండవ రాకడ
- అంత్య తీర్పు

**4. దైవత్వము**

- ఏది నిజమైన దైవాశీర్వాదం
- దైవత్వము
- దేవుని ప్రేమించువారికి సమస్తము సమకూడి జరుగునా?
- పరిశుద్ధత అనగా?
- యేసువైపు చూచుట ఎలా?

**5. శ్రమల దినములు**

D 40 రోజులు శ్రమలా?

D 7 మాటలు

D మట్టల ఆదివారము

D శ్రమల దినములు

D ఉపవాసం

D యేసుక్రీస్తు మూడు రాత్రులు సమాధిలో ఉన్నాడా?

D యేసు రాజ్య పట్టాభిషేకము

**6. జ్ఞానము**

D యేసు అంజూరపు చెట్టును శపించుట

D హనోకు ఏలియాలు మరణించలేదా?

D పాలు శరీరంలో ముల్లు

D మోషే శరీరం కొరకు తర్కం

D తూర్పు దేశపు జ్ఞానులు ఎవరు?

D ఇద్దరు, ముగ్గురు ఎక్కడ ఉంటే అక్కడ యేసు ఉంటాడు.

**7. ప్రకటన గ్రంథంలోని విషయాలు**

D 666 సాతాను ముద్ర (వాల్ - 1)

D 666 సాతాను ముద్ర (వాల్ - 2)

D 666 సాతాను ముద్ర (వాల్ - 3)

D 144000 మంది ఎవరు?

D బైబిల్ అంతా దర్శన గ్రంథమే

D మహా బబులోను

**8. సువార్త**

D సువార్త అనగానేమి? దానిని ఎలా ప్రకటించాలి?

D సువార్త ప్రకటన ఎవరు చేయాలి?

D భారతదేశమునకు సువార్త ఎప్పుడు వచ్చింది?

D సువార్తను ప్రకటిస్తున్న ప్రేతాత్మలు

D బైబిల్ ఆచరించడం అసాధ్యమా?

D అపోస్తలుడైన తోమా ఇండియా వచ్చాడా?

**9. రక్షణ**

D బాప్తిస్మము



D పరిశుద్ధత

D నిరీక్షణ అనగా ఏమిటి?

D రక్షణ అనగా ఏమిటి?

D విశ్వాసము దాని పరీక్ష

D మారుమనస్సు

**10. సందర్భానుసారమైన వాక్యం కొరకు**

D కృతజ్ఞత కూటము

D జ్ఞాపకార్ధ కూటము

D నామకరణమహోత్సవము

D శిశు ప్రసూతి

D ఆలయ ప్రతిష్ఠ / గృహ ప్రతిష్ఠ

D పుష్పావతి కార్యక్రమము

D సీమంతము / శ్రీమంతము

**11. వాక్యమర్మములు**

D జీవ వృక్షము

D దానియేలు గ్రంథములోని ప్రవచన నెరవేర్పు

D మంచి చెడ్డల తెలివినిచ్చు చెట్టు

D బీదలు ఎల్లప్పుడూ ఉంటుందా?

D నాటి పరిశుద్ధ స్థలములు నేటికి పవిత్రమైనవా?

D దీప వృక్షము

D యోబును గూర్చి వివరణ

**12. దేవుని ధన్యతల కొరకు**

D విశ్రాంతి / నెమ్మది / ఆత్మలకు

D ధన్యతలు / ఎప్పుడు / ఎక్కడ

D జ్ఞానానుసారమైన ఆసక్తి

D భయము / భక్తి

D ఆత్మానుసారంగా జీవించుట

D మనుష్యుల యెడల దేవుని చిత్తం

D నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించడమెలా?

**13. దేవుని వాక్యమైన బైబిల్**

D బైబిల్ దేవుని వాక్యమా?

D బైబిల్ దేవుని వాక్యమే!
D ది. డావిన్సీ కోడ్ - 1
D ది. డావిన్సీ కోడ్ - 2
D వాక్య విభజన / దేవుని యెదుట యోగ్యత
D పరిశుద్ధ గ్రంథం / దేవుని వాక్యమేనా?

**14. మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము**

D సిలువ వేయబడని క్రీస్తు బోధ
D సిలువ వేయబడిన క్రీస్తు బోధ
D క్రీస్తు సిలువ వేయబడ్డాడు! జవాబులు!!
D సిలువకు శత్రువులు ఎవరు?
D అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయటకు వెళ్ళిరి!
D వరాల బోధకొరకైన హెచ్చరిక
D బాలయేసు / క్రిస్మస్

**15. నిబంధన తేడా నాడు - నేడు**

D సద్దూకయ్యులు / పరిసయ్యులు
D విశ్రాంతి అనువాగ్ధానము
D మరుగై యున్నామన్నా
D హర్మేగిద్దోను యుద్ధం ఎప్పుడు?
D నిబంధన తేడా
D క్రైస్తవుడు
D క్రైస్తవ్యం నాడు - నేడు

**16. దయ్యాలు / మంత్రాలు**

D మంత్రాలు, దెయ్యాలు, మానవాతీత శక్తులున్నాయా?
D దయ్యాలు ఇప్పుడు ఉన్నాయా?
D శోధన సహించువాడు ధన్యుడు
D జ్యోతి శాస్త్రాన్ని సవాల్ చేసిన బైబిల్
D భూమిని వణికిస్తున్నదెవరు?
D దినములు చెడ్డవా?
D క్రైస్తవుడికి చదువురావాలా?

**17. పునరుత్తానము**

D పునరుత్థానము





D మొదటి పునరుత్థానము / రెండవ పునరుత్థానము
D జీవపునరుత్థానము / తీర్పు పునరుత్థానము
D శరీరముతో నరకమా?
D ప్రకటన గ్రంథ వివరణ
D ధర్మశాస్త్రం / ఆచరణ
D శాస్త్రమెరుగని ప్రాణం పోకడ

**18. పరిశుద్ధాత్మ దేవుని కొరకు**

D పరిశుద్ధాత్మ / అగ్ని బాప్తిస్మం
D పరిశుద్ధాత్మ ప్రేరణ
D అభిషేకం
D దేవుని పిలుపు
D అబద్ధ ప్రవక్తలు
D ప్రవచనం అంటే ఏమిటి?
D అంత్య క్రీస్తు ఎవరు?

**19. బోధకుల జాగ్రత్తలు**

D సంఘము
D సంఘము ఎలా ఉండాలి?
D బోధకుల జాగ్రత్తలు
D సమాజంలో స్త్రీ పాత్ర
D బైబిల్‌ను ఎలా చదవాలి?
D బైబిల్‌ను అర్థం చేసుకోవడం / పాటించడం కష్టమా?
D యేసువైపు చూచుట

**20. యేసు / రక్షకుడైన క్రీస్తు**

D యేసు ఎవరు?
D యేసు రక్తము?
D క్రీస్తు స్వరూపము?
D క్రీస్తు శరీరము
D జయశాలి ఎవరు?
D క్రొత్త నిబంధన
D ప్రకటన గ్రంథ వివరణ

**21. తండ్రి కుమార, పరిశుద్ధాత్మలు**

D దేవుడెవరు?
D దేవుడెలా ఉంటాడు?
D యేసుక్రీస్తు ఎవరు?
D పరిశుద్ధాత్మ ఎవరు?
D దేవదూతలు ఎవరు?
D సాతాను ఎవరు?
D సాతానును ఎరుగుట ఎట్లు?

**22. మనిషి కారణజన్ముడా?**

D మనిషి ఎవరు?
D మానవుడు జీవుడా? దేవుడా?
D మనిషి ఎందుకు పుట్టాడు?
D మానవుని అంతం ఎలా ఉంటుంది?
D మానవుని జీవన విధానం
D దేవాలయం
D యెహోవా కట్టిన యిల్లు

**23. పాపమును గూర్చి**

D పాపము
D మరణకరమైన పాపం
D పాపము యొక్క ఉనికి
D పాపములోకి / పాపముతోకి తేడా
D ప్రకృతి / జంతువుల ద్వారా బోధ
D క్రైస్తవ్యం - మతమా?

**24. బైబిల్ శాస్త్రం**

D శాస్త్ర సాంకేతిక రంగం
D కరువులు భూకంపాలు
D కాలుష్యం
D మానవ క్లోనింగ్ సాధ్యమా?
D బూడిదయ్యే భూమితో అంతరిక్షం అంతరిస్తుందా?
D శాస్త్ర మెరుగని ప్రాణం పోకడ

**25. ప్రార్థన కొరకు**

D అడుగుడి / వెదకుడి / తట్టుడి





D ప్రార్థన అనగా
D ప్రార్థన ఎలా, ఎవరికి చెయ్యాలి?
D హన్నా ప్రార్థన
D స్తోత్రార్హుడెవరు
D దేవునితో / ఎవరైనా / ఎప్పుడైనా మాట్లాడారా

**26. హెచ్చరిక లేక ఆజ్ఞ / ఆచరణ**

D ఆచరణ ఆజ్ఞ సంస్కృతి సంప్రదాయము
D విశ్వాసము ప్రేమ నిరీక్షణ సువార్త
D యేసుక్రీస్తు ముద్రలు
D స్వస్థత శాలలు వాక్యానుసారమా?
D సత్యమును బట్టి ఆత్మ వర్ధిల్లుట

**27. క్రీస్తును, దేవుని, ఎందుకు ఎరగాలి?**

D దేవుని క్రీస్తును ఎరుగుట, ఎందుకు, ఎరగాలి?
D దేవుడు ఎవరు?
D సేవకై దేవుని పిలుపు
D నిరీక్షణ
D రాజ్యహింస రాజ్యాధికారము
D ఆత్మతోనా కట్టెతోనా కైలాసము?

**28. క్రైస్తవుని జాగ్రత్తలు**

D ఉపవాసము అనగా?
D పరిశుద్ధాత్మ ఎవరు?
D డిసెంబరు 25న యేసు పుట్టాడా?
D అన్యాయపు సిరి అనగా?
D ఎవరు నీ శత్రువు
D చెడు కనిపిస్తే చట్టానికి నేరం.... దాన్ని తలిస్తేనే దేవునికి దూరం
D విశ్వాస పరీక్ష
D అబద్ధమాడితేనే కాదు పాపం
D భాషలు - వరాలు

**29. క్రిస్టమస్**

D క్రిస్టమస్ సందేశము, క్రీస్తు జననము
D నూతన సంవత్సర సందేశము

D దేనియందు ఐక్యతగా ఉండాలి
D ఏది నూతనమైనది
D సమయం వాచ్‌నైట్ సర్వీసు?
D ఇశ్రాయేలు దేశము

**30. పండుగలు - పుణ్యక్షేత్రాలు**

D పండుగలు - పుణ్యక్షేత్రాలు
D క్రొత్తభూమి - క్రొత్త ఆకాశము
D మానవ మేధస్సుకందని దేవుని ప్రేమ
D శుభ శుక్రవారము

**31. మనిషి జీవన యానం**

D దేవుని నీతి - రాజ్యము
D జీవాత్మని ద్వారా దేవుడు కోరుచున్నది
D మనిషి ఆయుష్కాలము
D మనిషి జీవన యానం

**32. పరలోక పట్టణము**

D దేవునిలో పరిపూర్ణత
D క్రొత్త ఆకాశము - క్రొత్త భూమి
D పరలోక పట్టణము
D రక్షణ - సువార్త - దేవునిపిలుపు
D దేవునికి విశ్రాంతి అవసరమా

**33. కఠినమైన తీర్పు**

D క్రైస్తవుడు చట్టమును ఉపయోగించుకొనుట
D విశ్వాసమునకు నిర్వచనము
D కఠినమైన తీర్పు
D తన పనిలో నిజాయితి
D మరణము - దేవుని సన్నిధి
D సువార్త సేవకై ఈ దేశ చట్టమును ఉపయోగించుకొనుట

**34. జీవ వృక్షఫలము**

D దేవదూతలు సేవకులైన ఆత్మలు
D దేవుని కుమారులు / మనుష్య కుమార్తెలు
D జీవవృక్షఫలము / యెహోవా కట్టిన ఇల్లు





D మర్మము మరుగు చేయబడిందా?
D క్రీస్తు సిలువ మీద పలికిన ఏడు మాటలు

**35. వాక్య పరిశీలన?**

D దేవుని సేవకు పిలుపు ఈ కాలములో ఉన్నదా?
D కొత్తనిబంధన ఆజ్ఞ
D మట్టల ఆదివారము
D తమకు తెలియని దానిని ఆరాధించుట
D విగ్రహారాధన అనగా
D వెలుగు, జీవపు వెలుగు

**36. భార్యా - భర్తల సంబంధము**

D భార్యా - భర్తల సంబంధం
D దుష్టత్వము నుంచి మళ్ళించి ఆశీర్వదించుట
D దేవుని స్తుతించుట (ఫాదర్స్‌డే)
D క్రైస్తవ వివాహ చట్టము - విడాకులు
D మనిషి జన్మలో వివాహము

**37. ఏది నిజమైన దైవారాధన?**

D బాధపడువారిని ఆదరించేవారు
D నేటి క్రైస్తవుల సాక్ష్యం
D ఉపమాన రీతిగా యేసు ఎందుకు బోధించాడు
D ఏది నిజమైన దైవారాధన
D క్రైస్తవుడు కనిపెట్టవలసినది దేనికోసం?

**38. మానవ జ్ఞానము?**

D దేవుని నీతి / జ్ఞానం తప్ప భూమిపై విస్తరించుటకు దేవుని ద్వారా అన్ని నేర్చుకున్న మనిషి
D భూమి బూడిదవుతుందా? యుగాంతం
D ఈ మట్టిలోకంలో మనిషికి మరో రూపం, జీవం ఉందా?
D గ్రహాంతర జీవులు ఎవరు?
D సమాధి చెప్పిన సజీవ సాక్ష్యం

**39. ప్రవక్తలు, అబద్ధప్రవక్తలు?**

D అబద్ధ ప్రవక్తలు
D ఆ ప్రవక్త ఎవరు?

D బైబిల్‌లో మహమ్మద్
D పూజార్హుడు ఎవరు?
D యేసుక్రీస్తు ఇండియా వచ్చాడా?

**40. మనిషి జీవన విధానం?**

D మనిషికి మరణం శాపమా? వరమా?
D మంచిపేరు అనగా
D నిర్దోషికి తీర్పు న్యాయమా?
D పేరులో ఏముంది?
D గ్రంథం, తీర్పు

**41. క్రీస్తు సిలువకు శత్రువులు ఎవరు?**

D పునరుత్థానం క్రైస్తవుల పండుగలు
D పుట్టనివానికి మేలా / పుట్టనివారుంటారా?
D ఆదికాండములోని మొదటి దినము వివరణ
D రూపాంతరము
D క్రీస్తు సిలువకు శత్రువులు ఎవరు?

**42. ధర్మశాస్త్రం దాని ఆవశ్యకత?**

D దేవుని ఆశీర్వాదం
D దేవుని చిత్తం అంటే ఏమిటి?
D మానవత్వమే మతం
D దేవుని పోలిక / స్వరూపం
D యుక్తి / కుయుక్తి
D ధర్మశాస్త్రం దాని ఆవశ్యకత

**43. త్రిత్వమా? ఏకత్వమా?**

D బైబిల్‌లో త్రిత్వ సిద్ధాంతం ఉన్నదా?
D దేవుడెవరు? దేవుడు ఎలా ఉంటాడు?
D యేసుక్రీస్తు ఎవరు?
D పరిశుద్ధాత్మ ఎవరు?
D పూజార్హుడు ఎవరు?
D త్రిత్వమా? ఏకత్వమా?

**44. ధార్మికము / దైవ భావన**

D చీకటిలో నుండి వెలుగులోనికి





D ధార్మిక గ్రంథాలలోని దైవభావన
D దేవుడిచ్చు స్వతంత్రము
D ఈలోక అధికారము
D జ్ఞానానుసారమైన భక్తి మరియు బోధ
D హెచ్చరికలు

**45. వెలుగు నందు విశ్వాసము**

D జీవ పునరుత్థానము
D మెల్కీసెదెకు ఎవరు?
D తీర్పు పునరుత్థానము
D వెలుగునందు విశ్వాసముంచుట
D యేసుక్రీస్తు స్త్రీ సంతానమా?

**46. విశ్వాసము - వినుట వలననా / చూచుట వలననా?**

D చూడక నమ్మిన వారు ధన్యులు
D దైవభక్తిని గూర్చిన మర్మము
D హృదయ ప్రతిష్ఠ
D వెలుగు జీవపు వెలుగు
D విశ్వాసం - వినుట వలనా? చూచుట వలనా?
D యెహోవా దినం / క్రీస్తు దినము

**47. గత జన్మలోని పాపమే ఈ జన్మకు కారణమా?**

D భూ రాజులనేలు మహా పట్టణము
D గత జన్మలోని పాపమే ఈ జన్మకు కారణమా?
D ప్రార్థన ఎలా? ఎవరికి, ఎందుకు చేయాలి?
D సత్ సంవత్సరము న్యూ ఇయర్, వాచ్‌నైట్
D శకునములు / మూఢనమ్మకాలు / మంత్ర తంత్రాలు

**ఇంకా లేటెస్టుగా మాట్లాడిన 5 అంశాలు "మెల్కిసెదెకు ఎవరు?" అనే సెమినార్ (15-08-2011)లో విడుదల కానున్నాయి. 6లేక 5 అంశాలతో కూడిన 1సి.డి./యం.పి.3 వెల రూ. 50/- మాత్రమే**

**సంప్రదించండి : బ్రదర్ జె. రవి - 9440792192**
**బ్రదర్ జె. రాజు - 9704692533**

### డా॥ బి. జాన్‌గారి గళం నుండి వెలువడిన
### సర్వమానవాళిని సర్వసత్యపు వెలుగులోనికి నడిపించే దివ్యమైన వాక్య సందేశాలు
### డి.వి.డి. / వి.సి.డి.లు

| | | |
|---|---|---|
| 1. | ముల్లోక మర్మములు (వి.సి.డి. - 4) | 15-8-2002 |
| 2. | వరకట్నమా? / కన్యాశుల్కమా? (వి.సి.డి. - 2) | 2-10-2002 |
| 3. | క్రీస్తు జన్మదినము (వి.సి.డి. - 4+1) | 6-12-2002 |
| 4. | నేటి క్రైస్తవుల సాక్ష్యం | 14-1-2003 |
| 5. | క్రీస్తు మరణదినం | 2-4-2003 |
| 6. | ఎయిడ్స్ భూతం (వి.సి.డి. - 2) | 1-5-2003 |
| 7. | త్రిత్వమా? ఏకత్వమా (2సెట్ వి.సి.డి. - 3) | 15-8-2003 |
| 8. | నేటి సువార్త పాటలు... వాక్యానుసారమా? (3సెట్ వి.సి.డి.-3) | 2-10-2003 |
| 9. | దయ్యాలు / మంత్రాలు, క్షుద్రశక్తులు-దైవిక శక్తులు ఉన్నాయా? (వి.సి.డి. - 4) | 26-11-2003 |
| 10. | సిలువకు శత్రువులు ఎవరు? | 15-1-2004 |
| 11. | సమసమాజ స్థాపనకు కావలసింది ఏది? (వి.సి.డి. - 4) | 6-3-2004 |
| 12. | క్రైస్తవ్యం కులమా? / మతమా? (వి.సి.డి. - 4) | 1-5-2004 |
| 13. | జన్మపాపమా? / ఖర్మపాపమా? (వి.సి.డి. - 3) | 14-8-2004 |
| 14. | సమాజంలో స్త్రీ పాత్ర - సంఘంలో అలంకరణ (వి.సి.డి. - 3) | 2-10-2004 |
| 15. | ఏది నిజమైన దైవారాధన? | 12-11-2004 |
| 16. | 1000 ఏండ్ల పరిపాలన | 14-1-2005 |
| 17. | సిలువ వేయబడిన క్రీస్తు?! (వి.సి.డి. - 3) | 8-3-2005 |
| 18. | జలయజ్ఞం | 14-5-2005 |
| 19. | 666-సాతాను ముద్ర (వి.సి.డి. - 3) | 15-8-2005 |
| 20. | పెండ్లి విందు / వివాహ మహోత్సవం | 12-10-2005 |
| 21. | ప్రపంచ దేశాలకు స్వతంత్రం వచ్చిందా? (వి.సి.డి. - 4) | 14-1-2006 |
| 22. | తీర్పు దినం (వి.సి.డి. - 3) | 30-3-2006 |
| 23. | సంఘము / సంఘపెద్దలు (వి.సి.డి. - 3) | 1-5-2006 |
| 24. | జ్యోతిష్యం / వాస్తు / శాస్త్రాలా? (వి.సి.డి. - 3) | 15-8-2006 |
| 25. | నాశనకరమైన హేయమైన వస్తువు (వి.సి.డి. - 3) | 2-10-2006 |
| 26. | క్రీస్తు రెండవ రాకడ (వి.సి.డి. - 3) | 26-1-2007 |
| 27. | ధర్మశాస్త్రము (వి.సి.డి.) | 20-3-2007 |
| 28. | 1,44,000 మంది ఎవరు? | 1-5-2007 |



| | | |
|---|---|---|
| 29. | స్వస్థతా? రక్షణా? | 15-8-2007 |
| 30. | దేవుడు ఎవరు? (వి.సి.డి. - 3) | 2-10-2007 |
| 31. | బైబిలే దేవుని గ్రంథమా? (వి.సి.డి. - 2) | 26-1-2008 |
| 32. | కృపావరములు (వి.సి.డి. - 4, డి.వి.డి-3) | 22-3-2008 |
| 33. | క్రీస్తు సమాధిలో మూడు రాత్రింబగళ్ళు (వి.సి.డి. - 3, డి.వి.డి-2) | 1-5-2008 |
| 34. | దైవత్వము / దైవాశీర్వాదము (వి.సి.డి. - 4, డి.వి.డి-3) | 15-8-2008 |
| 35. | పంచభూతాల ప్రళయ గర్జన (డి.వి.డి-4) | 2-10-2008 |
| 36. | మానవ మేధస్సుకందని ప్రేమ (డి.వి.డి-1) | 9-12-2008 |
| 37. | ఆత్మహత్య! హత్యా?! (డి.వి.డి-4) | 26-1-2009 |
| 38. | సమాజం చెడిపోయిందా? (డి.వి.డి-3) | 27-3-2009 |
| 39. | ఇద్దరు సాక్షులు (డి.వి.డి-4) | 1-4-2009 |
| 40. | విగ్రహారాధన?!/విగ్రహాలకు అర్పించినవి తినవచ్చా? (డి.వి.డి-4) | 15-8-2009 |
| 41. | దశమభాగమా? శతమభాగమా? (డి.వి.డి-2) | 2-10-2009 |
| 42. | యెహోవా కట్టిన ఇల్లు?! (డి.వి.డి-1) | 3-10-2009 |
| 43. | 2012 డిసెంబర్ భూమి బూడిదవుతుందా? (డి.వి.డి-2) | 28-11-2009 |
| 44. | నిత్య శక్తిమంతునికి విశ్రాంతి అవసరమా? (డి.వి.డి-1) | 26-1-2010 |
| 45. | పండుగలు - పుణ్యక్షేత్రాలు (డి.వి.డి-2) | 16-3-2010 |
| 46. | మనిషి జీవనయానం (డి.వి.డి-3) | 1-5-2010 |
| 47. | నీతిమంతుడు ఒక్కడును లేడా? (డి.వి.డి-3) | 14-8-2010 |
| 48. | వివాహం బంధమా? బంధకమా? (డి.వి.డి-3) | 2-10-2010 |
| 49. | గ్రహాంతర వాసులెవరు? (డి.వి.డి-2) | 17-12-2010 |
| 50. | పరలోక పట్టణము (డి.వి.డి-3) | 26-1-2011 |
| 51. | జీవ వృక్ష ఫలం (డి.వి.డి-2) | 4-4-2011 |
| 52. | గతజన్మ పాపమే ఈ జన్మకు కారణమా? (డి.వి.డి-2) | 14-5-2011 |
| 53. | మెల్కిసెదెకు ఎవరు? (డి.వి.డి.-2) | 15-8-2011 |

**బహిరంగ సభలు**

1. యేసుక్రీస్తు ఎవరు? (డి.వి.డి.)
2. సృష్టికర్తకు కోడ్ వుందా? (వి.సి.డి.)

## ADMISSION NOTICE

# కరస్పాండెన్స్ మరియు కాంటక్ట్ కోర్సు

### (అడ్మిషన్లు సంవత్సరమంతా జరుగును)

**మేము సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించుచున్నాము.** (1కొరింథి 1:23).

మానవులందరు సర్వేశ్వరుడైన దేవుని యొద్దకు తిరిగి చేరడానికి ఆయన ప్రియ కుమారుడైన క్రీస్తు యేసు చూపిన సర్వోన్నతమైన మార్గముపై నేటి మన అఖండ భారతావని ప్రశ్నలకు - అనుమానాలకు, శాస్త్ర సాంకేతికపరంగా, చరిత్ర - న్యాయ - ఆధ్యాత్మికంగా సకల విధములైన అనుభవ జ్ఞానంతో, ప్రేమ - సాత్వీకంతో సమాధానం చెప్పి అవసరమైనచోట తర్కించి - వాదించి - ఒప్పించి దేశరాజ్యాంగ చట్టాలకనుగుణంగానే ధైర్యముగా మాట్లాడే వారిగా, అనేకుల ఆత్మ రక్షణ కొరకు దేవుడే ఈ జీవుడి ద్వారా వ్రాయించిన జీవగ్రంథమైన బైబిల్‌లో తర్ఫీదునిచ్చి, మనిషిలోని రాక్షసత్వాన్ని రూపుమాపి, తనలోని దైవత్వాన్ని పైకి తీసి దేశంలోని, మూఢనమ్మకాలను సాంఘిక దురాచారాలను, సంఘ వ్యతిరేక కార్యకలాపాలను మాన్పించి ఈ ప్రపంచాన్ని అందులోని ప్రతి మనిషి దేహాన్ని ఒక దేవాలయంగా చేయాలన్నదే మా ఆశ-ఆశయము.

ప్రపంచంలోని ఎన్నో బైబిల్ కళాశాలల్లో బోధించని సృష్టి రహస్యములను, అనేక దేశ చరిత్రలోనూ, రాజ్యాంగ న్యాయ చట్టాలలోను అణువణువునా కనిపించేవి, ఆధునిక శాస్త్రాలను సైతం అధిగమించినవి, మానవ మనుగడకు అత్యవసరమైన వాటిని పరిశోధించి ఉచితముగా బోధించుచున్నాము, ప్రస్తుతము బోధనా భాష తెలుగు.

**మావద్ద కోర్సులు :**

**1. D.B.Th. (Diploma in Bible Theology) - 1సం॥**

**2. B.B.Th. (Bachelor of Bible Theology) - 1సం॥**

**3. M.B.Th. (Master of Bible Theology) - 1సం॥**

**4. Ph.D (Degree of Doctroate in Bible Philosophy) - 1సం॥**



కనీస విద్యార్హత : ఎ) 10వ తరగతి (ఎస్.ఎస్.సి.) పాస్ అయి ఉండాలి

బి) ఇంగ్లీషు, సైన్సు, చరిత్రలపై అవగాహనుండాలి.

2. ప్రతి సోమవారం సాయంత్రం 7:30 నుండి 9 గం॥ల వరకు నెలకు నాలుగు పాఠాలు బోధించబడును. ప్రతి నెల ఆఖరి ఆదివారం గాని సెలవురోజున గాని పరీక్ష నిర్వహించబడును. సర్టిఫికేట్ అవసరం లేనివారు కూడా వచ్చి విని వెళ్ళవచ్చు.
3. ప్రతి ఆదివారం ఉదయం 11:00 నుండి 2:00 వరకు.
4. సిలబస్‌లో ఇచ్చిన బోధనాంశముల క్రమసంఖ్యను అవసరాలన్నిబట్టి లేదా సమయానుకూలతను బట్టి మార్పులు చేసి బోధించబడును. ఏ విషయం ఒక వారం ముందుగా తెలియజేయబడును. బైబిల్‌పై మీకున్న అనుమానాలన్నిటికి పూర్తి వివరణ ఇవ్వబడును.
5. అవసరాన్నిబట్టి వారానికి రెండు క్లాసులు జరిపి ఇంకా ఎక్కువ సంగతులు బోధింపబడును. ప్రతిరోజు క్లాసు తర్వాత ఆ రోజు పాఠ్యభాగంపై సమగ్రమైన పరిశోధన (చర్చ), ప్రశ్నలకు సమాధానములు ఉంటాయి.
6. ప్రతి విద్యార్థి స్వంత నోట్ పుస్తకం, పెన్ను, పెన్సిల్, బైబిల్ తెచ్చుకొనవలెను. ఆసక్తి కలిగినవారందరు వయోబేధం - స్త్రీ-పురుష బేధం లేకుండా అప్లికేషన్ కొరకు పై ఆఫీస్ అడ్రస్‌కు వ్రాయండి. దరఖాస్తుతోపాటు 4 పాస్‌పోర్టుసైజు ఫోటోలు తప్పక జతచేయండి.
7. పండుగ మరియు సెలవు దినములలో ఆత్మరోగులకు ఉచితవైద్య శిబిరములుగా ప్రత్యేకమైన సెమినార్లు సంవత్సరానికి 6లేక 5 జరుగును.
సర్టిఫికేట్ కావల్సినవారు తప్పనిసరిగా ఈ సెమినార్లకు హాజరు కావలెను. ప్రతి సం॥ జనవరిలో జరిగే ఎగ్జామ్‌కు హాజరు కావలెను.

- కరస్పాండెంట్